ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారం, సెప్టెంబరు 3, 2015,

ఇరవై నాలుగవ సమావేశం, సంపుటం–1, నంబరు–4,

**THURSDAY, THE 3RD DAY OF SEPTEMBER, 2015,**

**TWENTY FOURTH SESSION, VOLUME - 1, NO.4**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
**గురువారం, సెప్టెంబరు 3, 2015.**

## అధికార నివేదిక

---

విషయ సూచిక

---

(1) సభా కార్యక్రమం –వాయిదా తీర్మానం
(2) ప్రశ్నోత్తరాలు
(3) ప్రత్యేక ప్రస్తావనలు
(4) అర్జీ సమర్పణ
(5) సభా సమక్షంలో ఉంచే పత్రం
(6) ప్రత్యేక తరగతి హోదాపై ముఖ్యమంత్రి ప్రకటన

----

# ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL
# THURSDAY, THE 3rd SEPTEMBER, 2015

(THE HOUSE ASSEMBLED AT 10.00 A.M.)
(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

## 1. సభా కార్యక్రమం – వాయిదా తీర్మానం :

MR.CHAIRMAN: Today, I have received one Adjournment Motion Notice.

The Adjournment Motion given notice of by Sri Yandapalli Srinivasulu Reddy and Others with regard to the problems of Contract and Outsourcing Employees, has been disallowed.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు)ః సార్, ఇది చాలా ముఖ్యమైన విషయము.

మిస్టర్ ఛైర్మన్ ః శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి గారూ, మీరు ఎప్పుడు మాట్లాడుతూ ఉంటారు. శ్రీ బొడ్డు నాగేశ్వరరావు గారికి ఈ సారి మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు (పట్టభద్రుల నియోజకవర్గం, కృష్ణ, గుంటూరు)ః ఈ రోజు దేశవ్యాప్తంగా, రాష్ట్రంలో చూస్తే రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య తగ్గిపోతూ ఒప్పంద మరియు పొరుగుసేవల ఉద్యోగుల సంఖ్య పెరిగిపోతున్నది. వారి సమస్యలు కూడా పెద్ద ఎత్తున ముందుకువస్తున్నాయి. ప్రస్తుతం మన 13 జిల్లాలలో సమారు మూడు లక్షల ఒప్పంద మరియు పొరుగుసేవల ఉద్యోగులు ప్రభుత్వరంగంలో, ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్నారు. వీరి సమస్యలను దృష్టిలో పెట్టుకొని గత శాసనమండలి సమావేశంలో కూడా వారి క్రమబద్ధీకరణ గురించి, కనీసవేతనం గురించి చర్చించి ఒక మంత్రి వర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడు ఈ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు. కానీ ఫలితం శూన్యం. కమిటీని ఏర్పాటు చేసి ఒప్పందపు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని చెప్పారు, కానీ మంత్రి వర్గ ఉపసంఘానికి ప్రాధాన్యం ఇవ్వడం లేదు. దయచేసి మంత్రి వర్గ ఉపసంఘంను సరైన విధంగా పనిచేసే విధంగా చూసి వారికి న్యాయం చేయవలసినదిగా కోరుతున్నాను.

నాలుగు అంశాలు గురించి చెబుతాను. 2/94 చట్టాన్ని సవరించాలి. 9వ వేతన సవరణ సంఘంలో కనీసపు వేతనాన్ని అమలు చేస్తూ జి.ఓ.నెం.3 వచ్చింది. అదే జి.ఓ.నెం.3ను 10వ వేతన సవరణ సంఘంలో కూడా అమలు చేయడం ద్వారా కనీస వేతనాన్ని రూ.6,700 నుంచి రూ.14,170 కు పెంచాలనీ ఉద్యోగ భద్రతను కల్పించాలనీ, మహిళా ఉద్యోగులందరకూ కూడా 180రోజులు ప్రసూతి సెలవును ఇవ్వాలి. ఇలాంటి సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా సభకు మీ ద్వారా తెలుపుతూ, గౌరవమంత్రివర్యులను కూడా తెలియజేస్తున్నాను.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు (స్థానిక సంస్థలు, గుంటూరు)ః సార్, మేము కూడా నిత్యావసర వస్తువుల గురించి వాయిదా తీర్మానం ఇచ్చాము.

మిస్టర్ ఛైర్మన్ ః మీరు ఇచ్చిన అంశం ఇంకా మా దగ్గరకు రాలేదు.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ః ఈ రోజు ఉదయమే దీనికి సంబంధించినటువంటి ప్రతులను అందజేశాము.

## 2.ప్రశ్నోత్తరాలు :

MR. CHAIRAMAN: Now, I will take-up Question Hour.

### బోగస్ ఫైనాన్షియల్ చిట్‌ఫండ్స్

ప్రశ్న నెం. 8236(31)
సర్వశ్రీ మహమ్మద్‌జానీ, పీరుకట్ల విశ్వప్రసాద్‌రావు, ఎం.ఎల్.సి,లు,

గౌరవనీయులైన ఉప–ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గుంటూరు మరియు కృష్ణా జిల్లాలలో బోగస్ ఆర్థిక సంస్థలు మైక్రోఫైనాన్స్, మనీ లాండరింగ్ మరియు చిట్‌ఫండ్ వ్యాపారాలను నిర్వహిస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

ఇ) రైతులు మరియు అల్పాదాయ వర్గాలు, బోగస్ సంస్థల బాధితుల ప్రయోజనాలను సంరక్షించడానికి తోసుకోదలచిన చర్య లేమిటి?

గౌరవనీయులైన ఉప–ముఖ్యమంత్రి (శ్రీ నిమ్మకాయల చినరాజప్ప)

అ) అవునండీ.

ఆ) గుంటూరు గ్రామీణ & పట్టణ, విజయవాడ మరియు కృష్ణా జిల్లాలలో మైక్రో ఫైనాన్స్ మరియు మనీల్యాండరింగ్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్న బోగస్ ఆర్థిక సంస్థలకు సంబంధించి ఎటువంటి కేసులు నమోదు కాలేదు. అయితే, గుంటూరు గ్రామీణంలో 16 (ప్రైవేటు చిట్స్), గుంటూరు పట్టణ ప్రాంతంలో 40 (ప్రైవేటు చిట్స్), విజయవాడలో 8 కంపెనీలు మరియు కృష్ణాజిల్లాలో 13 (ప్రైవేట్ చిట్స్) మరియు 4 కంపెనీలు అనధీకృత చిట్‌ఫండ్ వ్యాపారాన్ని నిర్వహించడమవుతున్నది.

విజయవాడ నగర పోలీసులు ఈ క్రింది కంపెనీలపై కేసులను నమోదు చేసి, నిందితలను అరెస్ట్ చేయడమయింది. ఆస్తులను గుర్తించి, అట్టి ఆస్తులను జప్తు చేయడానికి ప్రభుత్వ ఉత్తరువులను పొందడమయింది.

**గుంటూరుః**

ఇ) గుంటూరు పరిధిలో బోగస్ ఆర్థిక సంస్థలు, మనీలాండరింగ్, అనధీకృత చిట్‌ఫండ్ వ్యాపారులకు సంబంధించి సమాచారాన్ని ప్రత్యేక బ్రాంచి అధికారులు మరియు స్థానిక

పోలీసుల ద్వారా సేకరించడమవుతున్నది. ఏవేని అట్టి సంఘటనలను కనుగొన్నట్లయితే వారిపై కఠిన చర్య తీసుకోవడమవుతున్నది.

గ్రామాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడమవుతున్నది. భారీ లాభాలు, బహుమతుల రూపంలో ప్రజలను ప్రలోభ పెడుతూ బోగస్ ఆర్థిక సంస్థలు పాల్పడుతున్న మోసపూరిత పద్ధతులు గురించి అమాయక ప్రజలను చైతన్యపరచడమవుతున్నది. బోగస్ ఆర్థికసంస్థలు లేదా అనధీకృత చిట్‌ఫండ్ వ్యాపారాలలో డబ్బును పెట్టుబడి పెట్టవద్దని వారికి సలహాఇవ్వడమయింది.

**కృష్ణా**

- అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, అమాయక ప్రజలను చైతన్యపరచడం. నిందితులైన వ్యక్తుల ఆస్తులను స్వాధీనం చేసుకుని, అమాయకపు బాధితులకు వాటిని పంపిణీ చేయడం. కేసులను గుర్తించి నిందుతుల ఆస్తుల జప్తుకోసం జిల్లా కలెక్టరు ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం.
- బోగస్ చిట్‌ఫండ్ కంపెనీలు /మైక్రోఫైనాన్స్/ మనీలాండరింగ్ వ్యక్తుల గురించి ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించడం. అవగాహన శిబిరాలను నిర్వహించడం. అమాయక ప్రజలను చైతన్యపరచడం.
- బోగస్ చిట్‌ఫండ్ కంపెనీలు/ మైక్రోఫైనాన్స్/ మనీలాండరింగ్ వ్యక్తుల గురించి గ్రామాలు/పట్టణాలలో ముందస్తు సమాచారం సేకరించడం.
- చిట్‌ఫండ్ కంపెనీలు/ మైక్రోఫైనాన్స్/ మనీలాండరింగ్‌పై ఏదైనా కేసు నమోదైనట్లయితే, సాధ్యమైనంత త్వంగా ఆ కేసులు కోర్టు విచారణకు రావలసి ఉంటుంది.
- ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్ కంపెనీలు, మనీలాండరింగ్ సంస్థలు ఆర్‌బిఐ మరియు ఇతర చట్టాల మార్గదర్శకాల ప్రకారం వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాయా అనే విషయాన్ని నియతకాలికంగా తనిఖీ చేయవలసిందిగా ఎస్‌హెచ్‌ఓలు/సిఐలు/ఎస్‌డిపిఓ లందరికీ ఆదేశాలను ఇవ్వడమయింది.
- విజయవాడ నగరంలో ఆర్‌బిఐ నుండి ఎటువంటి లైసెన్సు లేకుండా అమాయక ప్రజల నుండి అనధీకృత డిపాజిట్లను సేకరించే మోసకారి/బోగస్ ఆర్థిక సంస్థలపై ముందస్తు సమాచారం సేకరించడం కోసం ఆర్థిక నేరాలకు సంబంధించి ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయడమయింది. తదుపరి బోగస్ సంస్థలపై ప్రజలలో అవగాహన కల్పించడానికి, రైతులు, అల్పాదాయ వర్గాలు, బోగస్ సంస్థల బాధితులు ప్రయోజనాలను పరిరక్షించడానికి ప్రజా అవగాహనా కార్యమాలను నిర్వహించడమవుతున్నది.

**ఉ. 10.10**

శ్రీ మహమ్మద్ జానీ (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, గుంటూరు, కృష్ణా మరియు కోస్తా జిల్లాలలో ఈ మైక్రో ఫైనాన్స్ సంస్థలు ప్రజలను మోసం చేశాయి. ప్రస్తుతం మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో కూడా వేల కోట్ల రూపాయలు ఉన్నాయి. చాలా వరకూ దోపిడీలు జరిగాయి. ప్రభుత్వం వీటిని బాధ్యతగా తీసుకుని, ఎప్పటిలోగా చెల్లిస్తారో తెలియజేయాలి. అలాగే, అగ్రిగోల్డ్ కూడా

ఇదేవిధంగా ఉంది. వీటికి సంబంధించి ప్రభుత్వం ఒక కమిటీని వేసింది. ఆ కమిటీ నివేదికలు కూడా ఇచ్చింది. ఈ సంస్థకు సుమారు రూ.7,000కోట్ల రూపాయలు ఉన్నాయని అన్నారు. ఆ ఆస్తులను ఎప్పటిలోగా జప్తు చేసి, బాధితులకు సహాయం చేస్తారో తెలియజేయాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పీరుకట్ల విశ్వ ప్రసాదరావు (స్థానిక సంస్థలు, శ్రీకాకుళం): అధ్యక్షా, నకిలీ ఫైనాన్స్ సంస్థలు ఉత్తరాది జిల్లాలోనే కాకుండా, రాష్ట్రం మొత్తం మీద అన్ని జిల్లాలలో అడ్డుగోలుగా మోసాలు చేయడం చూస్తున్నాము. చాలామంది ఇందులో దొరికిపోయారు. పేదప్రజలు, అట్టడుగున ఉన్న ప్రజానీకాన్ని ఈ సంస్థలు నమ్మించి, మోసపూరితమైన ప్రకటనల ద్వారా వారిచేత డిపాజిట్లు కట్టించారు. చాలావరకూ కొంతమంది ఈ సంస్థలను నడిపి, ఆ డబ్బులతో బోర్డులు తిరగవేయడం ద్వారా ప్రజలు మోసపోయి నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ చిట్సును వసూలు చేసి, చిరు వ్యాపారస్థులకు టోకరా వేయడం వలన వారందరూ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఇటువంటి సంఘటనలు ఎప్పుడూ జరుగుతున్నాయి. వీటికి సంబంధించి ఈ మధ్య పత్రికలలో కూడా అనేక వార్తలను మనం చూడడం జరిగింది. వీటిమీద సరైన చర్యలు లేకపోవడం వల్ల, ప్రజలు చాలా ఇబ్బందులు పడి, ఆర్థికంగా నష్టపోయి, ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతోంది. కావున ప్రభుత్వం వీటికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని సభాముఖంగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి (నామినేటెడ్): అధ్యక్షా, మనీ సర్క్యులేషన్ స్కీం ద్వారా సుమారు రూ.11,000లు కడితే, రూ.66,000 తిరిగి చెల్లిస్తామని కొన్ని సంస్థలు చెప్పి, వాటిని తిరిగి చెల్లించారు. వీటిని చూసి కొంతమంది వేలంవెర్రిగా లక్షలాది రూపాయలు అప్పులు చేసి, మరికొంతమంది తమ ఆస్తులు అమ్మి ఈ సంస్థలలో డబ్బులు కట్టారు. ఇందులు దాదాపు రూ.500కోట్లు ఫ్రాడ్ జరిగింది. జాన్ ప్రభాకర్ అనే వ్యక్తిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. ఒక డిఎస్‌పి అనధికారికంగా ఇతరుల దగ్గర డబ్బులు ప్రోగు చేసి, అంటే, ఎవరైతే తప్పు చేశారో, వారి దగ్గర సొమ్మును కలెక్ట్ చేయడం జరిగింది. తద్వారా బాధితులకు అన్యాయం చేయడం జరిగింది. అనేక కుటుంబాలు వీటిలో చిక్కుకుని నష్టపోయాయి. అంతేగాకుండా, గుంటూరు జిల్లాలో కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు దాదాపు కొన్ని కోట్ల రూపాయలు ఎవరైతే డిపాజిట్లు చెల్లించారో, వాటన్నింటినీ దుర్వినియోగం చేశారు. ప్రస్తుతం ఈ అంశం ఎస్.పి. గారి దృష్టిలో ఉంది, దానిని ఎంక్వైరీ చేస్తున్నామని చెపుతున్నారు. ప్రజలు తమ సొమ్ము సురక్షితంగా ఉంటుందన్న ఉద్దేశంతో కో-ఆపరేటివ్ బ్యాంకుల్లో డిపాజిట్ల రూపంలో డబ్బులను దాచుకుంటుంటే, వాటికి కూడా రక్షణ లేకపోతే, ఇక వారికి ఏ విధంగా సమాధానం చెప్పాలో ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. మనీ సర్క్యులేషన్ స్కీమ్స్, చిట్‌ఫండ్స్, లేదా మైక్రో ఫైనాన్స్ సంస్థలు ఏవైనా కానీండి, పేదవారు కూడబెట్టుకున్న సొమ్మును వందల, వేల కోట్ల రూపాయలు ఎవరైతే దోచుకున్నారో, వారిమీద చట్టంలో అవసరమైన మార్పులు చేసి, బాధితులను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందని తమ ద్వారా హోం మినిష్టరు గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, నేను, శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంగారు అగ్రిగోల్డ్ బాధితుల రాష్ట్ర సంఘానికి గౌరవ సలహాదారుగా ఉంటున్నాము. అగ్రిగోల్డుకు సంబంధించి దాదాపుగా 32 లక్షల మంది వినియోగదారులు, 5 లక్షల మంది ఏజెంట్లు ఉన్నారు. వీరిలో దాదాపు 80 శాతం మంది పట్టభద్రులే. వీరందరూ ఇందులో బాధితులుగా ఉంటున్నారు. సుమారు రూ.7,000కోట్ల డిపాజిట్లను అగ్రిగోల్డ్ యాజమాన్యం సేకరించింది. అయితే, రాష్ట్రప్రభుత్వం కూడా ఈ ఆస్తిపాస్తులను

జప్తుచేసే విషయంలో కాస్త వేగవంతమైన చర్యలే చేపట్టింది. దానికి వారికి ధన్యవాదాలు. అయితే, ఈ అగ్రిగోల్డ్ ఆస్తిపాస్తుల వివరాలను ప్రకటించడంలో మాత్రం చాలా తేడాలు ఉంటున్నాయి. అగ్రిగోల్డ్ బాధితులు ఎవరూ బాధపడవలసిన అవసరం లేదు. ఇందులో ఒక ఐఎఎస్ ఆఫీసర్ శ్రీ రవిచంద్రగారు ఉన్నారు. ఇంకా, కుటుంబరావుగారు చాలామంది పెద్దలు న్యాయం చేశారు. దశలవారీగా ఈ అగ్రిగోల్డ్ ఆస్తిపాస్తులను లబ్ధిదారులకు చెల్లించవలసిన సుమారు రూ.7,000కోట్లే కాకుండా, వారికి వడ్డీతో సహా చెల్లించే పద్ధతిలో సుమారు రూ.10,000కోట్లు చెల్లించే అవకాశం అక్కడ ఉంది. ఒకానొక దశలో గౌరవ మంత్రివర్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, ఈ సంస్థ ఆస్తుల విలువ సుమారు రూ.13,000కోట్లు ఉన్నాయి కాబట్టి, ఎవరూ చింతపడవలసిన అవసరం లేదని తెలిపారు. అదేవిధంగా ఈ ఆస్తిపాస్తులను చూపడంలో కొన్ని పవర్ ప్లాంట్సు, మార్కాపురం, విజయవాడ, విశాఖపట్టణం, ఇంకా ఇతరత్రా పరిశ్రమలు మొదలైన అగ్రిగోల్డ్ ఆస్తులలో ప్రస్తుతం చూపించడం లేదు. ప్రభుత్వం వీటన్నింటినీ తేల్చి, కేవలం రూ.7,000కోట్లే వీరి ఆస్తులుగా ఉన్నట్లు చెపుతోంది. ఇది ప్రజల సొమ్ము. చాలామంది ఇప్పటికే ఆత్మహత్యలు చేసుకున్నారు. కొంతమంది దెబ్బలు కూడా తిన్నారు. అనేక కుటుంబాల ప్రజలు ఇళ్ళు కూడా అమ్ముకున్నారు. దయచేసి వీరి ఆస్తిపాస్తుల విలువలను పూర్తిగా ప్రకటించండి. అంతేగాకుండా, వేలం కూడా ఒక పద్ధతిలో డైరెక్టుగా ప్రకటనల రూపంలో అందరినీ ఆహ్వానించి, వేలం వేయాలని, ప్రభుత్వం ప్రకటించిన సొమ్ముకు వడ్డీతో సహా చెల్లించాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. చంగల్‌రాయుడు (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెప్పిన సమాధానం (బి)లో రెండు, మూడు లైన్లలో 'బోగస్ ఆర్థిక సంస్థలకు సంబంధించి ఎటువంటి కేసులు నమోదు కాలేదు' అని చెప్పారు. అదేవిధంగా, రెండవ పేరాలో 'విజయవాడ నగర పోలీసులు ఈ క్రింది కంపెనీలపై కేసులను నమోదు చేసి, నిందితులను అరెస్టు చేయడమయిందని' అన్నారు. ఒక ప్రక్క మంత్రిగారు కేసులు రిజిస్టరు కాలేదని అన్నారు. మరొక ప్రక్క నిందితులను అరెస్టు చేశారని అన్నారు. ఈ రెండింటిలో ఏది సరైనదో మంత్రిగారు క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ నిమ్మకాయల చిన్నరాజప్ప : అధ్యక్షా, గుంటూరు, విజయవాడ ప్రాంతాలలో మనీల్యాండరింగ్, మైక్రో ఫైనాన్స్ సంస్థలకు సంబంధించి కేసులు అవలేదని చెప్పాను. చిట్‌ఫండ్స్‌కు సంబంధించి కేసులు అయినాయని చెప్పాను. చిట్‌ఫండ్స్ మీద రికార్డు చేశాము, కేసులు పెట్టాము. మాకు మైక్రోఫైనాన్స్, మనీల్యాండరింగ్‌కు సంబంధించి ఐడెంటిఫై అవలేదు. సభ్యులు అడిగిన దానికి ఇది క్లారిఫికేషన్. తదుపరి గౌరవ సభ్యులు శ్రీ మహ్మద్ జానీ గారు అడిగిన ప్రశ్నకు సంబంధించి రాష్ట్రం మొత్తం మీద బోగస్ సంస్థలు, చిట్‌ఫండ్స్ మొదలైన వాటి ద్వారా దాదాపు 50 లక్షల మంది వరకూ అన్యాయం జరిగింది. వీటిల్లో అగ్రిగోల్డ్ పెద్ద సంస్థ. రికార్డుల పరంగా సుమారు రూ.4,500కోట్లు ఉన్నాయి. వీటికి సంబంధించి ఏ విధంగా చేయాలి, అనేదానికి సంబంధించి చాలామంది రిప్రజెంటేషన్లు ఇవ్వడం జరిగింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకువచ్చాను. కొంతమంది ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. ఈ అంశానికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా చాలా సీరియస్‌గా తీసుకున్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పై సంస్థల ఆస్తుల జప్తుల కోసం సుమారు 40 జీవోలను కూడా విడుదల చేయడం జరిగింది. అంతేగాకుండా, మరొక సంస్థ ద్వారా సుమారు రూ.400కోట్లు మోసం జరిగితే, సుమారు రూ.47కోట్లను స్వాధీనం చేసుకున్నాము. ప్రభాకర్ కోసం గాలించడం జరుగుతోంది. అదేవిధంగా, అగ్రిగోల్డు, అక్షయ గోల్డు, మొదలైన 25 సంస్థలను గుర్తించి, వాటిని సిఐడికి అప్పచెప్పి, వాటి ఆస్తులను జప్తు చేసేందుకు జీవోలను కూడా ఇవ్వడం జరిగింది. వీటికి సంబంధించి ఒక స్పెషల్ కోర్టును ఏర్పాటు

చేసి, వాటన్నింటిని క్లియర్ చేసి, ఆ సంస్థలను కంట్రోలు చేయాలి. అలాగే ఈ సంస్థలు నడిపే వారందరూ కూడా రికార్డెడ్‌గా కలెక్టరుగారికి, ఎస్.పి.కి, వివరాలను ఇవ్వవలసి ఉంటుంది. అలాకాకుండా, వీరందరూ అనఫిషియల్‌గా నడుపుతున్నారు.

ఉ. 10.20

దాన్ని కూడా చట్టంలోకి తీసుకువచ్చి రికార్డెడ్‌గా ఇవ్వడం కోసం, అలాగే రిటర్న్స్‌ని కూడా మూణ్ణెలకు, ఆర్నెల్లకు ఒకసారి చూడాలి. ఏం వ్యాపారం చేస్తున్నాడు, ఏమిటన్నది మానిటరింగ్ చేస్తేనే గానీ ఇవన్నీ కంట్రోల్ అవ్వవు. దాని కోసం అసెంబ్లీలో చట్టం తీసుకురావాలని అనుకుంటున్నాము. తప్పనిసరిగా ఇలాంటి సంస్థలను కంట్రోల్ చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. అలాగే, ఎవరైతే ఈ యాభై వేలు, లక్షల మంది బాధితులున్నారో వారందరికీ తిరిగి డబ్బిచ్చే విధంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలియజేస్తున్నాను.

## వాహనదారుల నుండి అక్రమంగా డబ్బు వసూలు

ప్రశ్న నెం.8311 (32)
శ్రీ గుండుమల తిప్పేస్వామి, ఎం.ఎల్.సి,

గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (హోం) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) వాహన చోదకులు మరియు జూదగాళ్ల నుండి పోలీస్ కానిస్టేబుళ్లు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారా?

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

ఇ) అనంతపురము జిల్లాలో అవకతవకలకు పాల్పడిన పోలీసులను వేకెన్సీ రిజర్వు (విఆర్)లో ఉంచుతున్న విషయం వాస్తవమేనా?

ఈ)అయితే, ఆ వివరాలేమిటి, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవ ఉప-ముఖ్యమంత్రి (హోం) (శ్రీ ఎన్. చిన రాజప్ప) :

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) అవునండీ.

ఈ)ఆరుగురు (6) ఏఎస్ఐలు, 11 మంది హెచ్‌సిలు మరియు 32 మంది పిసిలను వేకెన్సీ రిజర్వులో ఉంచడమైనది.

అయితే, మనకు కేసులైతే రికార్డు కాలేదు గానీ, తప్పనిసరిగా ఇలాంటి కంప్లెయింటులు వచ్చినప్పుడు, పై అధికారులు ఇలాంటి వాళ్లందర్నీ కూడా విఆర్‌లో రిజర్వులో పెట్టడం ఆనవాయితీగా వస్తోంది. దాని ప్రకారం చేయడం జరుగుతుంది.

శ్రీ జి.తిప్పేస్వామి (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, వాహనదారులు, జూదగాళ్ల నుండి పోలీసు కానిస్టేబుళ్లు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారా అనంటే లేదన్నారు. కానీ, ఏమన్నా యాక్షన్ తీసుకున్నారా అంటే ఆరుగురు (6) ఏఎస్ఐలు, 11 మంది హెచ్‌సిలు మరియు 32 మంది పిసిలపై యాక్షన్ తీసుకున్నామని అన్నారు. అంటే దీని ద్వారా చర్యలు తీసుకుంటున్నారనే విషయంలో

కంక్లూజన్‌కి వచ్చినట్లే అధ్యక్షా. ఇది చాలా సీరియస్ ఇష్యూ. ఈ మధ్య కాలంలో రిక్రూట్ అయిన సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు కానిస్టేబుళ్లు పోలీసు డ్రస్సుంటే చాలు, అన్ని అక్రమ వసూళ్లకు మాకు లైసెన్సు ఇచ్చారన్నట్లు తయారయ్యారు. గతంలో పోలీసింగ్‌కు, ఈనాటి పోలీసింగ్‌కు చాలా వ్యత్యాసముంది. వాళ్లకు మోరల్ వేల్యూస్ గానీ, ఎథిక్స్ గానీ ఏమీ లేవు. ఒక సి.ఐ. అన్నా, డీఎస్పీ అన్నా, ఎస్పీ అన్నా భయం లేదు. మా అనంతపురం జిల్లాలో ఎస్పీ చాలా బ్రహ్మాండంగా పని చేస్తున్నారు. కానీ, క్రింది స్థాయి సబ్ ఇన్స్పెక్టర్లు, కానిస్టేబుళ్లు మాత్రం కొందరు దోపిడీ దొంగలుగా తయారైనారు. ఈ రోజు రక్షక భట నిలయాలు భక్షక భట నిలయాలుగా తయారైనాయి. జనాలు పోలీసు స్టేషన్‌కు వెళ్లాలంటేనే ఈ రోజున భయపడుతున్నారు. కాబట్టి, దయచేసి నేను మంత్రి గారిని, ఈ ప్రభుత్వాన్ని కోరేదేమంటే – పోలీసు సిబ్బందికి ఎథిక్స్ గురించి, మోరల్ వాల్యూస్ గురించి ప్రత్యేక శిక్షణనివ్వండి. కేవలం ఖాకీ డ్రస్సుంటే చాలు, వాహనం అడ్డం పెట్టి "తేవయ్యా ఐదు వేలు" అంటున్నారు. ఎవరైనా వ్యక్తి దొంగతనం చేసి పోలీసు స్టేషన్‌కు వచ్చినా, నేను నిన్ను పిలవలేదు పది వేలిచ్చి పో అన్నట్లు తయారైంది. ఇలా ఉంటే సమాజం ఎక్కడికి పోతోంది అధ్యక్షా? దయచేసి, కొత్తగా వచ్చిన సబ్‌ఇన్స్పెక్టర్లు, కానిస్టేబుళ్లకు జిల్లాల వారీగా పెడతారో, సబ్ డివిజన్‌ల వారీగా పెడతారో తెలియదు గానీ, కమ్యూనిటీ పోలీసింగ్ చేసే విధంగా వాళ్లకి ట్రైనింగ్స్ ఇచ్చి, ఎథిక్స్, మోరల్ వాల్యూస్ పాటించే విధంగా శిక్షణనివ్వాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పి.శమంతకమణి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఈ విధమైన దోపిడీ అనేది సర్వ సాధారణంగా తయారైంది. ఎందుకంటే, పల్లెల్లోని ఏదో ఒక తోటలో శని, ఆదివారాల్లో ఈ జూదం ఆడటం జరుగుతోంది. అక్కడ రైడింగ్‌కు వెళ్లిన సబ్ ఇన్స్పెక్టర్లు లక్ష నుండి ఐదు లక్షల రూపాయలు పట్టుకుంటే, కేవలం యాభై వేలు మాత్రమే పట్టుబడ్డట్టు రిపోర్టు రాసి, మిగతా మొత్తాన్ని జేబుల్లో నింపుకోవడం జరుగుతోంది. మరి మినిస్టర్ గారు చెప్పడం బట్టి చూస్తే, తాళం వేసితిమి గానీ, గొళ్లెం వేయడం మరిచితిమి అన్నట్లుగా ఉంది. వాస్తవానికి సక్రమంగా అరెస్టులు జరిగేటట్లు చూసి, కఠిన చర్యలు తీసుకుంటేనే ఏదైనా సజావుగా జరుగుతుంది. కాబట్టి, తిప్పేస్వామి గారు చెప్పినట్లు ట్రైనింగ్ ఇస్తేనే సరిపోదు. నిజానికి ఆ ట్రైనింగ్‌లన్నీ పోలీసు ట్రైనింగ్ అప్పుడే ఇచ్చేస్తారు. కానీ, స్పెసిఫిక్‌గా ఆ విధంగా దోపిడీకి పాల్పడ్డ వాళ్ల మీద చర్యలు తీసుకుంటే ఇంకొక సబ్ ఇన్స్పెక్టరు ఆ విధంగా చేయడు.

శ్రీ మెట్టు గోవింద రెడ్డి (స్థానిక సంస్థలు, అనంతపురం) : అధ్యక్షా, కర్నాటక బోర్డరుకు ఆనుకుని అనంతపురం జిల్లా ఉంది. ఇక్కడి రాయదుర్గం, ముదిగొండ ఏరియాలో మట్కా జూదం విపరీతంగా జరుగుతోంది. చిన్న చిన్న బీదవాళ్లంతా తాము సంపాదించిందంతా సాయంకాలానికి మట్కా జూదంలో పెట్టి చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకి చెప్పినా కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మట్కా జూదాన్ని అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రాము సూర్యారావు (ఉపాధ్యాయ నియోజకవర్గం, తూర్పు-పశ్చిమ గోదావరి): అధ్యక్షా, పోలీసుల పోస్టింగుల విషయంలో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకపోతే, వాళ్లు నిష్పక్షపాతంగా వ్యవహరించడానికి అవకాశం ఉంటుంది. నాక్కావాల్సిన ఎస్పీ, నాక్కావాల్సిన డిఐజి, నాక్కావాల్సిన ఎస్.ఐ.ని తమ ప్రాంతంలో నియమించాలని కోరకుండా, నిష్పక్షపాతంగా పై అధికారులకు స్వేచ్ఛనిస్తే, కొంత వరకైనా ఈ అవినీతిని నిర్మూలించ వచ్చుననేది నా వ్యక్తిగత అభిప్రాయంగా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం.సుధాకర్ బాబుః అధ్యక్షా, పోలీసు వ్యవస్థని గురించి ఇక్కడ మనం మాట్లాడటమే బాధాకరంగా ఉంది. ఎందుకంటే, పెద్దల సభలో వాళ్ల గురించి మాట్లాడుతున్నాము. అధ్యక్షా, పోలీసు స్టేషన్లలో పరిస్థితి ఎలా ఉందంటే, కేసు పెడితే డబ్బులు, కేసు విత్‌డ్రా చేసుకుంటే డబ్బులు. ఎవరైనా ఫలానా వ్యక్తి నాకు అన్యాయం చేశాడు, మీరు న్యాయం చేయండని పోలీసు స్టేషన్‌కు వెళితే కేసు బుక్ చేయడు. దయచేసి, మన హోం మినిస్టర్ గారిని కోరేదేమంటే – ఇలాంటి వాళ్లపై కఠినమైన చర్యలుంటే తప్ప వాళ్లు దారికి రారు. మట్కా, జూదం అనేవి రెండూ కూడా వాళ్ల కనుసన్నల్లో జరుగుతున్నాయి.

శ్రీ ఎన్. చిన రాజప్పః అధ్యక్షా, దీని మీద గత పది సంవత్సరాల్లో అశ్రద్ధ జరిగింది కాబట్టి, మేము అధికారంలోకి వచ్చిన వెంటనే కంట్రోల్ చేయాలని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చాలా సీరియస్‌గా తీసుకోవడం జరిగింది. నేను కూడా అనంతపురం జిల్లాకు వెళ్లి రెవ్యూ చేశాను. ఎస్పీలు, డీఎస్పీలందరితో మాట్లాడి మట్కా జూదం మీద ఉక్కుపాదం పెట్టమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు  పోలీసు యంత్రాంగం స్ట్రిక్ట్‌గా ఉన్నప్పుడు  మనం కూడా అవేర్‌నెస్‌తో కోఆపరేట్ చేయవలసిన అవసరం ఉంది. ఏదేమైనా మట్కా జూదాన్ని కంట్రోల్ చేయాలి. దానివల్ల ఎన్నో కుటుంబాలు నాశనం అయిపోతున్నాయి. కాబట్టి, ఖచ్చితంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అలాగే, సభ్యులు శ్రీ జి.తిప్పేస్వామి గారు చెప్పినట్లు ఖచ్చితంగా ఎవరిమీద కేసు రికార్డు అయ్యిందో, రికార్డు అయిన వాళ్లందరి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నేను ఒక ఉదాహరణ చెబుతున్నాను. రాజమండ్రిలో ఒక బ్రిడ్జి మీద పోలీసు కానిస్టేబుళ్లు డబ్బులు వసూలు చేస్తున్నారనే విషయం టీవీలో రావడం చూశాను. చూసిన వెంటనే ఆ జిల్లా ఎస్పీతో మాట్లాడి ఎంక్వైరీ చేయించి, ఇద్దర్ని సస్పెండ్ చేయించాము. కాబట్టి, మీరు కూడా ఎంక్వైరీ చేయండి, పై అధికారులకు తెలియజేస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటారు. రెండవది, ఈ కేసుల విషయానికి వచ్చేటప్పటికి వీళ్లందరికీ ట్రైనింగ్ ఇవ్వడం జరగాలన్నారు. ముఖ్యంగా పై అధికారులకే ట్రైనింగ్ ఇచ్చి, వాళ్లందర్నీ కూడా మోటివేట్ చేసి డీఎస్పీలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్ల వరకు శిక్షణనిచ్చి వీళ్లలోని అవినీతిని కూడా తగ్గించాలి. మొదటి నుండి అలవాటైపోయిన పరిస్థితులున్నాయి కాబట్టి, దీన్ని తగ్గించాలి, దీని మీద సీరియస్‌గా దృష్టి పెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది.

అలాగే, పోలీసు అధికారుల పోస్టింగుల్లో రాజకీయ జోక్యం గురించి సభ్యులు చెబుతున్నారు. రాజకీయ జోక్యం చాలా వరకు తగ్గించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. మీరు కోరిన విధంగా రాజకీయ జోక్యం తగ్గుతుందని తెలియజేస్తున్నాను. మట్కా, జూదం అరికట్టే విషయంలో మీరు కూడా కోఆపరేట్ చేయాలి. ఎందుకంటే, పోలీసుల విషయానికి వచ్చేసరికి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎవరైతే బాధ్యతగా వ్యవహరిస్తున్నారో, ఎవరైతే స్ట్రిక్ట్‌గా ఉన్నారో వాళ్లని ఎస్పీలుగా నియమించి, క్రింది స్థాయి పోలీసుల వరకు కంట్రోల్ చేయడం వల్ల చాలా వరకు నేరాలు తగ్గుముఖం పట్టాయి. తప్పనిసరిగా భవిష్యత్తులో మీరు చెప్పిన సూచనలన్నీ పాటించి, ఈవిధమైన అవినీతిని కంట్రోల్ చేయడానికి పూర్తిగా ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

MR.CHAIRMAN: Now, we will take up Question No.8439.

## సాంప్రదాయక వృత్తులకు ఆధునిక యంత్రాలు

ప్రశ్న నెం.8439 (33)
శ్రీ టి.డి.జనార్ధన్, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) సాంప్రదాయ వృత్తులను చేపట్టే వెనుకబడిన తరగతుల వారికి, తమ సామర్థ్యం, ఉత్పాదకతను మెరుగుపరుచుకోవడానికి ఆధునిక యంత్ర సామాగ్రి, పరికరాలను అందించడానికి ప్రతిపాదన ఏవైనా ఉన్నదా?

ఆ) అయితే, ఆ వివరాలు తెలపండి?

గౌరవ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కొల్లు రవీంద్ర)

అ) అవునండీ. “ఆదరణ” పథకం మాదిరిగానే సాంప్రదాయ వృత్తిని చేపట్టే వెనుకబడిన తరగతులకు యంత్ర పరికరాలు మరియు పనిముట్లను సమకూర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

ఆ) ఆధునిక తాజా పనిముట్లు మరియు పరికరాలను ఇవ్వడానికి గాను పథకాలను డిజైన్ చేయడం జరుగుతున్నది. డిజైన్‌లను ఖరారు చేసిన తరువాత, సాంప్రాదాయ వృత్తిని చేపట్టే వెనుకబడిన తరగతుల లబ్ధిదారులకు ఆధునిక, తాజా యంత్ర సామాగ్రి, పరికరాలు, పనిముట్లను సమకూర్చ డమవుతుంది.

శ్రీ టి.డి.జనార్ధన్ (నామినేటెడ్) ః అధ్యక్షా, మంత్రి గారిచ్చిన సమాధానంలో ఈ సంవత్సరం సబ్ ప్లాన్‌కి రూ.6440 కోట్లు కేటాయించామని చెప్పారు. ఇది చాలా అభినందించాల్సిన అంశం. ఈ కేటాయింపులను బట్టి ప్రభుత్వం బీసీలకు చాలా ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలుస్తోంది. ఇది బడ్జెట్లో 20 శాతంగా ఉందని కూడా చెబుతున్నారు. అయితే, మొత్తం మీద చూసుకుంటే ఈ పథకం క్రింద 16,25,719 మందికి లబ్ధి చేకూర్చే విధంగా ప్లాన్ చేసినట్లుగా సమాధానంలో ఉంది. అయితే, వృత్తుల వారీగా, జిల్లాల వారీగా ఎలా ప్లాన్ చేశారనే వివరాలు కొంచెం తెలియజేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. అంతేగాకుండా, పూర్వం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కులవృత్తుల వారి నైపుణ్యాలను పెంచడానికి, ఆదాయమార్గాలను పెంచడం కోసం ఆదరణ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చి వృత్తుల వారీగా అధునాతనమైన పనిముట్లు ఇచ్చారు. కానీ, గత పది సంవత్సరాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దురదృష్టవశాత్తూ ఇంత మంచి పథకాన్ని రద్దు చేయడం జరిగింది.

ఉ.**10.30 & 10.40**

ఏదేమైనా, మరల తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు దీనిని పునరుద్ధరించడానికి నిర్ణయం తీసుకున్నామని తెలియజేశారు. ఇది కూడా వృత్తుల వారీగా లబ్ధిదారుల జాబితా, ఎప్పటి నుండి అమలులోకి వస్తుందనే విషయాన్ని స్పష్టంగా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. అంతే కాకుండా, జనతా వస్త్రాల పథకాన్ని అన్న గారు స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టారు. చేనేతను ప్రోత్సహించడం కోసం ఈ కార్యక్రమాలను తీసుకోవడం జరిగింది. ఇప్పటి వరకు ఎంత వస్త్రాన్ని కొనుగోలు చేయడం జరిగింది? దానికి కూడా బడ్జెట్ కేటాయించినట్లు చెబుతున్నారు. ఎంతమందికి లబ్ధి కలిగింది, ఎంత కొన్నామనే వివరాలను కూడా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. మరొక విషయం, పెన్షన్ల విషయంలో కూడా గీత కార్మికులకు రూ.1000లకు పెంచినందుకు ఈ ప్రభుత్వాన్ని మనస్పూర్తిగా అభినందిస్తున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, చేతి వృత్తుల మీద ఆధారపడి జీవించేటటువంటి వెనుకబడిన తరగతులకు చెందిన వారు దీని వల్ల ఎక్కువ లబ్ధి పొందవలసి ఉన్న నేపథ్యంలో గత అనేక సంవత్సరాలుగా ప్రభుత్వం కేటాయిస్తున్నటువంటి డబ్బులు ఏదో ఒక కారణంతో బ్యాంకుల నుండి తీసుకోవాలనో లేక సొసైటీల నుండి మాత్రమే తీసుకోవాలనో, లేకపోతే కొంత స్వయంగా సమకూర్చుకుంటే తప్ప మిగతాది ఇస్తామనే కారణాలతో ఇంతవరకు బి.సీ ఫెడరేషన్లకు ఇచ్చిన డబ్బులో 10 శాతం కూడా సద్వినియోగం కాకపోవడం వాస్తవమేనా? రెండవది, గౌరవ ఎం.ఎల్.సీ గారు అడిగిన ప్రశ్నలో మెకనైజేషన్ అనే మాటను వాడారు. శ్రమను తగ్గించడానికి, ఉత్పత్తిని పెంచేదానికి ఉద్దేశించినటువంటి దానిని మెకనైజేషన్ అని అంటారు. దీని ప్రకారంగా ఈ వృత్తుల మీద ఆధారపడిన వారి యొక్క పని దినాలు తగ్గిపోయే ప్రమాదం ఉంది. ఆ ప్రమాదాన్ని ఏ విధంగా compensate చేస్తున్నారనే దానిని తెలియజేయవలసిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా, గౌరవ సభ్యులు టి.డి.జనార్ధన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే, భారతదేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా బీసీ ఉప- ప్రణాళికను దాదాపు రూ.6640కోట్లతో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ప్రవేశపెట్టడమనేది బీసీల పట్ల తెలుగుదేశం ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

దీనికి సంబంధించినటువంటి మార్గదర్శకాలను తయారు చేసుకోవడం జరుగుతుంది. 20 ప్రభుత్వ శాఖలకు సంబంధించి ఈ నిధులున్నాయి. ఆ 20 శాఖల ద్వారా ఈ నిధులను ఖర్చు పెట్టడం జరుగుతంది. గత ప్రభుత్వంలో బీసీల పట్ల చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరిగింది. 1998-99 వ సంవత్సరంలో ఈ ఆదరణ పథకాన్ని ప్రవేశపెట్టి, 2002-03 వరకు కూడా ఈ ఆదరణ పథకాన్ని అమలు చేయడం జరిగింది. దాదాపు 10 లక్షల మంది లబ్ధిదారులకు ఆ రోజున గౌరవ ముఖ్యమంత్రి గారు చేతి వృత్తులు, కుల వృత్తుల వారికి ఆధునిక పరికరాలను ఇవ్వడం జరిగింది. తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు 10 సంవత్సరాల పాటు బీసీల కోసం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టకుండా "010" పెట్టి చాలా నిర్లక్ష్యం చేయడం జరిగింది. బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తారు కాని ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టిన దాఖలాలు లేవు. కానీ, ఈరోజున తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు

2014-15 సంవత్సరానికి సంబంధించి దాదాపు 23 వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేసుకొని మొదటి విడతగా పనిముట్లు సమకూర్చుకోవడానికి గాని, ఇతరత్రా అవసరాల కోసం దాదాపు రూ.126కోట్లు వారికి ఇవ్వడం జరుగుతోంది. అలాగే, 2015-16 వ సంవత్సరానికి దాదాపు 70 వేల మందికి రూ. 380కోట్లను ఖర్చు పెట్టి పనిముట్లను, ఇతర పరికరాలను ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. అలాగే, మనకు 10 ఫెడరేషన్లు ఉన్నాయి. ఈ 10 ఫెడరేషన్లకు కూడా గౌరవ సభ్యులు చంద్రశేఖర రావు గారు చెప్పినట్లుగా, బ్యాంకు లింకేజ్ కారణంతో బ్యాంకర్ల నుండి మద్దతు లేని కారణంగా కొంత ఇబ్బంది కలుగుతున్న మాట వాస్తవం. దానిని దృష్టిలో పెట్టుకునే ఆదరణ పథకం ద్వారా చేతి వృత్తులు, కుల వృత్తులు చేసుకునే వారికి ఆధునిక పరికరాలను సమకూర్చుకొని వారికి అందజేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు మమ్ములను ఆదేశించడం జరిగింది. అలాగే, జనార్థన్ గారు కోరిన విధంగా జనతా వస్త్రాల పథకాన్ని అన్న ఎన్.టి. రామారావు గారు ముఖ్యంగా చేనేత కార్మికులను ఆదుకోవడం కోసం ప్రవేశ పెట్టారు. తరువాత వచ్చిన ప్రభుత్వాలు దీనిని నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఈరోజు మరల తిరిగి జనతా వస్త్రాలను సేకరించి చేనేత కార్మికులను ఆదుకోవడం కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు రూ.300కోట్లు వరకు ఖర్చు పెట్టడానికి నిర్ణయం తీసుకున్నట్లు మొన్న చెప్పడం జరిగింది. పూర్తి వివరాలను చేనేత వర్గాల నుండి తీసుకుంటున్నాము. రాష్ట్రంలో దాదాపు 1.30లక్షల మంది కార్డు హోల్డర్స్ ఉన్నారు. అందరికి ఇవ్వాలంటే మనం ఎంత వరకు ఉత్పత్తి చేయగలం, ఎంత వరకు సరఫరా చేయగలమనే దానిని అంచనాలు తయారుచేసుకొని ఈ పథకాన్ని తిరిగి అమలులోకి తీసుకురావడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు. గౌరవ ఎం.ఎల్.సీ గారు అడిగింది ఏమిటంటే.. ఎంత మందిని గుర్తించారు, ఎంత డబ్బు ఇచ్చారని అడిగారు. నేను కూడా అదే విధమైన ప్రశ్నను అడిగాను. ఇంత కేటాయించమని కాగితాలపై మేము కూడా చూశాము. మేము అడుగుతుంది ఏమిటంటే.. ఎంతమందిని గుర్తించారు, ఎంతమందికి డబ్బులు ఇచ్చారు? ఇంకా ఎంతమందికి ఇవ్వాలనేది స్పష్టంగా చెప్పలేదు.

శ్రీ కొల్లు రవీంద్ర ః అధ్యక్షా, నేను ఇంతకుముందే చెప్పడం జరిగింది. దాదాపు 23 వేల మందిని మొదటి విడతలో ఎంపిక చేసుకోవడం జరిగిందని, దానికి సంబంధించి దాదాపు రూ.126కోట్ల ఆర్థిక మద్దతు ఇవ్వడం జరుగుతుంది. అలాగే, 2015-16 వ సంవత్సరానికి సంబంధించి రూ.380కోట్లను బీ.సీ. ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా 70 వేల మందిని ఎంపిక చేసుకోవడానికి ఈమధ్యనే ఆన్‌లైన్ విధానాన్ని కూడా ప్రవేశపెట్టడం జరిగింది. లబ్ధిదారులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించడం కూడా జరిగిందని తెలియజేస్తున్నాను.

## రాజధాని ఏర్పాటు

ప్రశ్న నెం. 8424 (34)

సర్వశ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆదిరెడ్డి అప్పారావు, ఎం.ఎల్.సీలు;

గౌరవనీయులైన పురపాలక మరియు పట్టణాభివృద్ధి, పట్టణ నీటి సరఫరా మరియు పట్టణ ప్రణాళిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాజధాని కోసం ప్రభుత్వం బృహత్ ప్రణాళికను ఖరారు చేసిందా ?

ఆ) అయితే, ఏజెన్సీ మరియు రాజధాని బృహత్ ప్రణాళికను రూపొందించడానికి ఏ ప్రాతిపదికన ఒప్పందాన్ని చేయడమయిందో ఆ వివరాలేమిటి?

ఇ) ప్రభుత్వం భూములను తీసుకున్న రైతులకు చెల్లించే నష్ట పరిహారం బృహత్ ప్రణాళికలో చేరి ఉందా?

గౌరవనీయులైన పురపాలక మరియు పట్టణాభివృద్ధి, పట్టణ నీటి సరఫరా మరియు పట్టణ ప్రణాళికా శాఖ మంత్రి (డా. పి. నారాయణ) ః

అ) లేదండీ. డ్రాఫ్ట్ ప్లాన్ సింగపూర్ నుండి వచ్చింది. అది ఇంకా ఫైనలైజ్ కాలేదు.

ఆ) రాజధాని నగరం మరియు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత బృహత్ ప్రణాళిక, అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు అంతర్జాతీయ ప్రభుత్వ సంస్థ అయిన సింగపూర్ రిపబ్లిక్ చట్ట బద్ధ సంస్థ మధ్య 8-12-2014 తేదీన ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడమయింది.

ఇ) ప్రతిపాదిత బృహత్ ప్రణాళికలో దీనిని చేర్చడమయింది. అయితే డ్రాఫ్ట్ ప్లాన్ ఫైనలైజ్ చేయవలసి ఉంది. అది ఫైనల్ అయిన తరువాత accurate గా ఎవరెవరి భూములు ఎక్కడ అనేది తెలియజేయవడుతుంది.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ః అధ్యక్షా, రాజధాని భూములకు సంబంధించి ప్రభుత్వం వివిధ సమయాలలో ఇస్తున్నటువంటి ప్రకటనలకు, జరుగుతున్న వాస్తవాలకు మధ్య చాలా గ్యాప్ ఉందనే విషయం మాత్రం ప్రజలలో కనపడుతోంది. సింగపూర్ ప్రభుత్వం తరఫున ఒక మంత్రి ఇక్కడకు వచ్చి, రెండు దేశాల మధ్య ఒప్పందం జరుగుతోంది, ఇక్కడ రాజధాని మాస్టర్ ప్లాన్‌నంతా వాళ్లే తయారు చేస్తున్నారు. నిర్మాణాలన్నింటిని వాళ్లే చేస్తారనే అభిప్రాయాన్ని ముందుగా ప్రభుత్వం ఇక్కడ ప్రజలలో ఇచ్చింది. కాని, ఇక్కడ చూస్తే, ఇటీవల 25, 26 వ తేదీలలో సింగపూర్ మంత్రి గారు రాజమండ్రి వచ్చి ప్లాన్ ఇచ్చారు. దానిలో చూస్తే, ఇప్పుడే మన నారాయణ గారు చెప్పినట్లు, సింగపూర్ ప్రభుత్వం తరఫున ఒక కంపెనీతో ఒప్పందం జరుగుతుందని అంటున్నారు. దీనిని దయచేసి క్లియర్‌గా ప్రభుత్వం చేపడుతుందా లేక ప్రభుత్వం తరఫున కొన్ని సింగపూర్ కంపెనీలు చేపడుతున్నాయా అనే దానిని క్లారిఫై చేయాల్సిన అవసరముంది.

రెండవది, రైతుల నుండి తీసుకున్న భూములకు ప్రభుత్వం చెల్లించే నష్టపరిహారం బృహత్ ప్రణాళికలో చేరి ఉందా అని అంటే.. రైతులు ఒకటే అడుగుతున్నారు. దానిని నేను రెండు, మూడు సార్లు పత్రికలలో చూచిన ప్రకారం భూములు ఎవరైతే ఇచ్చారో వాళ్లకు ప్రభుత్వం ఇస్తానన్నటువంటి 1000 చ.గ నివేశన స్థలం కాని, 200, 300, 400 గజాల కమర్షియల్ ఏరియా గాని ఆయా రైతులు ఉంటున్న ప్రాంతంలోనే ఇస్తారా అనేది వాళ్ల అనుమానం. ఆ ఏరియా అంతా చాలా పెద్దదిగా అంటే 271చ.కిలోమీటర్ల ప్రాంతం ఉంటుంది కాబట్టి ఒక గ్రామంలో భూములు ఇచ్చిన రైతులకు ఎక్కడకో తీసుకెళ్లి మరొక జోన్‌లో ఇస్తారా అనే అనుమానాన్ని ఆయా రైతులు చాలాసార్లు వ్యక్తం చేశారు. దానికి పత్రికలలో వచ్చిన మాస్టర్ ప్లాన్‌ను చూస్తే వివిధ ప్రాంతాలలో వీరికి నివేశన స్థలాల కోసం కేటాయించినట్లు ప్లాన్‌లో ఎక్కడా కూడా కనపడడం లేదు. అది డీటైల్డ్ ప్లానో లేక పత్రికలల్లో వచ్చిన ప్లానో ఏదో మాకు తెలియడం లేదు కాబట్టి దానిని కూడా క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వం రైతుల దగ్గర భూములు తీసుకున్న వారికి ఆ ప్రాంతంలోనే different zones పెట్టి ఆ

ప్రాంతంలోనే నివేశన స్థలాలు, అలాగే కమర్షియల్ ప్లాట్లు కూడా వాళ్లకు ఇవ్వబోతున్నారా? మూడవది, ఆ 29 గ్రామాలలో ఉన్న జనాభాలో దాదాపు మూడవ వంతు మంది చిన్న, సన్నకారు రైతులతో పాటు వ్యవసాయ కూలీలు కూడా ఉన్నారు. వాళ్లందరూ కూడా ఈరోజు displace అవుతున్నారు. మాస్టర్ ప్లాన్‌లో వాళ్లకు స్థలాలు కేటాయించిన దాఖలాలు కనపడడం లేదు. నెలకు రూ.2500ల పెన్షన్ ఇస్తామని ప్రభుత్వం చెబుతోంది కాని, ఈ గ్రామాలను ప్రభుత్వం తీసుకున్న తరువాత వాళ్లు ఎక్కడకైనా వెళ్లిపోవలసి వస్తుంది. వాళ్లకు ఎక్కడైనా cost effective Housing colonies తయారు చేసి వాళ్లకు కూడా స్థలాలు ఇచ్చే ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా? దీనిలో భాగంగానే ముఖ్యమంత్రి గారి నివేశన బంగ్లా నదీ తీరాన పెడుతున్నామని వార్తలు వస్తున్నాయి. Confirm whether it is correct or not? ఒకవేళ అదే కనుక నిజమైతే మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. మంచి బంగ్లా ముఖ్యమంత్రి గారికి ఉండవలసిందే. కోస్టల్ లైన్‌లో అది prohibited land అని అంటున్నారు. కోస్టల్ లైన్‌లో అక్కడ ఇప్పటికే ఉన్న బంగ్లాలను కూడా తొలగించడం జరుగుతుందని అంటున్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి గారికి ఒక బంగ్లాను నిర్మిస్తే, మిగతా వారు ముఖ్యమంత్రి గారి బంగ్లా ఉంది కదా, మావి ఎలా తీసేస్తారని కోర్టుకు వెళ్లే ప్రమాదం ఉంది కాబట్టి వీటిపై వివరణ ఇవ్వవలసిందిగా మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు తమ సమాధానంలో రాజధాని కొరకు ప్రభుత్వం బృహత్తర ప్రణాళికను ఖరారు చేసిందా అన్న ప్రశ్నకు లేదన్నారు. అలాగే మూడవ ప్రశ్నలో రైతుల నుండి ప్రభుత్వం తీసుకున్న భూములకుగాను చెల్లించే నష్ట పరిహారం బృహత్తర ప్రణాళికలో చేరి ఉందా అన్న ప్రశ్నకు ప్రణాళిక ఇంకా ఖరారు కాలేదని అంటూ, ప్రతిపాదిత బృహత్ ప్రణాళికలో చేర్చడమయిందని చెప్పారు. ప్రణాళిక తయారు చేయలేదని ఒక పక్క చెబుతూ, మరో పక్క రైతులకు చెల్లించవలసిన నష్ట పరిహారం ఇస్తామని అంటున్నారు. మాకు అర్థంకాని విషయం ఏమిటంటే రాజధాని యొక్క ఏరియా ఎంత ? అలాగే రైతుల దగ్గరనుండి తీసుకున్న భూములకుగాను ఏ విధంగా, ఎలా, ఎప్పుడు నష్ట పరిహారం చెల్లిస్తారు ? ప్రతిపాదిత బృహత్తర ప్రణాళికలో ఈ అంశాన్ని చేర్చామంటున్నారు కాబట్టి ఇప్పటికే ప్రభుత్వానికి ఒక ఐడియా వచ్చి ఉండాలి. కాబట్టి రైతులకు ఎక్కడ, ఏ విధంగా రైతులకు రాజధాని పరిధిలో మీరు ఏ విధంగా ఇవ్వదలచుకున్నారన్నదే నా ప్రశ్న.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ఉపాధ్యాయ నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, రాజధాని నిర్మాణం అన్నది ఈ రోజున ప్రచారంలో ఉన్న అతి ముఖ్యమైన అంశం. సహజంగానే ఈ విషయంలో కొందరికి అనుమానాలున్నాయి. అలాంటివాటిని నివృత్తి చేయడానికి ఒక అఖిల పక్ష సమావేశం జరపడం గాని, లేదా వెబ్‌సైట్‌లో వివరాలు పొందుపరచడంగాని చేసి, చర్చకు పెట్టే అవకాశంగాని ఏదైనా ఉందా ? ఎందుకంటే సింగపూర్ వంటి దేశాలలో నగరాలు నిర్మించడం జరుగుతున్నది. వారికి మంచి అనుభవం ఉన్నది. శ్రీలంక కొరకు చైనా ఒక పోర్టు సిటీని నిర్మించింది. ఆ ఒక్క ప్రభావం వల్లనే శ్రీలంక ప్రభుత్వం ఎన్నికల్లో ఓడిపోయింది. ఇలాంటి అనుభవాలు చాలా ఉన్నాయి. అందువల్ల ప్రజల్లో తలెత్తుతున్న అనుమానాలను దృష్టిలో పెట్టుకొని, ఒక డెమొక్రటిక్ చర్చను ఏ రూపంలో నిర్వహించాలన్నది ప్రభుత్వం ఆలోచించాలి. ఒక అఖిల పక్ష సమావేశం జరిపితే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. ఆ మేరకు మీరు చేస్తారా అని అడుగుతున్నాను.

డా . పి. నారాయణ; అధ్యక్షా, మన ప్రభుత్వం సింగపూర్ ప్రభుత్వంతో ఒక ఒప్పందం కుదుర్చుకున్నది. సింగపూర్ ప్రభుత్వంలోని Ministry of Trade & Industry వారి ఆధ్వర్యంలో నడిచే International Entrepreneur, Singapore అనేది ఒక Statutory Body. దాంతో మన Andhra

Pradesh Industrial Infrastructure Corporation ఒక ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. మన రాష్ట్రంలో APIIC ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్నది. అందువల్ల మనం కుదుర్చుకున్న ఒప్పందం రెండు ప్రభుత్వాల మధ్యన కుదిరిన ఒప్పందంగా భావించవచ్చు. అదే విధంగా 2,217 చదరపు కిలోమీటర్ల మేరకు క్యాపిటల్ సిటీ ఏరియా. గౌరవ సభ్యులు అడిగినట్లుగా అదే ప్లేస్‌లో ఇస్తారా, లేక వేరే మరెక్కడైనా ఇస్తారా, గ్రామాలకు దగ్గర ఇస్తార అని అంటే.. ఏ గ్రామాల్లో రైతులు భూములు ఇస్తారో వారికి ఆ పరిసరాల్లోనే ప్రత్యామ్నాయ భూములు తప్పకుండా లభించేలా చూడాలని సింగపూర్ వారికి చాలా ఖచ్చితంగా చెప్పాము. వారికి ఇస్తామని చెప్పిన భూమిని demorcate చెయ్యమని చెప్పాము. అంటే ఎక్కడంటే అక్కడ కాకుండా, అదే గ్రామంలో వారికి భూమి లభించేలా చూస్తాం. డ్రాఫ్ట్ ప్లాన్ పేజి నెం. 117 లో చూపించాము. అయితే CRD Act Sec. 30 మరియు 39 ప్రకారం మనం డ్రాఫ్ట్ ప్లాన్ చేయాలి. డ్రాఫ్ట్ ప్లాన్ చేయాలంటే వాళ్లిచ్చిన ప్లాన్‌ని cadastral marksతో అధికారులు సూపర్ ఇంపోజ్ చేస్తున్నారు. దాని తరువాత, Sec.39 ప్రకారం నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. దానికి 30 రోజుల గడువును ఇస్తాము. రైతులు, తదితర ప్రజలు వెలిబుచ్చే అభ్యంతరాలు ఏవైనా ఉంటే వాటిని స్వీకరిస్తాము. ఆ ప్రక్రియ తరువాత సవరణలు జరుగుతాయి. అప్పుడు ఫైనల్ ప్లాన్ తయారవుతుంది. దీనికి కొంత సమయం పడుతుంది. అలాగే గౌరవ సభ్యులు మరో అంశం ప్రస్తావించారు. బీద ప్రజలకు ఏవైనా ఇస్తున్నారా అని అడిగారు. Sec.52 (d) of CRD Act ప్రకారం, 5% areaలో affordable houses నిర్మించాలని ఉద్దేశించాం. అదే విధంగా ముఖ్యమంత్రి కార్యాలయం అక్కడ నిర్మిస్తారా అని కూడా అడిగారు. అలాంటి ప్రతిపాదన ఏదీ లేదు. తరువాత ఏరియా ఎంత అని అడిగిన దానికి 217 చ.కిలోమీటర్లు అని తెలియజేస్తున్నాను.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : 217 చ.కిలోమీటర్లేనా లేక ఇంకా ఏమైనా పెంచే ఆలోచన ఏమైనా ఉందా?

డా. పి. నారాయణ : అధ్యక్షా, ప్రస్తుతానికి అటువంటి ఆలోచన లేదు.

## రాయలసీమ జిల్లాలలోని ఖనిజాలు

ప్రశ్న నెం.(8450 ( 35)
డా.ఎం. గేయానంద్, శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, ఎం.ఎల్.సీలు.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాయలసీమ ప్రాంతంలోని వివిధ జిల్లాలలో లభ్యమయ్యే ఖనిజాల వివరాలు ఏమిటి?
ఆ) ఖనిజాల లభ్యత ఆధారంగా ఏర్పాటైన పరిశ్రమల వివరాలు ఏమిటి?
ఇ) రాయలసీమ ప్రాంతంలో మరిన్ని ఖనిజ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి తరఫున మహిళా సాధికారత, శిశు సంక్షేమం మరియు వికలాంగులు & వయోవృద్ధుల సంక్షేమం, గనులు & భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి (శ్రీమతి పీతల సుజాత) :

అ) రాయలసీమ ప్రాంతంలోని జిల్లాలలో లభ్యమయ్యే ఖనిజాల వివరాలను తెలిపే పట్టికను 1వ అనుబంధంగా జత చేయడమైనది.

ఆ) రాయలసీమ ప్రాంతంలో ఉన్న ఖనిజ ఆధారిత యూనిట్ల వివరాలను తెలిపే పట్టికను 2వ అనుబంధంగా జత చేయడమైనది.

ఇ) ప్రభుత్వం రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించేందుకు 2015–2020 పారిశ్రామిక అభివృద్ధి విధానాన్ని (ఐడిపి) ప్రకటించింది. రంగ నిర్దిష్ట విధానాలను కూడా రూపొందించడమైనది. అదే విధంగా, రాష్ట్రంలో ఖనిజ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ఖనిజ ఆధారిత పరిశ్రమలపై నిర్దిష్ట విధానాన్ని రూపొందించే ప్రక్రియ చాలా చురుగ్గా జరుగుతున్నది.

అనుబంధం-II

ఎల్ సి క్యూ నెం..8450

## రాయలసీమ ప్రాంతంలో భారీ, మధ్యతరహా, సూక్ష్మ, చిన్న తరహా ఖనిజ ఆధారిత యూనిట్లను చూపే పట్టిక

| | | |
|---|---|---|
| ఎ) | భారీ యూనిట్లు | 88 యూనిట్లు |
| బి) | సూక్ష్మ చిన్న తరహా యూనిట్లు | 2337 యూనిట్లు |

వై ఎస్ ఆర్ కడప జిల్లా

| వరుస సంఖ్య | కేటగిరి | యూనిట్ల సంఖ్య |
|---|---|---|
| 1 | బేరైట్స్ పొడి | 145 |
| 2 | స్లాబ్ కటింగ్, పాలిషింగ్ | 44 |
| 3 | బెరియం ఉత్పత్తులు | 20 |
| 4 | సిమెంట్ ఇటుకలు | 7 |
| 5 | గ్రానైట్ కటింగ్, పాలిషింగ్ | 3 |
| | మొత్తం | 219 |

అనంతపురము జిల్లా

| వరుస సంఖ్య | కేటగిరి | యూనిట్ల సంఖ్య |
|---|---|---|
| 1 | సిమెంట్ | 4 |
| 2 | స్టీల్ ఉత్పత్తులు | 34 |
| 3 | స్టాటైట్ | 25 |
| 4 | గ్రానైట్ కటింగ్, పాలిషింగ్ | 350 |
| 5 | కడప స్లాబ్ పాలిషింగ్ | 1000 |
| 6 | కంకర | 155 |
| | మొత్తం | 1568 |

చిత్తూరు జిల్లా

| వరుస సంఖ్య | కేటగిరి | యూనిట్ల సంఖ్య |
|---|---|---|
| 1 | గ్రానైట్ కటింగ్, పాలిషింగ్ | 345 |
| 2 | కంకర | 143 |
| | మొత్తం | 488 |

కర్నూలు జిల్లా

| వరుస సంఖ్య | కేటగిరి | యూనిట్ల సంఖ్య |
|---|---|---|
| 1 | గ్రానైట్ కటింగ్, పాలిషింగ్ | 151 |
| 2 | కంకర | 29 |
| 3 | ఆర్ సి సి | 40 |
| 4 | ఫ్లై యాష్ | 31 |
| 5 | సిమెంట్ ఇటుకలు | 22 |
| 6 | కాల్చిన సున్నపురాయి | 6 |
| 7 | అల్యూమినియం | 2 |
| | మొత్తం | 262 |

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఇంతకు ముందు ప్రశ్నకు సంబంధించి నేను కూడా సప్లమెంటరీ అడిగి జవాబు వస్తుందని ఆశిస్తున్న సందర్భంలోనే మీరు మరొక ప్రశ్నకు అనుమతిని ఇచ్చారు. రాజధాని ఏర్పాటు విషయానికి సంబంధించి నేను కూడా ఒక ప్రశ్న అడిగాను. నేనేమి సాగదీయడం లేదు. దానికి సంబంధించిన వివరాలను పబ్లిక్ డొమైన్‌లో పెడతారా అని అడిగాము. పెడతామనో, పెట్టమనో మంత్రి గారు సమాధానం చెప్పాలి. రెండవది, సింగపూర్‌కు చెందిన కంపెనీల చాలా దేశాలలో వివిధ నిర్మాణాలు చేసింది. ఆ అనుభవాలను కూడా పరిగణనలోకి తీసుకున్నారా అని చెప్పి అడిగాము. అఖిలపక్ష సమావేశం పెడతారా అని అడిగాము. వీటిపై జవాబు రాకుండానే మీరు మరొక ప్రశ్నకు వెళ్లిపోతే అడగడం అనవసరమనే అభిప్రాయం వస్తుంది. నాకే కాదు ఎవరికైనా ఇటువంటి అభిప్రాయం వస్తుంది.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి : అధ్యక్షా, ఇంత పెద్ద ఇంటలెక్చ్యువల్ ప్రశ్నకు సమాధానం చెప్పవలసిన అవసరముంది. ఇది ఏమంత ఆషామాషీ ప్రశ్న కాదు.

MR. CHAIRMAN : Don’t re-open it. I know.

శ్రీ పయ్యావుల కేశవ్ (స్థానిక సంస్థలు, అనంతపురం) : సెక్షన్ల గురించి స్పెసిఫిక్‌గా మంత్రి గారు చెప్పారు.

MR. CHAIRMAN : Kesav garu, I am deciding.

డా. పి. నారాయణ : అధ్యక్షా, సెక్షన్ 30, 39 ప్రకారం సిఆర్‌డిఏ యాక్ట్ ప్రకారం వాటన్నింటి గురించి కాల్ ఫర్ చేస్తామని కచ్చితంగా చెప్పాము.

డా. ఎం. గేయానంద్ (పట్టభద్రుల నియోజకవర్గం, కడప, అనంతపురం, కర్నూలు): అధ్యక్షా, నేను అడగవలసిన సప్లమెంటరీలు చాలా ఉన్నాయి. వాటిని నోట్ చేసుకోవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. 1) అనంతపూర్ కుదురుముక్త్ సపోర్ట్‌తో రాయదుర్గం దగ్గర ఇనుప పరిశ్రమకు సంబంధించి ఒక పెల్లెటైజేషన్ ఇండస్ట్రీని పెట్టడానికి ఒక మెమోరాండమ్ కుదిరింది. అది ఏమైంది? రెండవది, కడపలో ఒక ఉక్కు పరిశ్రమను ఇస్తామని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో కూడా దీని గురించి పెట్టారు. కాని, ఈమధ్య దానిని వేరే ప్రదేశానికి మారుస్తున్నారని పత్రికలల్లో వార్తలు వచ్చాయి. కడపలో ఉక్కు పరిశ్రమను ఎప్పుడు ప్రారంభిస్తారు?

ఉ. **10.50**

మూడవ ప్రశ్న ఏమిటంటే, బంగారం, వజ్రాలు దొరుకుతున్నాయి. రామగిరిలో బంగారు గనులు ఉన్నాయి. అదికూడా ప్రాఫిటబుల్ అవుతుంది అని చెబుతున్నారు కాబట్టి దానిని ఎప్పుడు ప్రారంభిస్తారు? నాలుగవ ప్రశ్న, అనంతపురంలో వజ్రకరూర్‌లో వజ్రాలకు సంబంధించి మైనింగ్‌కు సంబంధించి పరిశోధన జరుగుతోంది. ఆ పరిశోధనా వివరాలేమిటి? ఫులెరెన్ అనే ఖనిజాన్ని ఈ మధ్యనే కనుగొన్నారు. అది కడపలో బెరైటీస్‌తో లింక్‌గా ఉందని చెబుతున్నారు. ఆ ఫులెరెన్ ఖనిజం మీద పరిశోధన చేస్తారా? చివరి ప్రశ్న ఏమిటంటే, మైనింగ్

అథారిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఈ మైనింగ్ చేయడానికి చర్యలు తీసుకుంటారా? అలాగే, కర్నూలులో మైనింగ్ ఇనిస్టిట్యూట్ పెడతామని మాకు హామీ ఇచ్చారు. దానిని ఎప్పుడు ప్రారంభిస్తారు? వీటన్నింటికీ జవాబు చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. సుధాకర బాబు : అధ్యక్షా, గేయానంద్‌గారు అడిగినట్లు మైనింగ్ ఇనిస్టిట్యూట్ ఎప్పుడు పెడతారని మంత్రిగారిని అడుగుతున్నాను. రెండవది, ప్రత్తికొండ ప్రాంతంలో బంగారు గనుల కోసం ఆస్ట్రేలియాకు చెందిన ఒక కంపెనీకి ఆర్డర్ ఇచ్చారు. అక్కడ ప్రస్తుతం పనిచేస్తోంది. రెండవది డోన్ మండలంలో రాచర్ల ప్రాంతం దగ్గర కూడా బంగారు గనులు ఉన్నాయి. వీటిపై పార్లమెంట్‌లో మంత్రిగారు కూడా జవాబు చెప్పారు.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : రాయలసీమలో లభ్యమయ్యే ఖనిజాల ద్వారా 88 యూనిట్లు మరియు 2,033 భారీ యూనిట్లు నిర్మించారు. కానీ, బెరైటీస్‌కు సంబంధించిన కేవలం ఒక్క విభాగం మాత్రమే నామమాత్రంగా ప్రభుత్వ పక్షాన నడుస్తున్నది. కాబట్టి, రాయలసీమ పెద్ద ఎత్తున నష్టపోతున్నది. నూటికి నూరు శాతం కాదు, నూటికి 500శాతం లబ్ధి పొందుతున్న బెరైటీస్ గనీ, గ్రానైట్స్ గనీ, స్టీలు ఉత్పత్తుల వంటివి ప్రభుత్వ పక్షాన ఏర్పాటు చేసే ప్రక్రియను ఈ నూతన ప్రభుత్వం చేపడుతుందా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత : గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలను ఇప్పటికే టేబుల్ మీద ఉంచడం జరిగింది. ఏఏ జిల్లాలలో ఏఏ మినరల్స్ ఉన్నాయి వాటికి సంబంధించి ఏఏ జిల్లాలలో ఇప్పటివరకూ ఏఏ పరిశ్రమలు నడుస్తున్నాయి అనేది సమాధానంలో ఉన్నది.

డా. ఎమ్. గేయానంద్ : ఇట్లాంటి సమాధానాలు మాకు అవసరం లేదు సార్. నేను స్పష్టమైన ప్రశ్నలు అడిగాను. అందుకు స్పష్టంగా సమాధానాలు చెప్పమనండి. రాయదుర్గంలో పెల్లెట్స్ పరిశ్రమ గురించి అడిగాను దానికి సమాధానం చెప్పమనండి.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారిని పూర్తిగా సమాధానం చెప్పనివ్వండి. మధ్యలో మాట్లాడితే ఎలా? కూర్చోండి. మంత్రిగారిని మాట్లాడనివ్వండి.

శ్రీమతి పీతల సుజాత : ఏఏ జిల్లాలలో ఏఏ పరిశ్రమలు పెట్టామో సమాధానానికి అనుబంధంగా వివరాలు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు రాష్ట్రం విడిపోయిన తరువాత మనకున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కొత్త పరిశ్రమలను రప్పించడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్ర ప్రజానీకానికి, భవిష్యత్ తరాలకు కూడా ఉపాధి కల్పించడానికి ఎంతగా కృషి చేస్తున్నారో గౌరవ సభ్యులందరికీ తెలుసు. రాయలసీమ వెనుకబడిన జిల్లా. అందులో సందేహమేమీ లేదు. అనేక ఖనిజాలు రాయలసీమలో లభ్యమవుతున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకుని, ఏఏ ఖనిజానికి ఏ పరిశ్రమను ఏర్పాటు చేస్తే బాగుంటుందో అన్నీ పరిశీలించి అందుకు తగినవిధంగా కొత్తరాష్ట్రంలో కొత్త పరిశ్రమలను రప్పించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. నమక్కల్ దగ్గర లో గ్రేడ్ ఐరన్ ఓర్‌కి సంబంధించి కేంద్రప్రభుత్వ అనుమతికొరకు ఉన్నది. అది ఫైనల్ స్టేజిలో ఉన్నది. పర్మిషన్ రాగానే మైనింగ్ జరుపుతాము. అది ఏపిఎమ్‌డిసికి రిజర్వ్ చేయబడుతుంది. మైనింగ్ ఇనిస్టిట్యూట్ అంశం భారతప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. జియో మైన్స్‌కు సంబంధించి మైనింగ్ లీజు

ఇవ్వడమైనది. గోల్డ్ మైనింగ్‌కు సంబంధించి ఇంకా ఆపరేషన్ మొదలు కాలేదు. With regard to Mining Institution, it is under the consideration of Government of India. We are pursuing with the Ministry of Mining and final location will be decided in the next quarter. బెరైటీస్‌కు సంబంధించి మంగంపేటలో 145 పల్వరైజింగ్ పరిశ్రమలకి రా మెటీరియల్ సరఫరా చేయడం జరుగుతుంది. కానీ, డిమాండ్ లేనందున యూనిట్ యజమానులు రా మెటీరియల్‌ను తీసుకోవడం లేదు. కడప జిల్లాలో ఫ్యాక్టరీ అంశం కేంద్రప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. వారికి తగిన సమాచారం పంపించడం జరిగింది. ఎక్స్‌పర్ట్ కమిటీని కూడా ఏర్పాటు చేయడమైంది. అందులో ఒక అధికారిని తెలంగాణా రాష్ట్రానికి అలకేట్ చేశారు కాబట్టి, మరొక అధికారికి ప్రపోజల్ పెట్టడం జరిగింది. వారు వచ్చిన తరువాత ఇవన్నీ యాక్టివేట్ అవుతాయి. జొన్నగిరి, కర్నూలులో బంగారు గనులకు సంబంధించి జియో మైసూర్ అనే ఆస్ట్రేలియా కంపెనీకి లీజుకి ఇవ్వడం జరిగింది. ఆ పనుల ప్రారంభానికి సి.ఎఫ్.ఓ వారు సంబంధిత పనులను చేపట్టి త్వరలోనే పనులు ప్రారంభిస్తారని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. IIT, Delhi has agreed to take up study for deposits of fullerene study and it will take two or three months. After which exploration will be taken up.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : సమాధానం స్పష్టంగా లేదు సార్. ఖనిజాల వల్ల వచ్చే ఆదాయాన్ని స్థానికంగా ఉండేవారికి, రాయలసీమకు అత్యధికంగా ఖర్చుపెట్టవలసిన అవసరం ఉంది. ప్రకాశం జిల్లాలో కూడా ఖనిజాలు లభ్యమవుతున్నాయి. కాబట్టి, ప్రభుత్వ రంగ పరిశ్రమలను ఎన్ని తీసుకువస్తారు, ఎప్పటిలోగా తీసుకువస్తారనేదానిపై క్లారిటీ ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత : అధ్యక్షా, కొత్త రాష్ట్రంలో ఏవైతే ఖనిజాలు ఉన్నాయో, వాటన్నింటినీ కూడా ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావడం జరుగుతుంది. వాటికి సంబంధించిన ఆదాయాలు కూడా మన రెవెన్యూకే వస్తాయి, మన ప్రజల సంక్షేమానికే ఖర్చుపెట్టడం జరుగుతుంది. తప్పకుండా రాయలసీమ ప్రాంతంలో ఉండే మినరల్స్ అన్నింటినీ ఉపయోగించుకుని రాయలసీమ అభివృద్ధికి ఖర్చుపెట్టాలనే ఆలోచన గౌరవ ముఖ్యమంత్రిగారికి ఉన్నది. ఆ విధంగా చేయాలనే ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

డా. ఎమ్. గేయానంద్ : సార్, ఇప్పుడు సమాధానం లేకుండా ఉంటే, మంత్రిగారిని వ్రాతపూర్వకంగానైనా తరువాత మాకు పంపమని చెప్పండి.

శ్రీమతి పీతల సుజాత : తప్పకుండా ఆ విధంగానే వ్రాసి సభ్యులకు పంపిస్తాను.

MR. CHIARMAN : Dr. Geyanand this is not the way. You have to adjust. I agree with your suggestion and the missing points if any, would be answered in a written statement. That is alright.

ఉ. 11.00

## కార్పొరేట్ పరిశ్రమల సామాజిక బాధ్యత

ప్రశ్న నెం. 8374(36)

డా. బచల పుల్లయ్య, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ?

అ) సామాజిక బాధ్యతలో భాగంగా కార్పొరేట్ పరిశ్రమ తన లాభాలలో కొంత భాగాన్ని సామాజిక ప్రయోజనాల కోసం ఖర్చు చేయాలనే నిబంధన ఏదైనా ఉందా ?

ఆ) అయితే, కడప, కర్నూలు మరియు అనంతపురం జిల్లాలలో కార్పొరేట్ పరిశ్రమలు ఇందు నిమిత్తం ఖర్చు చేసిన మొత్తాల వివరాలు ఏమిటి ?

గౌరవ ముఖ్యమంత్రి తరఫున ఆర్థిక శాఖా మంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు) :

అ) అవునండీ. 2013, కంపెనీల చట్టంలోని 135వ విభాగం క్రింద అర్హత గల ప్రతి కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యకలాపాలపై సమీప ముందరి మూడు ఆర్థిక సంవత్సరాలలో దాని సగటు నికర ఆదాయంలో కనీసం రెండు శాతాన్ని ఖర్చు చేయవలసివుంది.

ఆ) ఆ మూడు జిల్లాలలో కార్పొరేట్ పరిశ్రమలు క్రింది విధంగా రూ.12.39 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేశాయి.

| | | |
|---|---|---|
| అనంతపురం | - | రూ. 1,77,50,000 |
| కర్నూలు | - | రూ. 5,16,00,000 |
| వై ఎస్ ఆర్ కడప | - | రూ. 5,46,01,000 |
| మొత్తం | - | రూ.12,39,61,000 |

డా. బచల పుల్లయ్య (ఉపాధ్యాయ నియోజకవర్గం, కడప, అనంతపురం, కర్నూలు): అధ్యక్షా, మంత్రిగారు తాను ఇచ్చిన సమాధానంలో మూడు ఆర్థిక సంవత్సరాలకు గాను సగటు నికర ఆదాయంలో 2 శాతం నిధులను ఖర్చుచేయవలసి ఉందని చెప్పారు. దాని ప్రకారం అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలకు సంబంధించి సుమారు రూ. 12.39 కోట్లు ఖర్చు చేసినట్లుగా వారి సమాధానంలో ఉంది. సమాధానం పేపర్‌పై ఉంది కానీ, వాస్తవంగా అంత సొమ్ము ఖర్చుచేశారా అనేది మాత్రం సందేహంగా ఉంది. ఆ ఖర్చు చేసే మొత్తంపై ఏదైనా మానిటరింగ్ చేసే సంస్థ ఉన్నదా? ఒకవేళ అటువంటి సంస్థ ఉన్నట్లయితే మనం వారిని కాంటాక్ట్ చేయడానికి అవకాశముంటుంది.

అదేవిధంగా, అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలు పూర్తిగా వెనుకబడిన ప్రాంతాలని మనందరికీ తెలుసు. ఆ ప్రాంతాల్లో ఉన్న దాదాపు అన్ని విద్యాసంస్థల్లో కూడా నీటి సౌకర్యం లేదు, మరుగుదొడ్ల సౌకర్యం లేదు. వారిపై ఒత్తిడి తెచ్చి ఈ పరిశ్రమలపై వచ్చే ఆదాయంతో ఆ విద్యాసంస్థల్లో సౌకర్యాలకోసం ఖర్చు చేయడానికి ప్రయత్నం చేస్తారా అని నేను తమరిద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

కార్పోరేట్ పరిశ్రమలతోపాటు, కార్పోరేట్ పాఠశాలలు మరియు కళాశాలలు కూడా వచ్చాయి. వాటిని కూడా పరిగణనలోకి తీసుకుని వారికి వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని ఖర్చు చేయడానికి అవకాశమున్నదా, లేదా అని తమరిద్వారా నేను మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, మానిటరింగ్ గురించి సభ్యులు అడిగిన ప్రశ్న మంచి ప్రశ్న. ఈ మానిటరింగ్ కమిటీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పరిధిలో ఉంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు చెందిన కంపెనీ అఫైర్స్ సంస్థ వారు దానిని మానిటర్ చేస్తారు. అదేవిధంగా, 2 శాతం నిధులు ఖర్చుచేస్తున్నారా లేదా అనే విషయంలో అందరికీ సందేహం రావచ్చు. అందువల్లనే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆ నిధులను మానిటర్ చేస్తోంది. దానివల్ల ఏవైనా కొన్ని లోపాలున్నట్లయితే మనం తెలుసుకోవడానికి అవకాశముంటుంది. సమాచార హక్కు చట్టం ద్వారా దానికి సంబంధించిన సమాచారాన్ని అడిగినట్లయితే వారు కూడా ఆ సమాచారాన్ని ఇస్తారు. ప్రస్తుతమున్న సిస్టమ్‌లో కొన్ని ఇబ్బందులున్నాయనే ఉద్దేశ్యంతో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒక హై లెవల్ కమిటీని నియమించడం జరిగింది. వారికి కొన్ని "Terms of Reference" కూడా ఇచ్చారు. వాటిని కూడా ఆ కమిటీ ఎగ్జామిన్ చేయడం జరుగుతోంది. అంతేగాక, ఏవిధంగా మానిటరింగ్ చేయాలి, సరిగా చేస్తున్నారా, లేదా అని కూడా ఆ కమిటీ పర్యవేక్షిస్తుంది. కార్పోరేట్ పాఠశాలలను కూడా పరిశ్రమల మాదిరిగానే చూడాలని అంటున్నారు. కార్పోరేట్ పాఠశాలలకు సంబంధించి 'definition' రావాలి. కార్పోరేట్ పాఠశాలలను కూడా కంపెనీల చట్టం కిందకు చేర్చినట్లయితే తప్పకుండా అవి కూడా 2 శాతం నిధులను ఖర్చు చేయవలసి వస్తుంది.

## దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజన

ప్రశ్న నెం. 8403 (37)
డా. ఎం.వి.వి.ఎస్.మూర్తి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన అనే కేంద్ర పథకం క్రింద రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న గృహాలను విద్యుదీకరించచడమవుతున్నదా?

ఆ) అయితే, ఇప్పటివరకు ఎన్ని గృహాలను వర్తింపచేయడమయింది?

ఇ) ఈ పథకం క్రింద దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న గృహాలన్నింటిని ఎప్పటిలోగా విద్యుదీకరించడమవుతుంది?

గౌరవ ముఖ్యమంత్రి తరఫున కార్మిక శాఖా మంత్రి (శ్రీ కింజరపు అచ్చన్నాయుడు)

అ) అవునండీ.

ఆ) 1,14,475 గృహాలు

ఇ)	2017, మార్చి 31 నాటికి విద్యుదీకరించడమవుతుంది.

Dr. M.V.V.S. MURTHI (Local Authorities, Visakhapatnam) : Sir, briefly, I will say about this programme. The Government of India has expressed its displeasure, the way the Andhra Pradesh has responded to its queries. ఆంధ్రప్రదేశ్‌లో అందరికీ విద్యుత్ పథకం ఆశించిన స్థాయిలో పురోగతిని సాధించడం లేదని కేంద్ర ఇంధన శాఖ అసంతృప్తిని వ్యక్తం చేసింది. కారణమేమిటంటే, అన్ని జిల్లాలకు కమిటీలను నియమించాలని చెప్పింది. ఈ పథకం క్రింద రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాల్లో ప్రతి జిల్లాకు ఒక కమిటీని నియమించాలి. ఆ కమిటీ ఆ పథకాన్ని మానిటర్ చేయాలి. ఇచ్చినటువంటి డబ్బులో 0.50 శాతం మొత్తాన్ని ఆ కమిటీకి కమీషన్‌గా ఇస్తారు. ఇంతవరకూ చిత్తూరు, నెల్లూరు, కర్నూలు ఈ మూడు జిల్లాలకే కమిటీలను నియమించారు. మిగిలిన జిల్లాలకు ఎప్పటిలోగా కమిటీలను నియమిస్తారు? రూ. 324 కోట్లు ఇంతవరకూ ఇచ్చారు. ఆ నిధులు ఏమయ్యాయి, వాటిని ఖర్చుచేశారా, లేదా కూడా తెలియదు. వారు మళ్లీ సుమారు రూ. 4 వేల కోట్లు అడుగుతున్నారు. దాని పురోగతి ఎంతవరకూ వచ్చింది? ఇవన్నీ రాకుండా రాబోయే మార్చి నాటికి ఏ విధంగా పూర్తవుతుంది? వారు నిధులిచ్చారా? ఇస్తే ఆ పనులను పూర్తిచేస్తారా? అన్ని జిల్లాలకు కమిటీలను నియమిస్తారా అనే వాటి గురించి తెలియజేయవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు: అధ్యక్షా, విద్యుత్‌పై దేశంలోని అన్ని రాష్ట్రాలకంటే మన రాష్ట్రం బెటర్ అనిచెప్పి మన రాష్ట్రాన్ని ఉదాహరణగా తీసుకుని కేంద్రప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో ఈ విధానాలను అమలుచేస్తోంది. అయితే, కొత్తగా దేశంలో భారతీయ జనతా పార్టీ మరియు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక టార్గెట్‌ను పెట్టుకుని దేశంలో విద్యుదీకరణ లేని గృహం ఉండకూడదని చెప్పి కొత్తగా "దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజన" అనే పథకాన్ని తీసుకురావడం జరిగింది. ఇప్పటికే మన రాష్ట్రంలో 6,83,501 గృహాలకు విద్యుదీకరణ లేదని సర్వే చేయడం జరిగింది. దీనిలో దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న వారి సంఖ్య 4,32,334 మందిగా గుర్తించి, ఇప్పటికే 1,14,475 గృహాలను విద్యుదీకరించడం జరిగింది.

మరొక సంతోషకరమైన వార్త ఏమిటంటే, నిన్ననే కేంద్రప్రభుత్వం ఒక మానిటరింగ్ కమిటీని నియమించి ఢిల్లీలో ఒక సమావేశాన్ని నిర్వహించింది. ఆ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఈ సిస్టమ్‌ను బలోపేతం చేయడం కోసం రూ. 593 కోట్లు మంజూరుచేయడం జరిగింది. ఇది మనందరికీ ఒక శుభపరిణామం. అయితే, గౌరవసభ్యులు చెప్పిన విషయం కొద్దిరోజుల క్రితం పత్రికల్లో వచ్చిన మాట వాస్తవం. ఈరోజు అన్ని జిల్లాల్లో కమిటీల నియామకాన్ని పూర్తిచేయడం జరిగింది. అయితే, ఆ తరువాత కేంద్రప్రభుత్వం ఒక సర్క్యులర్ ఇచ్చి, ఆ జిల్లాలో ఎవరైతే పార్లమెంటు సభ్యులున్నారో, వారి అధ్యక్షతన అన్ని పార్టీలకు చెందిన శాసనసభ్యులు, శాసనపరిషత్ సభ్యులు, స్థానిక సంస్థల సభ్యులతో సమావేశాన్ని నిర్వహించి వారి వారి ప్రాంతాల్లో ఎక్కడ విద్యుత్ సౌకర్యం అవసరముందో వారినుంచి ప్రతిపాదనలు తీసుకుని ఈ పథకాన్ని పకడ్బందీగా అమలుచేయాలని ఆదేశించడం జరిగింది. కేంద్రప్రభుత్వం ఈ పథకాన్ని అమలుచేయడం కోసం ఏదయితే 2017వ సంవత్సరాన్ని టార్గెట్‌గా పెట్టిందో, అంతకంటే ముందుగానే ఈ పథకాన్ని మన రాష్ట్రంలో అమలుచేయడానికి ఈ రాష్ట్రప్రభుత్వం పూర్తిస్థాయిలో కృషిచేస్తుందని తమరిద్వారా నేను సభ్యులకు తెలియజేస్తున్నాను.

**ఉ.11.10**

**ఇంధన పొదుపు**

ప్రశ్న నెం. 8521 (38)

సర్వశ్రీ పయ్యావుల కేశవ్, గాలి ముద్దు కృష్ణమనాయుడు, ఎం.ఎల్.సిలు.

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో ఇంధన సంరక్షణ ప్రాముఖ్యతను ప్రభుత్వం గుర్తించిందా?

ఆ) అయితే, ఇంధన సంరక్షణకు ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

ఇ) రాష్ట్రంలో టి & డి నష్టాల వివరాలు ఏమిటి, టి & డి నష్టాలను తగ్గించేందుకు తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి తరఫున కార్మికశాఖ మంత్రి (శ్రీ కింజరపు అచ్చన్నాయుడు) :

అ) అవునండీ.

ఆ) ఇంధన సంరక్షణ కోసం ప్రభుత్వం చర్యలను చేపట్టింది.
గుంటూరు, అనంతపురము, శ్రీకాకుళం మరియు పశ్చిమగోదావరి నాలుగు జిల్లాలలో ఒక్కొక్కటి రూ.10/- చొప్పున 57 లక్షలు ఎల్ఇడి బల్బులను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పంపిణీ చేసింది. 2016, మార్చి నాటికి మిగిలిన తొమ్మిది జిల్లాలలో 1.43 కోట్ల ఎల్ఇడి బల్బులను పంపిణీ చేయడమవుతున్నది.

14 పట్టణ స్థానిక సంస్థలలో సుమారు 1.5 లక్షల వీధి దీపాలను ప్రభుత్వం ఇప్పటికే పునఃస్థాపన చేసింది. 2016, మార్చి లోపల రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలన్నింటిలో ఎల్ఇడి లైట్లతో సుమారు నాలుగు లక్షల వీధి దీపాలను పునఃస్థాపన చేయడమవుతుంది.

తూర్పుగోదావరి జిల్లాలోని రాజానగరం మండలంలో ఐఎస్ఐ మార్క్ ఎనర్జీ సామర్ధ్య పంపు సెట్లతో నిష్ప్రయోజనమైన వ్యవసాయ పంపు సెట్ల పునఃస్థాపనకు ఒక పైలట్ ప్రాజెక్టును చేపట్టింది. సుమారు 2000 వ్యవసాయ పంపు సెట్లను పునఃస్థాపన చేయడమవుతుంది.

ఇప్పటివరకు రాష్ట్రంలో సుమారు 1000 సోలార్ పంపు సెట్లను నియోగించడమయింది. 2016, మార్చి లోపల అదనంగా 5,400 సోలార్ పంపు సెట్లను నియోగించి ప్రణాళికను రూపొందించడమయింది.

సౌర, పవన విద్యుత్‌ను ప్రోత్సహించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానాలను ప్రకటించింది. 2019 నాటికి 5000 ఎండబ్ల్యు సౌర, 4000 ఎండబ్ల్యు పవన విద్యుత్‌ను పెంచాలని కార్యక్రమాన్ని రూపొందించడమయింది.

ఇ) టి & డి నష్టాలు క్రింది విధంగా ఉన్నాయి.

| సంవత్సరం | ట్రాన్స్‌మిషన్ నష్టాలు (శాతం) | డిస్ట్రిబ్యూషన్ నష్టాలు (శాతం) | టి & డి నష్టాలు (శాతం) |
|---|---|---|---|
| 2014-15 | 3.37 | 8.98 | 12.05 |
| 2015-16 | 3.34 | 7.47 | 10.57 |

(2015
జూన్ వరకు)
-----------------------------------------------------

**టి & డి నష్టాలను తగ్గించేందుకు తీసుకున్న చర్యలు**

- దశల వారీ విధానంలో హెచ్‌విడిఎస్ అమలు
- ఓవర్ లోడ్ ఫీడర్లు, ట్రాన్స్ ఫార్మర్లను గుర్తించి, ఓవర్ లోడింగ్ తగ్గించేందుకు చర్యలు తీసుకోవడమయింది.
- డిటిఆర్‌ల లోడ్ బ్యాలెన్సింగ్
- కెపాసిటర్ బ్లాంక్‌లను స్థాపించడం
- లోయర్ సైజ్ కండక్టర్లను పునఃస్థాపించడం
- రుతుపవనాల ముందు తనిఖీలు (పిఎంఐ)
- 11 కెవి ఫీడర్లపై లోడ్ తగ్గించేందుకు అదనపు 33/11 కెవి సబ్‌స్టేషన్లు లేదా రన్నింగ్ డూప్లికేట్ ఫీడర్లను స్థాపించడం.

**వాణిజ్య నష్టాలను తగ్గించడం**

- వ్యవసాయం మినహా అన్ని ఫీడర్లు, అన్ని సేవల కోసం నూటికి నూరు శాతం మీటరింగును నిర్వహించడం.
- ఐఆర్‌డిఎ మీటర్లతో ఎలక్ట్రో మెకానికల్ మీటర్లను పునఃస్థాపించడం. అదే నెలలోపు ఆగిపోయిన/కాలిపోయిన/మందకొడి మీటర్లను పునఃస్థాపించడం.

శ్రీ పయ్యావుల కేశవ్: అధ్యక్షా, మేము అడిగిన ప్రశ్నకు ప్రభుత్వంవైపు నుంచి చాలా వివరణాత్మకమైన సమాధానాన్నిచ్చారు. పేదవారికి, మధ్యతరగతి కుటుంబాలకు విద్యుత్‌ను పొదుపు చేయడానికి ప్రభుత్వ సొమ్ముతో ఏ రకంగా ఎల్.ఇ.డి బల్బులు పంపిణీ చేశారనేది చెప్పారు. అయితే ఇవాళ విద్యుత్ విషయంలో భారతదేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తోంది. నేను స్పెసిఫిక్‌గా ఒక ప్రశ్న అడగదలచుకున్నాను. ఒకవైపు చంద్రబాబు నాయుడుగారు విద్యుత్ మీద అద్భుతమైన ఆలోచనలు అమలు చేస్తున్నారు.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి (శాసనసభ నియోజకవర్గం): మంత్రిగారు సమాధానమివ్వకుండానే అన్నీ చెప్తున్నారు.

శ్రీ పయ్యావుల కేశవ్: సమాధానాన్ని విపులంగా ముద్రించి ఇచ్చారు. దానిని చూశాము.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి: అందుకే మీరు అనుబంధ ప్రశ్నకు వెళ్ళిపోయారు.

MR. CHAIRMAN: He has not gone through the answer.

శ్రీ పయ్యావుల కేశవ్: మొదటి ప్రశ్న అడుగుతున్నాను సార్. ప్రతి ఇంటికి మీరు విద్యుత్‌ను ఆదా చేస్తున్నారు. ఇవాళ ఎనర్జీ సెక్టార్‌లో బాగా అనుభవమైన టీం కూడా ఉంది. Restricted accelerated power development & reforms programme క్రింద కేంద్ర ప్రభుత్వం పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి ఫండ్స్ ఇచ్చింది. ప్రతి ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర ఎంత ఎనర్జీ ఉత్పత్తి అవుతోంది, ఎంత సరఫరా అవుతోంది అనే వివరాలను మానిటర్ చేయమని పెద్ద ఎత్తున ఒక ప్రోగ్రామ్‌ను చేపట్టిన గత ప్రభుత్వం 2009 సంవత్సరంలో టెండరు పిలిచింది. 2010 సంవత్సరంలో దానిని అమలులోకి తీసుకువచ్చారు. నాకు తెలిసిన సమాచారం మేరకు 69000 మోడెమ్స్‌ను ఇంప్లిమెంట్ చేశారు. ఏ ట్రాన్స్‌ఫార్మర్ కింద ఎని యూనిట్లు కన్జూమ్ అవుతోందనేది ఆ మోడెమ్‌ల ద్వారా ఆన్‌లైన్‌లో ఇక్కడి కంప్యూటర్‌లో రావాల్సిన అవసరముంది. అయితే 90శాతం మోడెమ్స్ పనిచేయడం లేదు. ఎక్కడ విద్యుత్ చౌర్యం జరుగుతోందో మేము అరగంటలో తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఆ వ్యవస్థను పెడితే, 69,000 మోడెమ్స్‌లో 90 శాతం ఫెయిల్యూర్ అయ్యింది. ఇది నిజమా? కాదా? నిజమైతే దీనిమీద మీరు విచారణ చేయించి భవిష్యత్తులో దీనిని పునరావృతం కాకుండా సమర్థవంతంగా అమలు చేయడానికి ఏం చర్యలు తీసుకుంటారు?

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు: అధ్యక్షా, మేము అధికారంలోకి వచ్చేసరికి రాష్ట్రంలో విద్యుత్ సరఫరా, పంపిణీలో 12.05 శాతం నష్టాలున్నాయి. వాటిని బాగా తగ్గించుకోగలగాలనే ఉద్దేశంతో మేము దృష్టి పెట్టాము. ఏ గ్రామానికి 24 గంటల్లో ఎన్ని గంటలు కరెంటు ఇచ్చాము. ఎంతసేపు అంతరాయం కలిగిందనేది ఆన్‌లైన్‌లో పెట్టే పెద్ద కార్యక్రమాన్ని చేపట్టాము. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలా జరగలేదు. కేంద్రంలోని విద్యుత్ శాఖామంత్రి దేశంలోని అన్ని రాష్ట్రాలలో కూడా దీనినొక మోడల్‌గా తీసుకుని అమలుచేయాలన్నారు. మన అధికారులను కూడా ఢిల్లీకి పిలిపించుకుని మాట్లాడారు. గత ప్రభుత్వ హయాములో ఎంత విద్యుత్ వస్తుంది? ఎంత నష్టం వస్తుందనే అంచనా కొరకు ఒక సిస్టమ్‌ను పెట్టి పథకాలు, కార్యక్రమాలు అమలుచేస్తున్నా పర్యవేక్షణ లోపించడంవల్ల మొత్తం సిస్టమ్ అంతా చెడిపోయింది. మళ్ళీ మేము వచ్చిన తరువాత అన్ని పద్ధతులు పూర్తిస్థాయిలో పని చెయ్యాలనే ఉద్దేశంతో కొన్ని కార్యక్రమాలను మొదలుపెట్టాం.

ఎన్ని మోడెమ్‌లు పెట్టారు, ఎన్ని పనిచేస్తున్నాయి, ఎన్ని పనిచేయడం లేదనే వివరాలను గౌరవ సభ్యులు అడిగారు. వీలైనంత త్వరలో ఆ వివరాలను పూర్తిస్థాయిలో తెప్పించుకోవడమే గాకుండా, పనిచేయని వాటిని పనిచేసే విధంగా చేసి గౌరవ సభ్యులకు తెలియజేస్తాము. అదేవిధంగా ఈరోజు ఇప్పటికే ఈ విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో నాలుగు జిల్లాలలో 57.11 లక్షల ఎల్.ఇ.డి బల్బులను ఇవ్వడం వల్ల 349 మిలయన్ యూనిట్లు మనకు ఆదా అయ్యింది.

అదేవిధంగా రెండవ ఫేజులో ఇంకొక అయిదు జిల్లాలు తీసుకుని 72.46 లక్షల ఎల్.ఇ.డి బల్బులు సరఫరాచేస్తే ఇంకొక 426 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను కూడా మనం ఆదా చేయడానికి అవకాశముంటుంది. ఆ ఆలోచన కూడా చేస్తున్నాం. విద్యుత్ విషయంలో రాష్ట్రంలో ఎవరూ కూడా చర్చించుకోవాల్సిన అవసరంలేదు. దేశానికే ఒక రోల్ మోడల్‌గా పవర్ కార్పొరేషన్ కానీ పవర్ డిపార్టుమెంట్ ఉండాలనే ముఖ్యమంత్రిగారి ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తున్నాం. అదేవిధంగా 2015-16 సంవత్సరానికి విద్యుత్ నష్టాన్ని రెండంకెల స్థాయి నుండి ఒక అంకె స్థాయికి అంటే పదవ స్థానంలోపు తీసుకురావాలనే ఉద్దేశంతో విద్యుత్‌శాఖ పనిచేస్తోంది. తప్పనిసరిగా దానిని సాధిస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## అక్రమ కుల ధృవీకరణ పత్రాల జారీ

ప్రశ్న నెం. 8289 (39)
శ్రీమతి టి.రత్నబాయి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ & సాధికారిత మరియు గిరిజన సంక్షేమ & సాధికారిత శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గిరిజనేతరులకు చట్టవిరుద్ధమైన కుల ధృవీకరణ పత్రాలను జారీ చేస్తున్నందువల్ల వారు ఉపాధిని కోరుతూ, వాస్తవంగా గిరిజనులకు ఉద్దేశించిన అనేక సౌకర్యాలను పొందుతున్నారా?

ఆ) అయితే, అట్టి నమోదైన కేసుల సంఖ్య, వాటిపై తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ & సాధికారిత మరియు గిరిజన సంక్షేమ & సాధికారిత శాఖ మంత్రి (శ్రీ రావెల కిషోర్ బాబు) :

అ) అవునండీ.

ఆ) (13) జిల్లాలలో 262 కేసులు జిల్లాస్థాయి పరిశీలన కమిటీ (డిఎల్ఎస్సి) వద్ద, అపీలు పిటిషన్లు ప్రభుత్వం వద్ద పెండింగులో ఉన్నాయి.

1993 లోని 16వ చట్టం, దాని క్రింద చేసిన నియమావళి ప్రకారం వివాద కేసులను త్వరగా పరిష్కరించేటట్లు చూడడానికి ప్రభుత్వం సత్వర చర్యలను చేపడుతున్నది.

శ్రీమతి టి.రత్నబాయి (నామినేటెడ్): అధ్యక్షా, అక్కడ కోట్లాది రూపాయల భూమి 16/93 చట్ట ప్రకారంగా తప్పుడు ధృవీకరణ పొందిన వ్యక్తులు ఈ ఆస్తులను అనుభవిస్తున్నారు. ఒక చిన్న బడ్డీకొట్టు పెట్టుకోవాలన్నా కూడా గిరిజనులకు అవకాశంలేకుండా ఉంది. మీరు ఇన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయంటున్నారు. మనకున్న వ్యవస్థ ప్రకారం ప్రభుత్వ న్యాయవాదులు తదితరులు ఈ విషయంపై ఏం చేస్తున్నారు? దయచేసి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ రావెల కిషోర్ బాబు: గౌరవ మండల సభ్యురాలు వ్యక్తపరచినటువంటి ఆందోళన ఏదైతే ఉందో దానిని తప్పకుండా నేను సానుకూలంగా స్వీకరిస్తున్నాను. జిల్లాస్థాయిలో 69 కేసులున్నాయి. వీటిలో కృష్ణాజిల్లాలో 44, కడప జిల్లాలో 38, కర్నూలు జిల్లాలో 31 కేసులున్నాయి. అలాగే సంవత్సరం వారీగా చూస్తే 262 కేసులున్నాయి. ఈ కేసులన్నింటినీ కూడా ప్రభుత్వం అన్నిచర్యలూ తీసుకుని వెంటనే పరిష్కరించి తగిన న్యాయం చేస్తామని చెప్పి గౌరవ మండలి సభ్యురాలికి తెలియచేస్తున్నాను. నేను మంత్రినైన తరువాత నెలకు ఒకసారి పరిశీలిస్తున్నాను. నెలకు పది నుంచి పన్నెండు కేసుల చొప్పున డిస్పోజ్ చేస్తున్నాను.

ఉ.11.20

ఉత్తరాంధ్రాలో ఎక్కువగా గిరిజనేతరులు గిరిజనులుగా చలామణి అవుతున్నారని గౌరవసభ్యులు అన్నారు. వాస్తవానికి మనం డేటా చూస్తే తూర్పుగోదావరి జిల్లాలో ఎక్కువగా 69 కేసులు ఉన్నాయి. తరువాత కృష్ణా జిల్లాలో 44 కేసులు ఉన్నాయి. కడప జిల్లాలో 38 కేసులు ఉన్నాయి. ఈ విధంగా జిల్లావారీగా మరియు సంవత్సరం వారీగా ఎనలైజ్ చేశాము. అదేవిధంగా అప్పిలేట్ అథారిటీ కేసులను కూడా ఎనలైజ్ చేశాము. తప్పకుండా ఈ కేసులన్నింటినీ త్వరితగతిన వేగంగా విచారణ జరిపించి పరిష్కారం చేసి గిరిజనేతరులు తప్పుడు ధృవీకరణ పత్రాలు దాఖలు చేయకుండా ఉండే విధంగా మరియు గిరిజనుల ఆస్తులు, రాయితీలు అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకుని గిరిజనులకు సంపూర్ణ రక్షణ కల్పిస్తాము. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం మా ప్రభుత్వ లక్ష్యం.

శ్రీ పి. జె. చంద్రశేఖరరావు : (మైకు లేకుండా) ప్రస్తుతం ప్రభుత్వం వద్ద ఉన్న కేసులను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో చెప్పమనండి అధ్యక్షా.

శ్రీ రావెల కిషోర్‌బాబు : అధ్యక్షా, ఈ కేసులన్నింటినీ కూడా నెలకు 10కేసుల చొప్పున 6 నెలల్లో పరిష్కారం చేస్తాము. అయితే ఇది నిరంతర ప్రక్రియ. పాతకేసులు పరిష్కారం చేస్తుంటే కొత్త కేసులు వస్తూ ఉంటాయి. వీలైనంత వేగంగా త్వరితగతిన కేసులను పరిష్కారం చేస్తాము.

## గృహ నిర్మాణ పథకంలో అవినీతి

ప్రశ్న నెం. 8270 (40)
శ్రీమతి పి. శమంతకమణి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి గృహ నిర్మాణ, పారిశుద్ధ్యశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో, గృహనిర్మాణ పథకాలలో గతంలో అవినీతి జరిగిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి ?

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి గృహ నిర్మాణ, పారిశుద్ధ్యశాఖ మంత్రి (శ్రీమతి కిమిడి మృణాళిని):

అ) అవునండీ. గృహనిర్మాణ కార్యక్రమంలో 2004–2014 కాలంలో కొన్ని అవినీతి కార్యకలాపాలు జరిగాయన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది.

ఆ) 2004–2014 కాలంలో నిర్మించిన 41లక్షల ఇళ్ల పైన ప్రతీ ఇంటికి వెళ్లి లాంగిట్యూడ్, లాటిట్యూడ్ విధానంలో అక్కడ ఫోటోగ్రఫీ ద్వారా జియోట్యాగింగ్ అనే విధానాన్ని అమలు చేశాము. అందులో 14.40లక్షల గృహాలు జియోట్యాగింగ్ విధానంలో నమోదు కాలేదు. అసలు అవి ఎక్కడ నిర్మించబడ్డాయి, ఎవరి పేరుమీద ఉన్నాయి, నిర్మించారా లేదా అనే విషయం ఎక్కడా నిర్ధారణ జరగలేదు. ఆవిధంగా 14.40లక్షల గృహాలకు గాను జరిగిన అక్రమ వినియోగం 4,150కోట్లు. ఈ విధంగా జరిగినటువంటి అవినీతి అక్రమాల పైన గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఈ మిస్ అప్రాప్రియేషన్స్ పైన ప్రతీసారి సమావేశాలలో అధికారులతో చర్చించి దీనికి విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ కోసం

దర్యాప్తు జరుపవలసిందిగా కాబినెట్‌కు సిఫారసు చేశాము, కాబినెట్ ఆమోదించి, విచారణ జరిపించడానికి నిర్ణయించింది. దానికి గాను కావాల్సిన చర్యలు ప్రభుత్వ పరంగా తీసుకోబడుతున్నాయి.

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, అధికారుల పైనే చర్యలు తీసుకున్నారా లేదంటే అవినీతి అక్రమాల ద్వారా ధనార్జన పొందినవారి మీద కూడా చర్యలు తీసుకున్నారా అనే విషయాన్ని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : నిందితులు ఎవరైనా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

శ్రీమతి పమిడి శమంతకమణి : ఇంకా ఎటువంటి చర్యలు తీసుకోలేదు అధ్యక్షా.

శ్రీమతి కిమిడి మృణాళిని : అధ్యక్షా ఇప్పటివరకు అవినీతి నిరోధక శాఖ వారు సంబంధిత అధికారులమీద సుమారు 53 కేసులు పెట్టారు. విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసులు మొత్తం 57, డిపార్ట్‌మెంటల్ కేసులు 348, మొత్తంగా 438 కేసులు ఇప్పటికే నమోదు చేసి చర్య తీసుకుంటున్నాము. అయితే ఇప్పటికి రూ.240కోట్లు ఆర్.ఆర్ చట్టం క్రింద రికవరీ చేయడం జరిగింది. 14.40లక్షల గృహాల గురించి విచారణ జరిపించాల్సిందిగా విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు పంపించడం జరిగింది. ఈ విషయంలో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని నిర్ధారణ జరిగితే వారిపైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం వెనుకంజ వేసే ప్రసక్తి లేదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: Now tea-break for fifteen minutes.

(Then the House adjourned at 11.24 a.m.)

* * * * *

మ. 12.00

**AFTER TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 12-00 P.M.**
**(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

* * *

MR. CHAIRMAN: Now, Special Mentions.

## 3.ప్రత్యేక ప్రస్తావనలు :

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, విశ్వవిద్యాలయాలలోను, ప్రభుత్వ కళాశాలలోను, విద్యాసంస్థలలోను విద్యార్థిసంఘాల ఎన్నికలను నిషేధించారు. భారత రాజ్యంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం సంఘాలు ఏర్పాటు చేసుకుని భావస్వాతంత్ర్యాన్ని ప్రకటించే హక్కు విద్యార్థులకు ఉంది. ఈ హక్కు ప్రకారమే విద్యార్థి సంఘాలు ఏర్పడ్డాయి. ఆ విశ్వవిద్యాలయాలలోను, ప్రభుత్వ కళాశాలలోను, విద్యాసంస్థలలోను విద్యార్థి సంఘాలలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే గాక, అకడమిక్ వాతావరణాన్ని పెంపొందించి, అనేక అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడంలో ప్రముఖపాత్ర వహించాలి. ఈ కోణంలోనే ఈ విద్యార్థి సంఘాల నాయకులు పలు రాష్ట్రాలకు అధినేతలయ్యారు. కాబట్టి, ఈ విద్యార్థి సంఘాల ఎన్నికలను పునరుద్ధరించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. సుప్రీం కోర్టు కూడా ఆ దిశగా తీర్పునివ్వడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్: మీరు చెప్పదల్చుకున్నది మెన్షన్ చేసి, పేపర్ ఇస్తే చాలు. ఉపన్యాసం అవసరం లేదు.

(ప్రత్యేక ప్రస్తావన ప్రతిని గౌరవ ఛైర్మన్‌కు అందజేశారు )

శ్రీ మేకా శేషుబాబు (స్థానిక సంస్థలు, పశ్చిమ గోదావరి) : అధ్యక్షా, పత్రాలను ఇప్పటికే తమకు సమర్పించాము. ఇసుక విషయానికి సంబంధించి అసంఘటిత కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ యూనిట్ రేటు పెంచి, అదేవిధంగా ఇసుక ర్యాంప్‌లలో ఒక్క డి.డి. ని మాత్రమే తీసుకుని దాని మీదనే అనేక లారీలు, ట్రాక్టర్లు ఇసుక లోడుతో వెళ్లిపోతున్నాయి. చాలా అవినీతి జరుగుతోంది. ప్రతి ఒక్కరూ గృహాలు నిర్మించుకోవడానికి ఇసుక చాలా అవసరం. దీనిమీద ప్రత్యేకంగా దృష్టి పెట్టి, లబ్ధిదారులను ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

(ప్రత్యేక ప్రస్తావన ప్రతిని గౌరవ ఛైర్మన్‌కు అందజేశారు )

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు: అధ్యక్షా, రాజమండ్రిలో క్రైస్తవుల స్మశానానికి భూమి చాలా కొరతగా ఉంది. ఇప్పటికే రాజమండ్రిలో, కొంతమూర్‌లోను క్రైస్తవులు చనిపోతే పాతిపెట్టడానికి ఇచ్చిన భూమి పూర్తిగా వినియోగమై పోయింది. ఇప్పుడు ఎవరైనా క్రైస్తవులు రాజమండ్రిలో చనిపోతే, వారిని పాతిపెట్టడానికి సరిపడా స్థలం లేక, వారు ఎంతో దూరం వెళ్లాల్సి వస్తోంది. కాబట్టి, రాజమండ్రిలో చనిపోయిన క్రైస్తవులను పాతిపెట్టేందుకు గాను వారికి కొంత భూమిని కేటాయిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

(ప్రత్యేక ప్రస్తావన ప్రతిని గౌరవ ఛైర్మన్‌కు అందజేశారు )

శ్రీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ (శాసనసభ నియోజకవర్గం) ః అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టుకు కావాల్సిన భూమిని ఇప్పటికే సేకరించారు. 2014-భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలనేది ఒక అభ్యర్థన. ముఖ్యమంత్రి గారు కూడా సభలోనే ఉన్నారు కాబట్టి, వారి దృష్టికి తీసుకువెళ్లడానికి ఇది ఒక మంచి అవకాశం.

మిస్టర్‌ఛైర్మన్ ః దానికి సంబంధించిన పేపరును ఇవ్వండి.

శ్రీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ ః అధ్యక్షా, పేపరు రేపు సమర్పిస్తాను. ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకు రావడానికి ఇదొక మంచి అవకాశం.

MR. CHAIRMAN: No, No.. I am not going to ask him to give his reply also. I will forward the letter along with the contents of your representation.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ః నేను కేవలం ముఖ్యమంత్రి గారి దృష్టిలో పెడుతున్నాను. 2009 నుండి ఇప్పటి వరకు 25 ఎకరాల భూమిని సేకరించారు.

MR. CHAIRMAN : Pullaiah garu…

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ ః పూర్తిగా చెప్పనివ్వండి సార్, ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. వారు సమస్యను తీర్చనివ్వండి.

MR.CHAIRMAN: Subhas Chandra Bose garu… It is not proper. It is not the place. It is only to mention. I have got your paper with me. This will go to the Government. I will get the reply and send it to you.

## 4. అర్జీ సమర్పణ :

డా. బచల పుల్లయ్యః ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు కాలనీ లబ్ధిదారులు ఒక అర్జీని ఇవ్వడం జరిగింది. దానిని పిటీషన్ ద్వారా మీకు సమర్పించాము. దాదాపుగా 64 గృహాలు పూర్తిచేసి సంవత్సరం, సంవత్సరంన్నర గడుస్తోంది. ఇంతవరకు వాటిని లబ్ధిదారులకు కేటాయించలేదు. అంతేగాకుండా ఇచ్చినటువంటి నోటిఫికేషన్‌లో, లేనటువంటి రోడ్లను కూడా నిర్మాణం చేయడం జరిగింది. కేవలం కాంట్రాక్టర్ల వారి లబ్ధి కోసమే చేశారని వార్తాపత్రికలో వచ్చింది. దాని తాలూకు పిటిషన్‌ను మీ ద్వారా సమర్పిస్తున్నాను.

(పిటీషన్‌ని గౌరవ ఛైర్మన్‌కు సమర్పించారు)

MR.CHAIRMAN: I am sending this bundle to the Government.

SRI BACHALA PULLIAH : Thankyou sir.

MR.CHAIRMAN : All the papers are deemed to have been laid on the Table of the House.

**5.PAPERS LAID ON THE TABLE**:

A copy of the 45th Annual Report of the Andhra Pradesh State Agro Industries Development Corporation Limited for the Year, 2013-14 (Extended upto 01.06.2014), as required under Section 394 of the Companies Act, 2013.

Before going to take up short discussion on the Health and functioning of Government Hospitals, I request the Chief Minister to give Statement on Special Category Status.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ః ముఖ్యమంత్రి గారి స్టేట్‌మెంట్ అయిపోయిన తరువాత, దాని మీద చర్చలు జరుగుతాయా? లేదా? వేరే అంశం మీద చర్చ జరుగుతుందా?

MR.CHAIRMAN : No discussion on this. That's all.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి ప్రకటన చేసిన తరువాత మాకు అడిగే అవకాశం ఇవ్వకపోతే ఎలా?

మిస్టర్ ఛైర్మన్ ః స్టేట్‌మెంటే ఇవ్వలేదు. ఏమి అడుగుతారు?

## 6. ప్రత్యేక తరగతి హోదాపై ముఖ్యమంత్రి ప్రకటన

## ప్రత్యేక తరగతి హోదాపై ముఖ్యమంత్రి ప్రకటన

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, నేను దీనిపైన స్టేట్‌మెంట్‌కే పరిమితం కాకుండా కొద్దిగా పూర్వాపరాలు చెబుతాను. వాటి మీద క్లారిఫికేషన్లు, సూచనలు ఇవ్వండి. ప్రత్యేకహోదాకు దారి తీసిన పరిస్థితులలో ఇటీవల దాని పరిణామాల వల్ల కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడడం చాలా బాధాకరం. రాష్ట్రంలో ఉండే ప్రతిఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఆత్మహత్యలు చేసుకోవడం అనేది సమస్య పరిష్కారానికి మార్గం కాదు. మీ ప్రాణాలు చాలా విలువైనవి. మిమ్మల్ని నమ్ముకుని మీ కుటుంబాలు ఉన్నాయి. సమాజంలో కూడా పిరికితనంతో ముందుకు వెళ్లడం సరైనది కాదు. సమస్యలు ఉంటే, వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలి తప్ప, ఆత్మహత్యల వంటి అఘాయిత్యాలు చేసుకోవడం తప్పు. సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనేందుకు అందరూ ముందుకు రావాలి. ఎం.ఎల్.సి.లు గానీ, ఈ చట్ట సభలు గానీ ప్రజలకు కూడా అప్పీలు చేయాల్సి ఉంది. ఎటువంటి అఘాయిత్యాలకు పాల్పడకూడదని, మీ ద్వారా రాష్ట్రప్రజానికానికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

అందరికీ తెలిసిన విషయం, విభజన జరిగిన విధానం చాలా బాధాకరం. ఆ రోజు ముందు చూపుతో ఆలోచించి ఇబ్బందులు కలిగినపుడు రెండు ప్రాంతాల ప్రజలను, పెద్దమనుషులను సమావేశపరచి, అందరితో మాట్లాడి, అందరికీ న్యాయం చేసే విధంగా ఉంటే, ఈ రోజు ఈ సమస్య వచ్చేది కాదు. ఆరోజు చేసిన విధానం వల్ల చాలా నష్టాలు రావడం, చాలా మందికి అపోహలు కలగడం, ఇబ్బందులు కలగడం జరిగింది. విభజన జరిగిన రోజుల్లో కూడా చాలా ప్రయత్నం చేశాము, ఈ సభలో కూడా చాలా మంది పోరాడారు. వారి సమస్యల గురించి చెప్పారు. శాసనసభకు బిల్లులు వచ్చినపుడు

అక్కడ పోరాడాము. ఈ శాసనపరిషత్తులోకి వచ్చినపుడు కూడా చాలా చర్చలు జరిగాయి, మనం చేసిన చర్చలు ఎవరూ పట్టించుకోకుండా, ఏకపక్షంగా విభజన చేసే పరిస్థితికి వచ్చారు. ఆరోజు బిల్లు తీసుకువచ్చినపుడు జరిగిన పూర్వాపరాలు గుర్తుచేస్తున్నాను. ఆ బిల్లు తీసుకువచ్చిన విధానం చాలా బాధాకరం. సాధారణంగా బిల్లు కావాలంటే విమానంలో పంపవచ్చు, కానీ ప్రత్యేక రక్షణ విమానంలో ఆ బిల్లును పంపించారు. అంటే రెచ్చగొట్టడానికి ఉపయోగపడింది తప్ప, సమస్య పరిష్కారానికి ఎక్కడా దోహదం చేసినట్లు లేదు. బిల్లు వచ్చిన తరువాత, చర్చించిన తరువాత ఆరోజు అన్ని పార్టీలు కూడా దానిని వ్యతిరేకించాయి. తెలంగాణ కావాలని తెలంగాణ ప్రాంతంలో ఉండేవారు కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి చెందిన వారందరూ పార్టీలకతీతంగా మాకు అన్యాయం జరుగుతుంది, 60 సంవత్సరాల క్రితం హైదరాబాదు వచ్చాము, ఇక్కడ ఉండి అన్ని అభివృద్ధి చేశాము, మమ్మల్ని ఉన్న పళంగా వెళ్లమంటే మేము ఏం కావాలి, ఏవిధంగా దీనిని పరిష్కరిస్తారని చాలా సందర్భాల్లో అడిగినప్పుడు ఏమాత్రం పట్టించుకోకుండా విభజన చేశారు. ఢిల్లీలో కూడా కొందరు కాంగ్రెస్ పెద్దలు వెళితే, వార్ రూమ్ సృష్టించారు. సాధారణంగా ఆ సమయంలో ప్రశాంత వాతావరణం సృష్టించాలి. అందరిని కలపాలి. కలపాలంటే సమస్య కానీ, విడగొట్టాలంటే సమస్య లేదు. వార్‌రూమ్ అనే పేరు పెట్టి, అక్కడకు రమ్మని ఎప్పటికప్పుడు మీరు ఒప్పుకుంటారా? లేదా? అని ఒత్తిడికి తీసుకువచ్చే పరిస్థితిని ఆనాడు తెచ్చారు.

మ. 12.10

అప్పుడు బిల్లు వస్తూనే నేను ఎనిమిది రోజులు సిరీస్ ఆఫ్ వైట్ పేపర్స్ రిలీజ్ చేశాను. ఒక సందర్భంలో నేను ప్రజల్ని మెయిన్ స్ట్రీమ్ నుండి దూరం చేస్తున్నానేమో అని అనిపించింది. ఇటీవల దేశంలో కొన్ని తప్పులు జరిగాయి. జమ్మూ అండ్ కాశ్మీర్ ఇప్పటికీ ఇంకా ఇబ్బందుల్లోనే ఉంది. ఒకప్పుడు పంజాబ్‌లో కూడా స్వర్ణ దేవాలయంలో ఇలాంటివి జరిగినప్పుడు అక్కడి ప్రజల మనోభావాలు దెబ్బతిని దేశం చాలా కోల్పోవలసి వచ్చింది.

అదేమాదిరిగా మన రాష్ట్రంలో ఇక్కడ కూడా ఇలాంటి పనులు చేస్తే ప్రజల్లో ప్రజాస్వామ్యంపై విశ్వాసం పోతుంది. దేశం అంతా కూడా అన్యాయం చేశారనే ఉద్దేశంతో చాలా సమస్యలు వస్తాయని చెబితే ఆరోజు కాంగ్రెస్ పెద్దలు నన్ను అడిగారు. అంటే మీరు అలాంటి అఘాయిత్యాలు చేయమంటారా? అని నన్ను అడిగిన సందర్భాలున్నాయి.

హైదరాబాద్ విషయం వచ్చినప్పుడు నేను చెప్పాను. హైదరాబాద్‌లో నేనే తిరిగాను, తొమ్మిది సంవత్సరాలు అభివృద్ధి చేశాము. ఈరోజు హైదరాబాద్ నగరాన్ని చూస్తే ఇలాంటి నగరం మళ్లీ ఆంధ్ర ప్రాంతంలో అభివృద్ధి కావాలంటే ఇరవై సంవత్సరాలు పడుతుంది, ఐదు లక్షల కోట్ల రూపాయలు అవసరం పడుతుందని ఆరోజు నేను స్టేట్‌మెంట్ ఇచ్చాను. దానిపైన ఆరోజు ఉన్నటువంటి శ్రీ దిగ్విజయ్ సింగ్ గారు ఒక మాటన్నారు. ఐదు లక్షల కోట్లు కాదు, ఇంకా ఎక్కువే ఇస్తాము, హైదరాబాద్ కంటే బ్రహ్మాండమైన నగరాన్ని కడతామని ఆరోజు హామీ ఇచ్చారు. కానీ అవన్నీ బిల్లులో ఎక్కడా పొందుపరచడం గానీ ఏమీ చేయలేదు.

ఒక రకంగా చెప్పాలంటే, నేను ఆరోజు చాలా బాధతో, ఆవేదనతో చెప్పాను. మీరు విభజన చేసేటప్పుడు ఒక కుటుంబం పాటించే ధర్మాన్ని కూడా పాటించడం లేదు. ఒక కుటుంబంలో ఇద్దరు

పిల్లలున్నప్పుడు తండ్రి కూడా విభజన చేయాలనుకున్నప్పుడు తండ్రి సంపాదించిన ఆస్తికి కూడా ఒకరిద్దరు పెద్దమనుషులను పెట్టుకొని ఇద్దరు పిల్లలకు ఆమోదయోగ్యంగా పరిష్కారం చేస్తారు తప్ప, తండ్రి కూడా ఒక్క ప్రక్కనే నిర్ణయం చేయడు. అలాంటిది రెండవ ప్రక్కన మామీద కోపం ఉంటే మమ్మల్ని పిలవద్దండి, మీకు నచ్చిన లీడర్లని ఇక్కడ ఎన్జీవోస్ ఉన్నారు, అక్కడా ఎన్జీవోస్ ఉన్నారు. ఇక్కడ Joint Action Committee ఉంది, అక్కడ Joint Action Committee ఉంది. వారితో మాట్లాడి మీరు పరిష్కారం చేయమంటే, ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు.

ఆ తరువాత నేను రాష్ట్రపతి గారిని కలసి వారికి ఒక మెమోరాండం ఇచ్చాను. Article 143 క్రింద మీరైనా జోక్యం చేసుకొని, సుప్రీంకోర్టుకు రెఫర్ చేసి తద్వారా వారు అభిప్రాయాలు తీసుకోమని చెప్పాను. నేను కోరేది ఒకటే అని, రెండు ప్రాంతాలకు న్యాయం చేయండని, విభజన చేయాలనుకుంటే ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయండి, కాదు సమైక్యంగా పెట్టాలంటే తెలంగాణాను కూడా ఒప్పించండి, ఏ ఒక్క వ్యక్తికి కూడా అన్యాయం జరిగిందనే భావన రాకుండా చేయమని చాలా స్పష్టంగా రిక్వెస్ట్ చేస్తే, ఏమాత్రం పట్టించుకోలేదు.

ఆరోజు నేను సమన్యాయం చేయాలని అంటే దాన్ని కూడా చాలామంది ఎగతాళి చేశారు. ఎనిమిది రోజులు ఢిల్లీలో నేను ఆమరణ నిరాహార దీక్ష (Indefinite fast) చేశాను. బలవంతంగా నన్ను తీసుకువెళ్లి ఆసుపత్రిలో అడ్మిట్ చేశారే తప్ప, పరిష్కారం చేయాలని ప్రయత్నం చేయలేదు. మరోప్రక్క ఒక్క దగ్గరికే కాకుండా నేను అందరి దగ్గరకు తిరిగాను. దేశంలో ఉండే అన్ని రాజకీయ పార్టీల వద్దకు వెళ్లాను. మమతా బెనర్జీని కలవాలని పశ్చిమ బెంగాల్‌కు, జయలలితను, కరుణానిధిని కలవడానికి తమిళనాడుకి వెళ్లాను. మహారాష్ట్రకు వెళ్లి శివసేన అధ్యక్షుడైన థాక్రేను కలిశాను. పంజాబ్‌కి వెళ్లాను. ఢిల్లీలో దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని పార్టీలను కలిశాను. ఎంతమందిని కలవాలో అంతమందిని కలసి, ఇద్దరికీ న్యాయం చేయమని లేదంటే రాబోయే రోజుల్లో చాలా ఇబ్బందులు వస్తాయని కూడా చెప్పాను. ఆ రోజు నుంచి కొన్ని రోజుల వరకు పార్లమెంటును స్తంభింపచేశారు. అప్పుడు పార్లమెంటులో ఆఖరి రోజు జరిగిన విధానం చూసినట్లయితే – 40 నిముషాలు ఏమాత్రం చర్చలు జరగకుండా బలవంతంగా విభజన చేశారు. విభజన వల్ల అన్యాయం జరిగినప్పుడు దానికి ఏ విధంగా కాంపన్సేట్ చేస్తామనేది చెప్పాలి. ఆస్తుల పంపకానికి భౌగోళిక ప్రాతిపదికను ఎంచుకున్నారు. అంటే ఎక్కడ ఉన్నవారి ఆస్తులు అక్కడనే ఉండాలని పెట్టారు. అప్పుల విషయానికి వచ్చినపుడు మాత్రం జనాభా ప్రాతిపదికన చేశారు, అంటే మనకి అప్పులు, వాళ్లకి ఆస్తులు చెందేలా చేశారు. మనల్ని ఆర్థికంగా కూలగొట్టే పరిస్థితికి తెచ్చారు. ఆస్తులు అందరకూ రావలసినటువంటి పరిస్థితి ఉంది. అవి రాకుండా చేశారు.

విద్యుత్‌కి సంబంధించి 5 ఏళ్ల ప్రాతిపదికపైన per capita.... అంటే 5 సంవత్సరాలు కరెంటు ఏ విధంగా ఉపయోగించుకున్నారో ఎక్కడ పవర్ స్టేషన్స్ ఉన్నా, ఎక్కడ హైడల్ పవర్ స్టేషన్స్ ఉన్నా దాని ప్రకారం వారు పెట్టారు. ఉద్యోగస్తులకు ఇచ్చే పెన్షన్లు జనాభా ప్రకారం ఇచ్చారు. ఇంకొక ప్రక్క ఆదాయం మాత్రం ఏ ప్రాంతంలో వచ్చే ఆదాయం ఆ ప్రాంతంలోనే ఉండాలన్నారు. ఆరోజుకి నేను అంచనా వేసినది కాదు, నేను ఆ రోజు పిక్చర్‌లో కూడా లేను. ఆరోజు గవర్నరు గారి పాలనలో గవర్నరు గారు కూర్చోని ఆలోచించిన ప్రకారం చూస్తే సీమాంధ్ర జనాభా 59 ఉంటే 47శాతం ఆదాయం ఆంధ్రప్రదేశ్‌కు వస్తుంది. అలాగే తెలంగాణా రాష్ట్ర జనాభా 41.3 శాతం ఉంటే 53 శాతం ఆదాయం వస్తుంది. ఇలాంటి ప్రాతిపదికపైన ఆరోజు విభజన చేశారు. రాజధాని విషయానికి వస్తే ఈ రోజు ప్రపంచంలోని ఏ రాజధానినైనా చూడండి, రాజధాని నగరం ఏ రాష్ట్రంలో ఉంటే ఆ రాష్ట్రంలోనే ఆదాయం

వస్తుంది. ఎందుకంటే  ఉద్యోగాలు అక్కడనే ఉంటాయి. ఈ రోజు తెలంగాణా రాజధాని అయిన హైద్రాబాద్‌ను నేను అభివృద్ధి చేశాను. ఊరూర, వాడవాడ తొమ్మిది సంవత్సరాలు తిరిగి,  దానిని బెస్ట్ సిటీగా తయారు చేశాను. అందరికి ఉద్యోగాలు వచ్చే విధంగా ఉపయోగపడుతుందని ఆ విధంగా తయారు చేశాను. అదే విధంగా కర్ణాటకకు, బెంగుళూరు టాప్ సిటీగా ఉన్నది.  40 శాతం  ఆదాయ బెంగుళూరు నుండి  వస్తున్నది. అదే విధంగా తమిళనాడును చూస్తే చైన్నై వలన ఆదాయం వస్తుంది. హిస్టారికల్ సిటీస్ అయిన  బాంబే, ఢిల్లీ  వల్లే ఆ  రాష్ట్రాలకు  ఆదాయం వచ్చే పరిస్థితి ఉన్నది.  ఆ ఆదాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం  జరుగుతుంది.  మన రాజధాని కోసం మనం ఏమి పెట్టామో దానిని కూడా మనము చర్చించవలసినటువంటి అవసరం ఉన్నది.

ఈ రాజధాని గురించి కేంద్రప్రభుత్వం ఒక బిల్లును తీసుకువచ్చింది. ప్రజల ఒత్తిడి వలన ప్రజలు చేసే ఆందోళన వలన చిట్టచివర మేము న్యాయం చేస్తామని ఒక బిల్లును తీసుకువచ్చారు. ఇందులో రెండు భాగాలు ఉన్నాయి. ఒకటి – ఆంధ్రప్రదేశ్‌కు ఏమి చేస్తామని చెప్పడం, రెండు – తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ ఆస్తులను ఎలా సమతుల్యత చేసుకోవాలో చెప్పడం. మూడో విషయం ఏమంటే రాజ్యసభలో ఉన్నప్పుడు ఆనాటి అరుణ్‌జైట్లీ, వెంకయ్యనాయుడు గారు గట్టిగా పట్టు పట్టిన తర్వాత లోక్‌సభలో జరిగిన తతంగం చూసిన తర్వాత దేశమంతా కూడా ఒక నిరసనను తెలియజేసిన పరిస్థితులలో స్పెషల్ స్టేటస్‌ను ఎనౌన్స్ చేశారు. ఇందులో సెక్షన్ 46 (2) క్రింద చూసినప్పుడు రిసోర్స్ గ్యాప్ 2014–15 కు రూ.15300 కోట్లు లోటు ఉంటుందని అంచనా వేశారు.  ప్రస్తుతం సి.ఎ.జి. ని కూడా కన్‌ఫామ్ చేశారు.   మొత్తం  రూ. 14409కోట్లు లోటు వచ్చిందని అంచనాగా చెప్పారు. తుది నివేదికలో ఇంకా రెండు వేల కోట్లు  పెరిగే పరిస్థితి వస్తుంది.  ప్రస్తుతం భారతప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు రూ.2300 కోట్లు  డెఫిసిట్ ఇచ్చారు.  నేను నిజాలన్ని మీ ముందు పెడుతున్నాను. రాష్ట్ర భవిష్యత్తుకోసం ఏమి చేయాలనీ మీరు కూడా సూచనలు ఇస్తే ఆ సూచనలు తీసుకొని ఏ విధంగా ముందుకు పోవాలో ఆ విధంగా ముందుకు పోదాము.

స్పెషల్ డెవలప్‌మెంట్ ప్యాకేజ్ గురించి చెబుతాను. ఈ ప్యాకేజ్‌లో సెక్షన్ 46 (3) (1), 94 (2) క్రింద రాయలసీమ నార్త్ ఆంధ్రా ఈ ఏడు జిల్లాలకు ఒక స్పెషల్ ప్యాకేజీ ఇవ్వడం కోసం ముందుకు వచ్చారు.

**ఉ. 12.20**

అది కూడా ఆ రోజు చెప్పింది special development package on the lines of KBK Kora port, Bonamgiri, Kalahandi special package and also Bundelkhand special package మధ్యప్రదేశ్‌కి, ఉత్తరప్రదేశ్‌కి ఏ విధంగా ఇచ్చామో, ఆ విధంగా ఇస్తామని చెప్పారు.  అలాగే, బుందేల్ ఖండ్‌లో సుమారు 1.2కోట్ల జనాభా ఉంది.  అక్కడ 2009–10కి సంబంధించి 5 సంవత్సరముల ప్యాకేజి ద్వారా రూ.7,266కోట్లు 7 జిల్లాలకు ఇచ్చారు.  మన జనాభా సుమారు 2 కోట్ల 38 లక్షలు ఉంది. ఇప్పుడు మనం ఒక్కొక్క జిల్లాకు రూ.300కోట్లు చొప్పున 5 సంవత్సరములు ఇవ్వమని అడుగుతున్నాము.  ఆ విధంగా మనం ఒక్కొక్క జిల్లాకు సుమారు రూ.1500కోట్లు చొప్పున ఇవ్వమని కేంద్రాన్ని కోరుతున్నాము.

క్యాపిటల్ సిటీకి సంబంధించి కేంద్రం 94 (3) లో కూడా చెప్పడం జరిగింది.  ఇందులో వారు రాజ్‌భవన్‌కు, హైకోర్టుకు, గవర్నమెంటు సెక్రటేరియట్, లెజిస్లేటివ్ అసెంబ్లీ, లెజిస్లేటివ్ కౌన్సిల్ and

such other essential services infrastructure కి పెట్టారు. ఇప్పటివరకు సుమారు రూ.1500కోట్లు గవర్నమెంటు ఆఫ్ ఇండియా నుంచి మనకు వచ్చింది. అందులో విజయవాడ, గుంటూరు కోసం సుమారు రూ.1,000కోట్లు, హైదరాబాదుకు రూ.500కోట్లను ప్రత్యేకంగా ఈ సిటీ క్యాపిటల్ కోసం ఇచ్చారు. కానీ, అధ్యక్షా, మనం కోరేది మనకు హైదరాబాదు, బెంగుళూరు స్థాయి రావాలంటే కనీసం రూ.1,20,000కోట్లు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఖర్చు పెట్టాలి. ఇంత సొమ్మును ఖర్చు పెడితే తప్ప మనం అనుకున్నట్లుగా ఇంకొక సిటీని అభివృద్ధి చేయలేము. దీనికోసం ప్రతి సంవత్సరం రూ.4,000కోట్లతో కానీ, లేకపోతే, ఆ స్థాయికి వచ్చేవరకు ఆర్థిక సహాయం చేయమని కేంద్రాన్ని కోరాము. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో ఏ విధంగా ప్యాకేజి ఇచ్చారో, అటువంటి ప్యాకేజీలే ఇక్కడ ఇవ్వడం మరియు ఇన్సెంటివ్స్ ఇచ్చి, పరిశ్రమల అభివృద్ధి కోసం దోహదం చేయాలని కోరుతున్నాము. ఈరోజున మనల్ని కన్‌ఫ్యూజ్ చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. Industrial incentives అనేవి, స్పెషల్ స్టేటస్‌లో లేవు. ఆ విషయాల గురించి కూడా చెపుతాను. వీటిని ప్రత్యేకించి మనం అడిగి తెచ్చుకుంటే తప్ప, అవి వచ్చే పరిస్థితి లేదు.

అలాగే, 94(1)లో చెప్పినట్లుగా the Central Government shall take appropriate fiscal measures including tax incentives to promote industrialization and economic growth. Similarly, Section 46 (3) the Central Government shall while considering the special development package for successor State of Andhra Pradesh provide an adequate incentives in particular for Rayalaseema and North Costal regions of the State. ఈ రెండూ చెప్పారు. రెండు రాష్ట్రాలకు ఇన్సెంటివ్స్ ఇవ్వమని 94-1లో చెప్పారు. 46-3లో చాలా స్పష్టంగా రాయలసీమ, ఉత్తరాంధ్రకు స్పెషల్ ఇన్సెంటివ్స్ ఇవ్వమని చెప్పారు. అదేమాదిరిగా ఇప్పుడు గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్‌కు, తెలంగాణకు 15 శాతం additional accelerated depreciation for 5 years. Similarly, 15% capital allowance for 5 years. ఈ రెండూ కూడా మనకు ఇచ్చారు. అయితే, మనం హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లకు ఇచ్చినట్లుగా 100 % exemption of Income Tax, Central Watt and also Service Tax for ten year. 30% capital subsidy ఇవ్వమని మనం కేంద్రాన్ని రిక్వెస్టు చేస్తున్నాము. ఈరోజున విశాఖపట్టణం, చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కు సుమారు రూ.4,500కోట్లతో ఏడిబి సంస్థ ముందుకు వచ్చింది. ప్రస్తుతానికి ఆ ప్రాజెక్టు కూడా మంజూరయింది. స్పెషల్ కేటగిరీ స్టేటస్‌కు సంబంధించి నేను ప్రత్యేకంగా ఇవన్నీ పూర్తి అయ్యాక చెపుతాను.

ఇన్‌స్టిట్యూషన్సుకు సంబంధించి చూసినట్లయితే, ఆర్టికల్-13లో మనకు కొన్ని మంజూరు చేశారు. వీటిని గమనిస్తే ఇప్పటికే ఐఐటిని తిరుపతిలో పెట్టారు. దానికి ఫౌండేషన్ వేయడం జరిగింది. అడ్మిషన్లు కూడా ప్రారంభమయ్యాయి. అలాగే ఐఐఎంకు సంబంధించి విశాఖపట్టణంలో పునాది రాయి వేయడం జరిగింది. ఎన్‌ఐటి ని కూడా తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేయడం జరిగింది. మన రాజధానిలో సెంట్రల్ యూనివర్శిటీ అనంతపూర్‌కి, ట్రైబల్ యూనివర్శిటీ విజయనగరానికి, వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజధానిలో, పెట్రోల్ యూనివర్శిటీ తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడకు, ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ సంస్థను మన రాజధానిలో వచ్చేట్లుగా మంజూరు చేశారు కానీ, ఇవన్నీ ఫైనలైజ్ కావలసిన అవసరం ఉంది. అలాగే, కస్టమ్స్ ఇన్‌స్టిట్యూట్‌కు సంబంధించి అనంతపురంలో పునాదిరాయి వేశారు. ఆ పని కూడా ప్రారంభమయింది. త్వరలోనే అది కూడా పూర్తవుతుంది.

పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. కానీ, ముంపుకు గురవుతున్న 7 మండలాలను మాత్రం తెలంగాణ ప్రాంతంలో పెట్టారు. ఆరోజు ఆ 7 మండలాలు తెలంగాణాలో ఉండి ఉంటే, ఈరోజు మనకు ఆ ప్రాజెక్టు వచ్చేది కాదు. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి గోదావరి నది. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఆ ప్రాంతాలలో కరవు తీరుతుంది. దానివలన కొన్ని ఇబ్బందులు తొలగిపోతాయి. అలాగే, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మొదటి క్యాబినెట్‌లో ఈ ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చారు. ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా క్లియర్ చేసిన తరువాతనే, పార్లమెంటు సమావేశం పెట్టారు. ఒకసారి పార్లమెంటు సమావేశంలో పెడితే, జూన్ 2వ తారీఖున బైఫర్‌కేషన్ గానీ, నోటిఫైడ్ డేట్ వస్తే, అప్పటికే నోటిఫైడ్ డేట్ కూడా ఇచ్చేశారు. ఆరోజున కనుక అయ్యి ఉంటే, మళ్ళీ అసెంబ్లీలో తీర్మానం పాస్ చేయాలి. చాలా ప్రొసీజర్ ఉండేది. అది ఎప్పటికీ అయి ఉండేది కాదు. అటువంటి నిర్ణయం వల్ల పోలవరాన్ని మనం వంద శాతం సాధించుకునే అవకాశం వచ్చింది. 2010-11 సంవత్సరములకు సంబంధించి అంచనాల ప్రకారం సుమారు రూ.16,000కోట్లు ఖర్చు అవుతుందని ఇటీవల గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఒక స్టేట్‌మెంట్ కూడా ఇవ్వడం జరిగింది. ఇప్పుడు 2015 సంవత్సరంలోకి వచ్చాము. ఆ ప్రాజెక్టు పూర్తవడానికి ఇంకా 4, 5 సంవత్సరముల సమయం పడుతుంది. అంటే, మనం ఎన్ని రకాలుగా ఖర్చుపెట్టినా, సుమారు 10సంవత్సరముల వరకూ చూసుకుంటే, దగ్గర దగ్గరగా రూ.25,000కోట్ల నుంచి రూ.30,000కోట్ల వరకూ ఖర్చు అవుతుంది. ఈ విషయాలను కూడా అందరూ గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. ఇంకా కొన్ని ఇన్‌స్టిట్యూషన్లు చూస్తే, Railway zone for Andhra Pradesh. We are requesting for Visakhapatnam. మరొకటి విమానాశ్రయానికి సంబంధించి విశాఖపట్టణం, విజయవాడ, తిరుపతిలలో అంతర్జాతీయ విమానాశ్రయాలను ఏర్పాటు చేయడం. Duggirajapatnam Port development by the Central Government. Through IOC, HPCL refinery and also crockery unit. అదేమాదిరిగా Integrated steel plant at Kadapa. గతంలో బ్రాహ్మణి స్టీల్స్‌కు సంబంధించి అంతా గందరగోళం చేశారు. ఆరోజున పెట్టిందే, అక్కడ ఒక ప్లాంట్ పెడుతున్నాము. మరొక ప్రక్క విశాఖపట్టణం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, మెట్రో రైల్ విశాఖపట్టణం, క్రొత్త రాజధాని అమరావతికి కూడా పెట్టడం జరిగింది. Road connectivity between the Capital city and to other parts of the State. ఇవన్నీ కూడా పెట్టడం జరిగింది. కొన్ని ఫీజిబులిటీ నివేదికలను కూడా సర్వే చేయడం జరిగింది. మరికొన్నింటిని అధ్యయనం చేస్తున్నారు. అలాగే, కర్నూలు నుంచి నేరుగా అమరావతికి స్టేట్ రోడ్డు వేసి, దానిని అనంతపురం ద్వారా కలుపుకుంటూ బెంగుళూరుకు వెళ్ళడానికి దగ్గరదారి అయ్యే అవకాశం ఉంది. వీటన్నింటినీ అధ్యయనం చేస్తున్నాము. ఇప్పటికే విశాఖపట్టణానికి రైల్వే జోన్ ఇవ్వమని చాలాసార్లు కేంద్రాన్ని అడిగాను. దానిని కూడా ఇస్తామన్నారు కానీ, ఇంకా రావలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇవే కాకుండా ఇంకా షెడ్యూల్-10లో ఇన్‌స్టిట్యూషన్లు ఉన్నాయి. వీటిల్లో కొన్ని సమస్యలు కూడా ఉన్నాయి. రెండు రాష్ట్రాల మధ్య ఏమేమి సమస్యలు ఉన్నాయో తరువాత మీకు వివరిస్తాను. అలాగే, ఆర్ అండ్ బి కి సంబంధించి కూడా చాలా సమస్యలు ఉన్నాయి. దానిని కూడా compensate చేయవలసిన అవసరం ఉంది.

Forest de-notification కు సంబంధించి చూసినట్లయితే, మనకు రాజధాని ప్రాంతంలో భూమి లేకపోతే ఏమీ చేయలేము కాబట్టి, అక్కడ ఉండే అటవీ ప్రాంతాన్ని కూడా అవసరమైతే తీసుకునే విధంగా దానిని కూడా de-notify చేసి, ఆ భూమి కూడా ఇవ్వాలని చట్టంలో పెట్టారు. ఆ పాయింటు కూడా ఉంది.

రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలలో ఉండేది Section-8. Section-8 is with regard to common Capital. ఇంతవరకూ ప్రపంచ చరిత్రలో ఎక్కడా జరిగి ఉండదేమో గానీ, మన దేశంలో ఎక్కడా జరగలేదు. ఒక రాష్ట్రంలో ఇంకొక రాష్ట్రానికి సంబంధించిన రాజధాని ఉంది. ప్రస్తుతం మనం ఉన్న స్థలం 10 సంవత్సరముల తరువాత అయినా పూర్తిగా తెలంగాణలో అంతర్భాగం కాబట్టి, ఈరోజున మనకు హైదరాబాదును ఉమ్మడి రాజధానిగా పెట్టినప్పుడు ఇంకొక రాష్ట్రంలో రాజధాని ఉండడానికి వీలు లేదు కాబట్టి, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఇక్కడ ఉంటున్నాయి కావున, దీనిని ఉమ్మడి రాజధానిగా పెట్టారు. వీటికి గవర్నరుకు పూర్తి అధికారాలు ఇచ్చారు. In that, it was clearly stated that the Governor is vested with special responsibility for the security of Life, Liberty and Property of those who reside in common Capital area, internal security, Security of vital institutions and management and allocation of Government buildings in the common Capital area. ప్రస్తుతం మనం కూర్చున్న భవనంలో వీటి మేనేజ్‌మెంట్ గవర్నరుకు ఉంది తప్ప, తెలంగాణ ప్రభుత్వానికి లేదు. ఇవన్నీ వెరిఫై చేయడానికి శర్మ, మహంతి అనే ఇద్దరు అడ్వైజర్స్‌ను కూడా నియమించడం జరిగింది. అయితే, ఇటీవల జరిగిన పరిణామాలను కనుక మీరు చూస్తే, కొంతమంది ఆంధ్రప్రదేశ్ అధికారులను అవమానం చేసే విధంగా పోలీసు స్టేషన్లకు తీసుకువెళ్ళి, కొన్ని కొన్ని సమస్యలను సృష్టించడం, అనేక ఇబ్బందులకు గురి చేయడం జరిగింది. ప్రజాస్వామ్యంలో ఎన్నికైన ప్రభుత్వం ఇక్కడ ఉన్నప్పుడు ఇంకొక ప్రభుత్వం మన మీద ఏ రకంగా పెత్తనాలు చేస్తుంది. వారికి పెత్తనం చేసే అధికారం ఎక్కడిది? ఇక్కడ ఉండే మనమే కాకుండా, భారతదేశంలో ఉండే ప్రతి ఒక్కరూ దీనిని గురించి ఆలోచించాలి. కేంద్రం కూడా ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇంకా అనేక ప్రధానమైన అంశాలు కూడా ఉన్నాయి. నా మీద కూడా ఏదో రిపోర్టు పెడతామని, కేసులు పెడతామని, ఫోన్లు కూడా ట్యాప్ చేసే పరిస్థితి ఉంటే, ప్రజాస్వామ్యం ఎటువైపుకు వెడుతోందో ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇటువంటి సందర్భంలో ఇవన్నీ జరిగాయి. మరొక ప్రక్క సెక్షన్ 48లో చెప్పింది ఏమిటంటే, properties situated outside the erstwhile State of Andhra Pradesh shall be apportioned between the successor States on the basis of population ratio. అంటే, ఈరోజున ఢిల్లీలో ఉండే ఆస్తి గానీ, ఈరోజున ఇక్కడ ఉండే సమైక్య ఆంధ్రప్రదేశ్ ఆస్తులు, వేరే రాష్ట్రంలో ఉంటే, వాటిని జనాభా ప్రాతిపదిక పైన విభజించుకోవాలి. దానికి కూడా తెలంగాణా ప్రభుత్వం ముందుకు రావడం లేదు. దానివలన కూడా మనం ఇబ్బంది పడుతున్నాము. అదేవిధంగా ఢిల్లీలో గెస్ట్‌హౌస్‌కు వెళ్ళినా ఇబ్బందులు పడుతున్నాము, వాటిని కూడా మీరు చూస్తున్నారు. వీటిని నేను ఎన్నోసార్లు ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాను. కనీసం ఒకసారి కూర్చుని పరిష్కారం చేసుకుందామని అన్నాను.

మ. 12.30

నాలుగవది చూస్తే, షెడ్యూలు-9, సెక్షన్-53 ఇవి రెండింటికీ కాంట్రడిక్షన్ ఉంది. షెడ్యూలు-9లో పేర్కొన్న ఇన్‌స్టిట్యూషన్స్ అంటే కమర్షియల్ ఆర్గనైజేషన్స్, ఇండస్ట్రియల్ అండర్ టేకింగ్స్. ఈ రెండింటిపైన చాలా స్పష్టంగా the properties situated at headquarters are to be apportioned between the two successor States on the basis of population. In fact, the headquarters is not defined in the Act. అంటే ఈ ప్రాపర్టీలను రెండు రాష్ట్రాలూ పంచుకోవాలని చెప్పారు. కానీ, హెడ్ క్వార్టరులో ఉండే ప్రాపర్టీలను గురించి చెప్పలేదు. హెడ్ క్వార్టరు గురించి ఎప్పుడైతే చెప్పలేదో దానికి కాంట్రరీగా ఒక సెక్షన్ పెట్టుకుని, హెడ్ క్వార్టరుకు సంబంధం లేదనే పరిస్థితులొచ్చాయి. దానిపైన లిటిగేషన్ కూడా స్టార్ట్ అయ్యే పరిస్థితి వచ్చింది. ఇక్కడ మనం కోరేదేమంటే – ఇలాంటి సందర్భాలు వచ్చినప్పుడు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎంటరయ్యి ఈ సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నాము, అనేకసార్లు రిప్రజెంట్ కూడా చేశాము.

మరోవైపు చూస్తే, సెక్షన్-82. చాలా స్పష్టంగా this Section provides for determining the modalities for distributing the personal between the two successor States by the scheduled IX institutions in one year from the day appointed day. అంటే ఏమిటి అధ్యక్షా? ఈ సెక్షన్-9 క్రింద ఉన్న సంస్థల్లో పనిచేసే ఉద్యోగులందరూ ఎవరు ఎక్కడికి వెళ్లాలో ఒక సంవత్సరంలోపు డిసైడ్ చేయమని అన్నారు. ఇప్పుడు ఏపీఎస్ఇబిలో 1240 మంది ఉద్యోగులను తీసేశారు. ప్రస్తుతం వాళ్లంతా రోడ్ల మీద ఉన్నారు. ప్రతి ఒక్కళ్ల దగ్గరకి తిరుగుతున్నారు. ఢిల్లీకి వెళుతున్నారు. కోర్టుకు కూడా వెళ్లారు. కోర్టు కూడా వారికి అనుకూలంగా తీర్పు చెప్పింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా చెప్పింది. అయినా, ఇంత వరకు వాళ్లకు ఒక దారి చూపించ లేకపోయాము. ఈ విధంగా మీరు చూసినప్పుడు నేను కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాని కోరాను. ఇదంతా మీరు చేయాల్సిన పని. ఇమ్మీడియట్‌గా పాపులేషన్ బేసిస్ మీద అస్సెట్స్ అండ్ లయబిలిటీస్ డిసైడ్ చేయండి. ఉద్యోగస్తులను కూడా అదే మాదిరిగా కేటాయింపులు చేయండి. సమస్యల్ని ఎక్కడికక్కడ సార్టవుట్ చేయమని కూడా వారిని కోరాము.

ఇంకొకటి చూస్తే, సెక్షన్-50, 51 నుండి 56 వరకు చూస్తే, అందులో కూడా కాంట్రడిక్షన్స్ ఉన్నాయి. ఇక్కడ వచ్చిన కాంట్రడిక్షన్ చూస్తే, the anomaly in the A.P. Re-organization Act, 2014 is that Section 56 provides for refund of taxes on the population basis. అంటే మామూలుగా deferred taxes ఇస్తాము. గవర్నమెంట్లు ఎప్పుడూ కూడా ఇనీషియల్ స్టేజ్‌లో ట్యాక్సులు కట్టాల్సిన పని లేదు. 10 ఏళ్ల తరువాత గానీ, 15 ఏళ్ల తరువాత గానీ మళ్లా పే చేయాలి. అది కూడా పదేళ్లు ఇస్తాము. అలా ఇచ్చిన దాంట్లో చాలా స్పష్టంగా చెప్పిందేమంటే – పాపులేషన్ బేసిస్‌లో అస్సెట్స్ అండ్ లయబిలిటీస్‌ని డిసైడ్ చేయమని ఇక్కడ చెప్పారు. సెక్షన్-50, 51 లో which provides for recovery of loans, tax arrears based on the location. అంటే ఇక్కడ చెప్పింది పాపులేషన్, కేంద్రం చెప్పింది on location. ఈ రెండు కాంట్రడిక్షన్స్ వల్ల మనకు రూ.3525 కోట్లు నష్టం వచ్చే పరిస్థితి వస్తోంది. ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అన్నా తీర్చాలి. లేదా తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలన్నా చేసుకోవాల్సిన పరిస్థితి. ఈ విధంగా ఇక్కడ నష్టపోతున్నాము.

ఇంకొకపక్క చూస్తే షెడ్యూలు-10 ఇన్‌స్టిట్యూషన్స్. సెక్షన్ – 75. షెడ్యూలు-10 లో చూస్తే, హైదరాబాదులో ఉండే ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ విషయంలో ఏదైతే ఈ రోజు గొడవ అవుతోందో అవి 142 ఉన్నాయి. అందులో 120 ఇన్‌స్టిట్యూషన్స్ అన్నీ కూడా మాకే చెందుతాయని, మీరు అవసరమైతే ఒక ఎంఓయూ చేసుకోమంటే చేసుకోకుండా పోయారని అంటున్నారు. ఆ రోజున కేంద్రం చెప్పిందేమంటే – 10 సంవత్సరాలు హైదరాబాదు ఉమ్మడి రాజధాని అని అన్నారు. అలా ఎందుకు చెప్పారు? వాస్తవానికి మనం ఇన్‌స్టిట్యూషన్స్ పెట్టుకున్నా, ఇంజనీరింగ్ కాలేజీలు, ఐఐటీలు పెట్టుకున్నా అవి పూర్తి స్థాయిలో పనిచేయడానికి ఇప్పుడు స్టార్ట్ చేస్తే, ఆరేళ్లు పడుతుంది. బిల్డింగులు కంప్లీట్ చేసి, మొదటి బ్యాచ్ డిగ్రీ పట్టా అందుకోవాలంటే ఐదారేళ్లు పడుతుంది. ఇలాంటి సమయంలో పదేళ్లు టైమిచ్చారు. కానీ, ఎక్కడికక్కడ విబేధాలు వచ్చాయి, పూర్తిగా సహకరించే పరిస్థితిలో ఆ రాష్ట్రం వారు లేరు. ఇలాంటి సమస్యలన్నీ వచ్చాయి.

అధ్యక్షా, మీరు కూడా చూశారు. ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ విషయంలో హైకోర్టుకు వెళ్లారు, తరువాత సుప్రీంకోర్టుకు వెళ్లే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు రెండు రాష్ట్రాల మధ్య ఏదైతే పెద్ద సమస్య ఉందో, ఆర్టికల్-10 గానీ, సెక్షన్-20, 64 చూస్తే this Section is a residuary provision according to which the assets and the liabilities of the combined State of Andhra

Pradesh shall vest to the State of Andhra Pradesh in the first instance and shall be divided as may be agreed upon the two successor States or in default of such agreement as the Central Government may direct. అంటే అక్కడ పెట్టిన సంస్థ ఏ ప్రాంతంలో ఉంటే వాళ్లకే పోతాయి, పదేళ్లు చేసుకోమన్నారు. ఇక్కడ చెప్పింది మాత్రం this Section is a residuary provision అని ఇచ్చారు. దీని ప్రకారం అస్సెట్స్ అండ్ లయబిలిటీలు ఆంధ్రప్రదేశ్‌కు వస్తాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రెండు రాష్ట్రాలు కలుపుకుని పరిష్కారం చేసుకోవాలి. అలా చేసుకోకపోతే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డిసైడ్ చేస్తుందని ఇక్కడే పెట్టే పరిస్థితికి వచ్చారు. దీనివల్ల అన్ని విధాలుగా లిటిగేషన్ పెట్టే పరిస్థితికి వచ్చారు. సమస్యలు పరిష్కారం చేయాల్సిన వాళ్లు సమస్యల్ని పెంచే పరిస్థితికి వచ్చారు. వీళ్లు ఎంత హర్రీగా పోయారంటే – 37 డి. What is 371-D? Six Point formula / Presidential Order. 6 పాయింట్ ఫార్ములా ప్రకారం జిల్లాలో ఉండే ఉద్యోగాల్లో 15 పర్సంట్ నాన్ లోకల్ వారు నియామకం కావొచ్చు, జోనల్‌లో ఉంటే 30 పర్సంట్, రాజధానిలో ఉంటే 100 పర్సంట్. ఇప్పుడు ఇవన్నీ వచ్చిన తరువాత, శ్రీకాకుళం వాడు పోయి, ఆదిలాబాద్‌లో ఉద్యోగం చేయొచ్చు. నల్గొండలో ఉండే వాడు తిరుపతి జోన్‌కు పోయి పనిచేసే పరిస్థితి వస్తుంది. మరి ఎందుకు చేశారిది? ఆ రోజున ఈ ప్రొవిజన్ గానీ డిలీట్ చేయాలనుకుంటే, 2/3 వ వంతు రాష్ట్రాలు కాన్‌స్టిట్యూషనల్ అమెండ్‌మెంట్‌కు మద్దతు పలకాలి. దానికి సమయం లేదు కాబట్టి, ఏదో ఒకటి కొట్టేయాలి కాబట్టి, అది కూడా ఉన్నదున్నట్లుగా అలాగే పెట్టి ర్యాటిఫై చేశారు. ఇప్పుడు దాని పర్యవసానం మనం అనుభవిస్తున్నాము. ఇక్కడ హైదరాబాదులో ఉండే పిల్లలు నాలుగేళ్లు చదువుకుంటే అక్కడ (ఆంధ్రాలో) ఉద్యోగాలు లేవు. మొన్నైతే వెస్ట్ గోదావరి జిల్లాలో ఒకతను ఆయన కూతుర్ని డీఎస్సీ పరీక్షకు పంపిస్తే, రూల్స్ ప్రకారం నువ్వు చెల్లవు అని చెబితే, ఇంక మా అమ్మాయికి ఉద్యోగం రాదు, నేను చదివించాను, కష్టపడ్డాను, నా బ్రతుకు వేస్టని పెట్రోలు పోసుకుని తగలబడే ప్రయత్నం చేశారు. ఆత్మహత్యా ప్రయత్నం చేశారు. ఈ రోజున ఇలాంటి లిటిగేషన్స్ అన్నింటికీ కారణం నాటి కేంద్ర ప్రభుత్వం వారి అనాలోచిత ధోరణే.

ఇంకో పక్క మీరు చూస్తే, పార్లమెంటులో విభజన బిల్లుపైన లోక్‌సభలో గొడవ జరిగింది. లోక్ సభ నుండి రాజ్య సభకు వచ్చారు. రాజ్యసభలోకి బిల్లు వచ్చినప్పుడు, బిజెపిలో కూడా ఆ రోజున అరుణ్ జైట్లీ గారు, వెంకయ్యనాయుడు గారు గట్టిగా పట్టుబట్టారు. ఆ సమయంలో విధిలేని పరిస్థితుల్లో ఆనాటి ప్రధాన మంత్రి శ్రీ మన్మోహన్ సింగ్ గారు ఒక కన్‌సెషన్ క్రింద ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. అది కూడా మీరు చూస్తే, ఉన్నది ఉన్నట్లుగా మీకు ఆ రోజున జరిగిన సంభాషణ చదివి వినిపిస్తాను. మీకు ఒక ఐడియా వస్తుంది.

I have listened very carefully to the views expressed by the Leader of the Opposition and all the other members who have spoken, especially those from Andhra Pradesh. The Home Minister has already mentioned the specific steps our Government will take to address the concerns of all regions of the state, particularly of Seemandhra. I would like to make a few further announcements in this regards.

First, for purposes of Central assistance, Special Category Status will be extended to the Successor state of Andhra Pradesh comprising 13 district, including the four districts of Rayalaseema and the three districts of north costal Andhra for a period of five years. This will put the state's finances on a firmer footing. అంటే క్లియర్‌గా వారు చెప్పిందేమంటే, 13 జిల్లాలకు స్పెషల్ స్టేటస్ ఇస్తామని పార్లమెంటు సాక్షిగా చెప్పారు. దానిపైన మళ్లా నేను ఎక్స్‌ప్లెయిన్ చేస్తాను. రెండవదేమంటే, the Bill already stipulates that the Central Government shall take appropriate fiscal measures, including offer of tax incentives to the successor states in order to promote industrialization and economic growth in both the States. These incentives will be along the lines extended to some other States. అంటే ఆ 11 రాష్ట్రాలున్నాయి. అందులో

కొన్నింటికి ఎక్కువ ఇచ్చారు. కొన్నింటికి తక్కువ ఇచ్చారు. ఆ డీటెయిల్స్ అన్నీ కూడా ఉన్నాయి. Third, the Bill already provides for a special development package for the backward regions of the successor state of Andhra Pradesh, in particular for the districts of Rayalaseema and North Coastal Andhra Pradesh. This development package will be on the lines of the K-B-K (Koraput-Bolangir-Kalahandi) Special Plan in Odisha and the Bundelkhand special package in Madhya Pradesh and Uttar Pradesh.

Fourth, I would like to reassure Honourable Members that if any further amendments are needed to facilitate smooth and full Rehabilitation & Resettlement (R&R) for Polavaram project, they will be given effect to at the earliest. Our government will execute the Polavaram project-let there be no doubt about it.

12.40pm

"Fifth, the appointed day for the formation of the new State will be so fixed in relation to the notified date so as to enable preparatory work relating to personnel, finance and distribution of assets and liabilities to be completed satisfactorily."

అక్కడ చెప్పింది చూస్తే, ఇవన్నీ చేసిన తరువాతనే 'అపాయింటెడ్ డే' ని ప్రకటిస్తామని చెప్పి జూన్, 2 వ తేది పెట్టి లిటిగేషన్ కంటిన్యూ చేశారు తప్ప సమస్యను పరిష్కరించలేదు.

"Sixth, the resource gap that may arise in the Successor State of Andhra Pradesh in the very first year, especially during the period between the Appointed Day and the acceptance of the 14th Finance Commission recommendations by the Government of India, will be compensated in the Regular Union Budget for 2014-15.

Sir, I hope these additional announcements will demonstrate our steadfast commitment to not just the creation of Telangana but also to the continued prosperity and welfare of Seemandhra." అని చెప్పి క్లోజ్ చేశారు. దీనిపైన కూడా మనకు అవగాహన ఉండాలి. స్పెషల్ స్టేటస్ మీద క్యాబినెట్ తీర్మానం చేసి అక్కడనుండి ప్లానింగ్ కమీషన్‌కు పంపించారు. ప్లానింగ్ కమీషన్ రిజెక్ట్ చేశారు. ఇంతవరకూ పెట్టినవన్నీ NDC లో పెట్టి ఇచ్చారు, ఇప్పుడు ఇవ్వడానికి వీలులేదని తీర్మానం పంపించారు. ఇప్పుడు అక్కడ ఆగిపోయింది. ఇటీవల నేను ప్రధానమంత్రిగారిని కలిసి ఒక లెటర్ కూడా ఇచ్చాను. అందులో ఉన్నవన్నీ వారికి వివరించి చెప్పాను. రెండు రాష్ట్రాలమధ్య ఏవైతే ఇబ్బందులు ఉన్నాయో, అవన్నీ నేను చెప్పాను. బైఫర్‌కేషన్ యాక్టులో కేంద్రప్రభుత్వం పెట్టిన ప్రొవిజన్స్ మరియు స్పెషల్ స్టేటస్‌కు సంబంధించిన వివరాలను చెప్పాను. వారు కూడా నేను చెప్పిన వాటిని యాక్సెప్ట్ చేశారు. ఎందుకంటే చట్టంలో ఉన్నాయి. పార్లమెంట్‌లో ఆనాటి అపోజిషన్ పార్టీ లీడర్, ఆంధ్రప్రదేశ్ ఎం.పిలు కోట్ చేసిన విషయాలన్నీ కూడా చెప్పాను. నీతి ఆయోగ్ వైస్‌ఛైర్మన్‌ని ఒక రోడ్ మ్యాప్ తయారు చేయమని ఎన్‌ట్రస్ట్ చేస్తాను అని ఫైనల్‌గా వారు చెప్పారు. వీటన్నింటినీ ఏ విధంగా చేయాలనేదానిపై there is only one person i.e. Vice-Chairman, Niti Ayog. ప్లానింగ్ కమీషన్ లేదు కాబట్టి, అన్నీ వారే చేయాలని వారిని అపాయింట్ చేశారు. అయితే, ఇక్కడ ముందు చెప్పిన విధంగా 9th and 10th షెడ్యూల్డ్ సంస్థలకు సంబంధించి చాలా సమస్యలు ఉన్నాయి. హయ్యర్ ఎడ్యుకేషన్ కొరకు మన పిల్లలు చదువుకోవాలంటే కాలేజీలు లేని పరిస్థితి వచ్చింది. నీటి పంపకంలో కూడా మనకు ఇబ్బందులు వచ్చాయి. ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో ఇబ్బందులు వచ్చాయి. మరోపక్క హైదరాబాదు ఆదాయం కలుపుకుంటే, అక్కడ 40 శాతం ఇక్కడ 53 శాతం వస్తున్నది. ఇటీవల కాలంలో జరిగిన విభేదాలను చూసి ఒకటి రెండు సార్లు కాదు చాలాసార్లు అప్పీల్ చేశాను. తెలంగాణా ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలకు సంబంధించి రాజకీయాలు వేరే,

ప్రభుత్వాలు వేరే కానీ, ప్రజలు ఒక్కటే. రెండు ప్రాంతాల ప్రజలు మొన్నటివరకూ దాదాపు 60 సంవత్సరాలు కలిసే ఉన్నారు. మంచి కోసం విభజన కావాలని కొంతమంది కోరుకొని ఉండవచ్చు కానీ, సమస్యలు పరిష్కరించుకుని, విద్వేషాలు, విభేదాలు లేకుండా ఉంటే ఇంకా బెటర్‌గా పనిచేసుకోవచ్చు. రెండు ప్రాంతాలకు న్యాయం జరుగుతుంది కాబట్టి కలిసి కూర్చుని మాట్లాడదామని చాలాసార్లు ప్రయత్నం చేశాను.

ప్రస్తుతం వర్షాలు పడడం లేదు. ఇప్పటికీ 580 టిఎమ్‌సిల సామర్థ్యం కల అన్ని రిజర్వాయర్లు ఖాళీగా ఉన్నాయి. పోలవరం, నాగార్జున సాగర్, శ్రీశైలం, పులిచింతల, సోమశిల, కండలేరు ఏ ప్రాజెక్టు చూసినా ఎక్కడా త్రాగేందుకు కూడా నీళ్లు లేని పరిస్థితి ఉంది. తెలంగాణాకు వచ్చేసరికి జూరాలకు కెపాసిటీ తక్కువ ఉన్నప్పటికీ అక్కడకు కూడా నీళ్లు రాలేదు. ఆల్మట్టికి కూడా ఇంకా 50 టిఎమ్‌సిల కంటే ఎక్కువ నీళ్లు రావాలి. తుంగభద్రకు కూడా మరో 30 టి.ఎమ్.సిల నీళ్లు రావాలి. ఈ సంవత్సరం పై ప్రాంతాలలో వర్షాలు పడలేదు కాబట్టి, ఆ ప్రాజెక్టులకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. అక్కడ నుండి వాళ్లు మనకు వదిలిపెట్టే పరిస్థితి లేదు. బ్రిజేష్‌కుమార్ మిశ్రా ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుని బట్టి ప్రొరేటా ప్రకారం నీటిని వాడుకోవాలి. కానీ, మనకు కొంత అన్యాయం జరిగింది. కోర్టుకు వెళ్లాము. ఇక్కడ ప్రభుత్వం కూడా కోర్టుకు వెళ్లాలని అనుకుంటున్నారు. అధ్యక్షా, పైన ప్రాజెక్టులు కట్టుకున్న తరువాత మనం లేనిపోని విభేదాలు పెట్టుకుని, విద్వేషాలు తెచ్చుకుంటే మనకు లాభం రాదు, నష్టపోతాము. ఇద్దరం కలిసి పై రాష్ట్రాలతో గట్టిగా మాట్లాడి కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి మనకు న్యాయం జరిగేలా చూసుకోవాలి తప్ప ఈ విధంగా అయితే ఇంకా నష్టపోయే పరిస్థితి ఉంది. ఈ విషయాన్ని నేను చాలాసార్లు చెప్పాను. మళ్లా ఈ రోజు కూడ రిక్వెస్టు చేస్తున్నాను. రెండు రాష్ట్రాలమధ్య సమస్యలుంటే మనం పరిష్కారం చేసుకుందాము. కానీ, అది కూడా టైం అయిపోయింది. ఈ యాక్టులో చెప్పినంతవరకూ, ఒక్క సంవత్సరంలోపల రెండు రాష్ట్రాలు కూర్చుని సమస్య పరిష్కారం చేసుకోవాలి. సంవత్సరం లోపల ఇద్దరిమధ్య సమస్య పరిష్కారం రాకపోతే కేంద్రప్రభుత్వానికి అధికారం ఉంది. ఫైనల్ నోటిఫికేషన్ కేంద్రప్రభుత్వం ఇవ్వవచ్చు. కేంద్రప్రభుత్వం కూడ ఇవ్వకపోతే, రెండు రాష్ట్రాలు కోర్టుకు వెళ్లాలి. కోర్టుకు వెడితే ఏమవుతుందో అందరికీ తెలుసు. లేనిపోని వ్యాజ్యాలు, సమస్యలు, లాయర్లకు లాభం తప్ప రాష్ట్రానికి వచ్చేదేమీ లేదు. అందువల్ల మనం ఒక అండర్‌స్టాండింగ్‌కు వస్తే, కేంద్రప్రభుత్వాన్ని అడిగి ఎక్కడిక్కడ ఫైనల్ నోటిఫికేషన్ ఇప్పించుకోవడానికి వీలుంటుంది. నేను ఇంకో విషయం కూడా కోరాను. రెండు రాష్ట్రాలలో ఉన్న ఇనిస్టిట్యూషన్ల మధ్య విభజన వచ్చినప్పుడు తెలంగాణా ప్రభుత్వానికి కొన్ని అడ్వాంటేజెస్ వచ్చినా ఇక్కడ కూడా తెలుగువారే ఉన్నారు అందులో ఏమీ డిస్ప్యూట్ లేదు. కాబట్టి, మాకు జరిగిన నష్టానికి పరిహారంగా కేంద్రాన్ని సహాయం చేయమని పదే పదే విజ్ఞప్తి చేశాను. ఇప్పుడు కూడా అదే విజ్ఞప్తి చేస్తున్నాను. అలాంటప్పుడు విభేదాలు ఉండవు. కేంద్రప్రభుత్వం పెద్ద దిక్కుగా ఉండి, పెద్దరికం వహించి రెండు రాష్ట్రాల మధ్య ఐక్యత తీసుకురావలసిన బాధ్యత ఉంది. ఈ సభ ద్వారా నేను రిక్వెస్ట్ చేసేదేమంటే – తెలంగాణా ప్రభుత్వం ముందుకు రావాలి, సమస్యలు పరిష్కారం చేసుకోవాలి, ఏ సమస్యలైతే మనిద్దరి మధ్య పరిష్కారం కావో వాటిపై కేంద్ర సహకారం తీసుకుందాము. ఆ విధంగా సామరస్యంగా ముందుకు వెళ్లవలసిన అవసరం ఉంది. మన హక్కులకోసం నేను కర్ణాటక ప్రభుత్వానికి, మహారాష్ట్ర ప్రభుత్వానికి లేఖ వ్రాస్తాను. ఆ రాష్ట్రాలవాళ్లు నీటిని రిలీజ్ చేయాల్సిన అవసరం ఉంది. మనకు త్రాగేందుకు కూడా నీళ్లు లేవు. అదేమాదిరిగా, కేంద్రప్రభుత్వానికి కూడా రిక్వెస్ట్ చేసి ఈ బేసిన్‌లో చివరి రాష్ట్రాలైనటువంటి తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాల్సిందిగా రిక్వెస్ట్ చేయాలనుకుంటున్నాము. దానికి కూడా ఒక లెటర్ వ్రాస్తాము.

ఐతే, స్పెషల్ స్టేటస్ విషయమై సభ్యులందరికీ ఒక ఐడియా రావలసిన అవసరం ఉంది. స్పెషల్ స్టేటస్‌ను ప్రారంభించింది మొట్టమొదటిసారిగా 1947లో ఎన్‌డిసిలో చర్చకు వచ్చింది. ఆ తరువాత

1969లో గాడ్గిల్ ముఖర్జీ ఫార్ములాను తీసుకువచ్చారు. దాని ప్రకారం అస్సాం, జమ్ము అండ్ కాశ్మీర్, నాగాలాండ్ రాష్ట్రాలకు స్పెషల్ స్టేటస్ అనకుండా కొన్ని కన్సెషన్లు ఇచ్చారు. వాటి ప్రకారం వారికి అవసరమైన ఆ డబ్బుని ముట్టజెప్పి, మిగిలిన సొమ్ముతో ఫార్ములా ప్రకారం కొంతమేరకు కేంద్రప్రభుత్వం మిగిలిన రాష్ట్రాలకు జనాభా నిష్పత్తి ప్రకారం 60 శాతం, 10% on the basis of per capita income, 10% on the basis of tax effort, 10% on the basis of spill over outlay of major irrigation and power projects, ఒకవేళ ఏమైనా ప్రత్యేక సమస్యలున్నట్లైతే ఆ రాష్ట్రానికి పదిశాతం ఇవ్వాలని నిర్ణయించింది. మరల అదే సమయంలో ఈ చర్చ జరిగినప్పుడు General and Special category states అనేవి మొదటిసారిగా emerge చేశారు. ఆ తరువాత మొత్తం కలిసి 11 రాష్ట్రాలుగా విభజించారు. ఈ 11 రాష్ట్రాలకు స్పెషల్ క్యాటగిరీ స్టేటస్ ఇస్తున్నట్లుగా చెప్పారు. దానికి కూడా hilly-terrain, low population density strategic location along with borders with neighbouring countries, economic and infrastructure backwardness, non-viable nature of State Finances వంటి కారణాలవల్ల స్పెషల్ స్టేటస్ ఇచ్చారు. అవి – అరుణాచల ప్రదేశ్, అస్సాం, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, త్రిపుర, జమ్ము మరియు కాశ్మీర్, సిక్కిం, హిమాచల ప్రదేశ్, ఉత్తరాఖండ్. 1980 కి ఒక పాలసీ ఎవాల్వ్ అయింది. దాని ప్రకారం 30 శాతం సొమ్ము ఈ స్పెషల్ క్యాటగిరీ రాష్ట్రాలకు ఇచ్చి మిగిలిన సొమ్ముని గాడ్గిల్ ముఖర్జీ ఫార్ములా ప్రకారం డివైడ్ చేశారు.

మ. **12.50**

అంటే, 11 రాష్ట్రాలకు ఇచ్చిన నిధులు 30 శాతం ఇవ్వడం, మిగిలిన 70 శాతం నిధులకు కూడా ఒక పాలసీని పెట్టి 1971 జనాభా లెక్కలను ఆధారంగా చేసుకుని మిగిలిన నిధులను ఏవిధంగా చేయాలో ఇచ్చారు. అప్పటినుంచి వారు దీనిలో పెట్టింది ముఖ్యంగా, normal central assistance, additional central assistance for externally aided projects, special plan assistance, accelerated irrigation benefit scheme లాంటి కొన్ని components పెట్టి ఇవన్నీ ఇచ్చారు. ఇచ్చిన తర్వాత 90 శాతం కేంద్రప్రభుత్వం గ్రాంటు ఇస్తుంది, 10 శాతం రాష్ట్రప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటు ఇస్తుందని పెట్టారు. కానీ, 2001 నుంచి 2010వ సంవత్సరం వరకూ చూస్తే, ఈ రాష్ట్రాలన్నింటికీ ఇన్‌కమ్ ట్యాక్స్, సర్వీస్ ట్యాక్స్, సెంట్రల్ వ్యాట్ వీటన్నింటినీ మినహాయింపు ఇచ్చారు. 2010వ సంవత్సరంలో మొదటిసారి దీనిని disconnect చేశారు. ఏదయితే ముందు చెప్పినటువంటి కేంద్రసహాయం కొన్ని రాష్ట్రాలకే ఇచ్చి, పన్ను రాయితీలు ఇవ్వకుండా, పన్నురాయితీలు ఏ రాష్ట్రాలకు ఇచ్చారంటే, హిమాచల్‌ప్రదేశ్‌కు, జమ్మూ-కాశ్మీరుకు, ఉత్తరాఖండ్‌కు, నార్త్ ఈస్టర్న్ రాష్ట్రాలకు, ఇండస్ట్రియల్ బ్యాక్‌వర్డ్‌నెస్‌ను తీసుకుని స్పెషల్ క్యాటగిరీ స్టేటస్ కాదు, వారు పారిశ్రామికంగా వెనుకబడి ఉన్నారు, వారికిస్తామని దానికింద వారికి extend చేశారు. 2005వ సంవత్సరం నుంచి దీనిని step by step డైల్యూట్ చేసుకుంటూ వచ్చారు. కేంద్రప్రభుత్వం అంతకుముందు, ఈ రాష్ట్రాలకు మొత్తం బడ్జెట్‌లో 56 శాతం బడ్జెట్‌ను ఇచ్చి మిగిలిన బడ్జెట్‌ను మిగిలిన రాష్ట్రాలకు ఇచ్చేవారు. అటువంటిది, గ్రాడ్యుయల్‌గా ప్రతి సంవత్సరం తగ్గించుకుంటూ వచ్చారు. అందువల్ల అది 15 శాతానికి తగ్గిపోయింది.

ఈమధ్యనే 14వ ఆర్థిక సంఘం 32 నుంచి 42 శాతానికి రాష్ట్రాలకిచ్చే గ్రాంటులను పెంచడం జరిగింది. దానివల్ల అంతకుముందు 68 శాతంగా ఉన్నది 58 శాతానికి పడిపోవడం జరిగింది. ప్రస్తుతం కొన్ని పథకాలను తగ్గించడం జరిగింది. నార్మల్ ప్లాన్ అసిస్టెన్స్ గానీ, స్పెషల్ ప్లాన్ అసిస్టెన్స్ గానీ, స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ కూడా తగ్గించే పరిస్థితి వచ్చింది.

మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన 9 మంది ముఖ్యమంత్రులతో ఒక సబ్‌కమిటీని నియమించడం జరిగింది. కేంద్రప్రభుత్వం ఇచ్చే ఈ రాయితీలన్నీ ఏ విధంగా ఇవ్వాలనే విషయంలో గైడ్‌లైన్లను తయారుచేయాలని వారికి ఆదేశాలివ్వడం జరిగింది. మొత్తం మూడు సబ్‌కమిటీలను నియమించి, ఒక సబ్‌కమిటీకి కేంద్రప్రభుత్వ పథకాలను ఇచ్చారు. మరొక సబ్‌కమిటీలో నేను కన్వీనర్‌గా స్వచ్ఛభారత్‌కు నియమించారు. మరొక సబ్‌కమిటీ పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశ్ సింగ్ బాదల్ గారి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం నియమించారు. ఈ మూడు కమిటీలు త్వరలోనే నివేదికలు ఇవ్వబోతున్నాయి. ఆ నివేదికలను ఆధారంగా చేసుకుని కొన్ని చర్యలు తీసుకోవలసిన అవసరముంది.

మరొక విషయం, నేడు చాలా మంది మాట్లాడుతూ, అనేక సందర్భాలలో ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. వారి విమర్శలకు నేను ఒక్కటే సమాధానమిస్తున్నాను. మేమయితే, గత 15 నెలల్లో 17 సార్లు ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రిగారిని కలవడం, కేంద్ర మంత్రులను కలవడం, రాష్ట్రాలకు రావలసిన ప్రాజెక్టులన్నింటికీ ఏమేమి ఇవ్వాలనో వాటన్నింటినీ వారి దృష్టికి తేవడం, వాటన్నింటి గురించి ప్రయత్నాలు చేస్తూ వస్తున్నాము. రూ. 2,300 కోట్లు ఆర్థిక లోటు కోసం తెచ్చుకోగలిగాము. రూ. 350 కోట్లు రాయలసీమలోని నాలుగు జిల్లాలు, ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాల అభివృద్ధికి ప్యాకేజి క్రింద తీసుకువచ్చాము. రూ. 1500 కోట్లు రాజధాని అభివృద్ధి కోసం తీసుకువచ్చాము. అదిగాక, 15 శాతం additional depreciation, పరిశ్రమల అభివృద్ధి కోసం 15 శాతం క్యాపిటల్ అలవెన్స్‌ను తీసుకువచ్చాము. ఇవన్నీ కాకుండా, కాంగ్రెస్ హయాంలో సుమారు రూ. 13 వేల కోట్ల నుంచి రూ. 14 వేల కోట్లు, 13 వ ఆర్థిక సంఘం ద్వారా నిధులిస్తే, వారు స్థానికసంస్థలకు ఎన్నికలు కూడా పెట్టకుండా చాలా తక్కువగా ఖర్చు చేశారు. 13వ ఆర్థిక సంఘం గత సంవత్సరం వచ్చింది. అది చూసిన తర్వాత day by day అన్నింటినీ రెవ్యూ చేసి, Utilization Certificates ను పంపిస్తూ, మేము సుమారు రూ. 8,647 కోట్లు అంచనా వేస్తే, రూ. 11,814 కోట్లు arrears గా అన్నీ తెచ్చుకోగలిగాము. అంటే, అదనంగా రూ. 3 వేల కోట్లు మనం తెచ్చుకునే పరిస్థితి వచ్చింది. వీటన్నింటినీ గత సంవత్సరం నుంచి మనం తెచ్చుకుని, మనం ఇచ్చిన హామీలన్నింటినీ నిలబెట్టుకోవడం, మరొకపక్క మన ఆదాయాన్ని పెంచుకోవడం జరుగుతోంది. ఇంకొక పక్క ఆధార్‌తో అనుసంధానం చేసి ఖర్చుచేసే ప్రతి పైసాను సద్వినియోగం చేస్తున్నాము. దీనివల్ల కొంతవరకూ వెసులుబాటు వచ్చింది. అయితే, ఇంకా చేయవలసింది చాలా ఉంది.

14 వ ఆర్థిక సంఘం కూడా ఎక్కడా స్పెషల్ క్యాటగిరీ ఇవ్వవద్దని చెప్పలేదు. కానీ, వారు చెప్పింది ఏమిటంటే, ఆ రాష్ట్రప్రభుత్వాల యొక్క, ఆ రాష్ట్రాల యొక్క ఆర్థిక పరిపుష్టిని దృష్టిలో పెట్టుకుని ఆ అవార్డు ఇస్తున్నట్లుగా వారు చెప్పారు. అయితే మన రాష్ట్రం విషయంలో వారు చెప్పింది ఏమిటంటే, 2019-20వ సంవత్సరానికి కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉంటుంది. ఒరిస్సా, బీహార్, రాజస్థాన్ రాష్ట్రాలు ఒకప్పుడు మన రాష్ట్రం కంటే వెనుకబడి ఉండే రాష్ట్రాలు, ప్రస్తుతం కూడా ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాలు, అయితే ఆ రాష్ట్రాలు 2019-20వ సంవత్సరానికి surplus budget ను కలిగి ఉంటాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రమే 2019-20 వ సంవత్సరానికి కూడా లోటు బడ్జెట్‌ను కలిగి ఉంటుందని వారు చెప్పడం జరిగింది.

వెనుకబాటుతనంలో కూడా మనం నార్త్ ఈస్టర్న్ స్టేట్‌ల కంటే అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నాము. రాయలసీమ లాంటి ప్రాంతాల్లో infrastructure backwardness గానీ, మరొక పక్క human

development indicators గానీ, ఇంకొక పక్క జాతీయ విపత్తులు, తుఫానులు రావడం మొదలైనవన్నీ మన రాష్ట్రంలో ఉన్నాయి.

ఉపాధ్యాయ నియోజకవర్గం ద్వారా ఎన్నికైన సభ్యులు కూడా సభలో ఉన్నారు. వారంతా ప్రజల సహకారంతో ఇక్కడకు వచ్చారు. అక్షరాస్యత విషయానికి వస్తే, 67.6 శాతం అక్షరాస్యతతో దేశంలో 31 వ స్థానం, అంటే 35 రాష్ట్రాలున్న దేశంలో 31వ స్థానంలో మనం ఉన్నామంటే, ఏవిధంగా సమర్థించుకోవాలో నాకైతే అర్థం కాలేదు. బీహార్, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల తర్వాత మనమే ఉన్నాము. మన రాష్ట్ర అక్షరాస్యత ఆ పరిస్థితిలో ఉంది. మరొకపక్క female literacy విషయానికి వస్తే, 64.4 శాతం compared to all India average of 60%. Infant mortality, maternity mortality, weight at birth, nutrition status వీటిల్లో sub-optimum లో ఉన్నాము. మన రాష్ట్రంలో 1000 మంది పిల్లలు పుడితే వారిలో 39 మంది చనిపోతున్నారు. అదే కేరళ రాష్ట్రంలో 10 నుంచి 12 మంది పిల్లలు మాత్రమే చనిపోతున్నారు. మన రాష్ట్రంలో సరైన ఆసుపత్రులు లేవు, మానవ వనరులు కూడా సరిగా లేవు.

కేంద్రప్రభుత్వం కూడా స్పెషల్ క్యాటగిరీ ఇచ్చిన రాష్ట్రాలకు 12 పథకాలను డిస్‌కంటిన్యూ చేయడం జరిగింది. 13 పథకాలను రాష్ట్రాలకు బదిలీ చేశారు. ఆ 13 పథకాలకు గతంలో కేంద్రం నిధులు ఇచ్చేది, ప్రస్తుతం వాటిని కూడా రాష్ట్రమే భరించాలి.

నేడు మనకు చాలా ఇష్యూలున్నాయి. ఎందుకంటే, పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసుకోవాలి. అనేక సంస్థలు మన రాష్ట్రానికి రావాలి. శంకుస్థాపన చేసిన సంస్థలన్నింటినీ మనం పూర్తిచేసుకోవలసిన అవసరముంది. వాటన్నింటినీ పూర్తిచేసుకోవాలంటే మనం అనుకున్న విధంగా ఇవన్నీ వస్తే తప్ప సాధ్యం కాదు. ఆ విషయం కూడా మనమంతా గుర్తుంచుకోవలసిన అవసరముంది.

ప్రజల్లో ఒక తీవ్రమైన చర్చ కూడా జరుగుతోంది. మన రాష్ట్రానికి అన్యాయం జరిగిందనే బాధ, ఆవేదన ప్రజలందరిలో ఉన్నది. ఈమధ్యనే గుడివాడలో ఒక వ్యక్తి సూసైడ్ నోట్ వ్రాసి చనిపోయాడు. ఇది ఒక సున్నితమైన విషయం. ఆయన వ్రాసిన నోట్‌లో "మన రాష్ట్రానికి స్వాతంత్ర్యం వస్తుందా? అది మనకు సాధ్యమేనా? మనం అన్యాయమై పోయాము. సోనియమ్మ మనకు అన్యాయం చేసింది. ఈ రాజకీయాలు ఎప్పుడు మారతాయి? వీటన్నింటికీ పాలకులు సమాధానమిస్తారా?" అని ఒక సూసైడ్ నోట్ వ్రాసిపెట్టి ఆ వ్యక్తి చనిపోవడం జరిగింది. ఇది ఆ వ్యక్తి మనోభావాన్ని వ్యక్తపరుస్తోంది. స్వాతంత్ర్యం మనకు వస్తుందా అనే మాటను చూస్తుంటే, జరిగిన విధానం వల్ల మనస్తాపం చెంది, అందరినీ దృష్టిలో పెట్టుకోలేదు, న్యాయం చేయలేదు, చర్చ చేయలేదని అతని మనస్సులో ఉంది. రెండవది, ఇప్పుడైనా సాధించుకుంటామా, లేదా అని అధైర్యపడడం జరిగింది. ఒకప్పుడు హైదరాబాదులో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల నుంచి మనం పోరాడాము. 9 సంవత్సరాలలో మన రాష్ట్రాన్ని "one of the best economies" గా తయారుచేసుకున్నాము. ఇప్పుడు కూడా మనం చేసుకుంటాము. కానీ, మనకు జరిగిన అన్యాయం పైన కేంద్రం పూర్తిగా సహకరిస్తే తప్ప త్వరగా నిలదొక్కుకునే పరిస్థితి రాదు. చేయని తప్పుకు మనం punish అయ్యే పరిస్థితి వస్తుంది. మనం ఏవైతే చెప్పామో అవన్నీ చేయవలసిన అవసరముంది.

మ. 1.00

ఇంకొకపక్క కొంతమంది మరీ ఎక్కువగా మాట్లాడుతున్నారు. వాటిని వాళ్ళ విజ్ఞతకే వదిలిపెడుతున్నాను. లోక్‌సభలో వరుసగా ఒక పది, ఇరవై రోజులు మన సభ్యులు పోరాడారు.

రాజ్యసభలో మన సభ్యులు తక్కువగా ఉన్నా కూడా చౌదరి, రమేశ్‌లు చివరిదాకా పోరాడారు. లోక్‌సభలో అయితే చాలా తీవ్రంగా పోరాడారు. అలా పోరాడిన తరువాత ప్రతిరోజూ అవిశ్వాస తీర్మానం ఇచ్చారు. కానీ వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీవాళ్ళు మొదట్లో అవిశ్వాసం ఇచ్చారు. చివర్లో ఒకరోజు విత్‌డ్రా చేసుకున్నారు. అదీ లోక్‌పాల్ బిల్లు గురించి విత్‌డ్రా చేసుకున్నామన్నారు. The Notice was withdrawn by Y.S Jagan Mohan Reddy and Mekapati Raja Mohan Reddy before being brought on the Floor of the House. ఆరోజు నేను ఫోటోలు కూడా చూశాను. లోక్‌సభలో బిల్లు పెట్టినప్పుడు కొట్టుకుంటున్నారు. లోక్‌సభ సభ్యులు వేణుగోపాల్ రెడ్డిని మొత్తం కాంగ్రెస్ సభ్యులందరూ చుట్టుముట్టి కొడుతుంటే అక్కడున్న మన రాష్ట్రానికి సంబంధించిన రాజమోహన్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి చూస్తున్నారే కానీ నివారించలేదు. అంటే ఆరోజు మీరు ప్రత్యేక హోదా కావాలనే మాట కూడ అనలేకపోయారు. కనీసం చెప్పలేకపోయారు. ఏదేమైనా ఆరోజు పోరాడాం. అలా పోరాడిన తరువాత కూడా మనకు న్యాయం జరగలేదు.

ఇటీవల ఒక స్వచ్ఛంద సంస్థవాళ్ళు ఒక సమాచారం కూడా పెట్టారు. ఈ సంస్థగురించి సభ్యులందరికీ తెలిస్తే ఒక ఐడియా వస్తుంది. పి.వి.మధూకర్ అనే ఒకతను ఒక ఆర్గనైజేషన్ రివ్యూ పెట్టారు. ఇది పార్లమెంట్ రీసెర్చ్ సెంటర్. ఇది పిఆర్‌ఎస్ అని పెట్టి దాని ద్వారా మొత్తం అతను రీసెర్చ్ చేసి ఎవరికైనా ఏదైనా సమాచారం కావాలంటే ఇస్తారు. It is not an official body. It is a voluntary organization. ఏదైనా పార్లమెంటరీ సమావేశపు సమాచారం కావాలంటే వాటన్నిటినీ ఇస్తారు. ఇంక వేరేదికాదు. ఆ రీసెర్చ్ సెంటర్ వారిచ్చిన సమాచారం ప్రకారం ఇప్పుడు పన్నులు, ఇన్సెంటివ్స్ అన్నీ వస్తాయని కొంతమంది మాట్లాడుతున్నారు. ఇది వాస్తవం కాదు. అలాగే అన్నీ వస్తాయనుకుని వదిలిపెడితే ఇబ్బంది. అలాగే మనకు యాక్ట్‌లో కూడా చెప్పారు. అందుకే వదిలి పెట్టడంలేదు.

అదేవిధంగా బీహార్‌కు, ఆంధ్రప్రదేశ్ కంపేరిజన్ వచ్చినప్పుడు అరుణ్‌జైట్లీగారు మాట్లాడుతూ "బీహార్ విషయం ఆంధ్రప్రదేశ్‌కు తేవద్దండి. ఆంధ్రప్రదేశ్‌కు ఏవైతే పెట్టామో అది ఆంధ్రప్రదేశ్ హక్కు. It is right. It is in the Act. కాబట్టి వాళ్ళకు అన్నీ ఇవ్వాల్సిన అవసరముందని"అన్నారు. మనకు హక్కుంది. ఆ హక్కు చట్ట ప్రకారం చట్టంలో పెట్టారు. ఒక ప్రత్యేక హోదా మాత్రం ఆరోజు పెట్టలేకపోయారు. కానీ ప్రత్యేక హోదా పార్లమెంట్‌లో ఆనాటి ప్రధానమంత్రి కమిట్ అయ్యారు.

14వ ఆర్థిక సంఘానికి సంబంధించి కానీ, ఇతర విషయాలకు సంబంధించికానీ మనకు వేరేవాళ్ళకి పోలిక లేదు. ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగింది. ఆంధ్రప్రదేశ్ నిలదొక్కుకోవాల్సిన అవసరముంది. మనం చేయని తప్పుకు మనకు శిక్ష పడింది. కనుక ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాల ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రంపైన ఉంది. ఆర్థిక సంఘంతో మనకు పోలిక లేదు. అదేమాదిరిగా తెలంగాణాకు మనకు పోటీ కూడా కాదు. ఆ విషయం కూడా నేను చాలా స్పష్టంగా చెప్తున్నాను. తెలంగాణకు ఏదైనా ఇబ్బంది ఉంటే, ఆ ఇబ్బంది రాకుండా చూడాలి.

అలాగే కేంద్రాన్ని నేను కోరేది ఒక్కటే. మనకు జరిగిన నష్టాన్ని భర్తీచేసేవరకూ సహకరించమంటున్నాను. మళ్ళీ మేము నిలదొక్కుకుంటాం. మాకాళ్ళపైన మేము నిలబడితే, మళ్ళీ ఈ దేశ అభివృద్ధి కోసం మేము కూడా కృషిచేస్తామని చెప్పి చాలా స్పష్టంగా అభ్యర్థిస్తున్నాను. అందుకనే ఈ తీర్మానంలో మీరు చూస్తే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక రాష్ట్ర హోదా కల్పించాలని, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 సంవత్సరంలో పొందుపరిచిన అన్ని అంశాలను అమలుచేయాలని, ఫిబ్రవరి

20, 2014న అప్పటి ప్రధానమంత్రి రాజ్యసభలో ఇచ్చిన వాగ్దానాలు, రాష్ట్ర పారిశ్రామిక మరియు ఆర్థికాభివృద్ధి కొరకు పన్ను రాయితీలు, నూతన రాజధాని నిర్మాణానికి ప్రత్యేక నిధులు, ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజి, ఆర్థికలోటు భర్తీకి నిధులు విడుదల, 13వ షెడ్యూల్‌లోని విద్యాసంస్థల స్థాపన, ఇతర మౌలిక వసతుల కల్పన, చట్టంలోని సెక్షన్-8 అమలు, పోలవరం ప్రాజెక్టు సత్వర నిర్మాణంతో సహా అన్ని హామీలు అమలుచేయడం ద్వారా పొరుగు రాష్ట్రాలతో సమానంగా అభివృద్ధిచెందే విధంగా రాష్ట్రానికి సహాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ శాసన మండలి ఏకగ్రీవంగా తీర్మానిస్తోంది.

ఇది కేంద్రానికి పంపించి తద్వారా మనందరమూ కూడా సహకరించి వాటిని సాధించుకునే వరకూ, అన్నింటినీ తెచ్చుకునేవరకూ అందరూ కూడా కలిసి పనిచేయాల్సిన అవసరముంది. ప్రజలలో కూడా బాధ్యత పెంచాలనుకున్నాము.

జూన్ 2వ తారీఖును గురించి మీరు ఎందుకు ఆలోచిస్తున్నారని మొదటిసారిగా కొంతమంది డిబేట్ కూడా చేశారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని అంతకుముందు నవంబర్ 1వ తేదీన, దానికన్నా ముందు అక్టోబర్‌లోను నిర్వహించేవారు. కానీ చరిత్రను ఎవరూ మార్చలేము. మన రాష్ట్రం తెలంగాణ నుంచి విడిపోయింది జూన్ 2వ తారీఖున. అయితే ఆరోజు ఇంకొక బాధ కూడా ఉంది. ఎంత బాధంటే ఇటలీ స్వాతంత్ర్య దినోత్సవం జూన్ 2వ తారీఖు. సోనియాగాంధిగారు ఆరోజే పెట్టారు. ఎందుకు పెట్టారనేది దేవుడికే తెలియాలి. మనల్ని రెచ్చగొట్టడం తప్ప ఇంకొకటి కాదు.

జూన్ 2వ తారీఖున నవనిర్మాణ దీక్ష చేద్దామని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడం కోసం ప్రతి సంవత్సరం జ్ఞాపకం చేసుకుందామని చెప్పాను. జ్ఞాపకం చేసుకోవడమంటే వేరే రాష్ట్రానికి పోటీ కాదు. తెలంగాణతో పోటీ కాదు. తెలంగాణ రాష్ట్రంలో ఉండే ప్రజలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉండే ప్రజలు వేరువేరు కాదు. రెండు రాష్ట్రాలవాళ్ళూ పెళ్ళిళ్ళు చేసుకుంటున్నారు. ఇక్కడా, అక్కడా కలిసి ఉంటున్నారు. కలిసి ఉండాలని కోరుకుంటున్నారు. కానీ రాజకీయాలు వేరు. రాజకీయాలు రాజకీయాల కోసం ఉండాలే తప్ప ప్రజల జీవితాలతో ముడిపెట్టడం సరైనది కాదు. ప్రజలలో పౌరుషం, కసి, పట్టుదల పెరగాలనే ఉద్దేశంతోనే నవ నిర్మాణ దీక్షను పెట్టి ఎప్పటికప్పుడు జ్ఞాపకం చేస్తూ ముందుకు పోతున్నాం. అదేమాదిరిగా నేను ప్రమాణ స్వీకారం చేసిన రోజును కూడా మహా సంకల్పం అనే దానిని పెట్టాము. మనం సాధ్యం చేయాలనుకుంటే దేనినైనా సాధ్యం చేయగలుగుతాం. మీరు కూడా కలిసి రమ్మని చాలా గట్టిగా చెప్పి చేశాం.

సమస్యలు ఏవిధంగా పరిష్కారమవుతాయనే దానికి పట్టిసీమ ఒక ఉదాహరణ. ఇప్పుడు అన్ని ప్రాంతాల సభ్యులు ఇక్కడున్నారు. రాయలసీమలో నీళ్ళులేవు. 50శాతం వర్షపాతం తక్కువగా ఉంది. ఒక్కొక్క జిల్లాలో ఒక్కో విధంగా తక్కువగా వర్షపాతముంది. కర్నూలులో 46, 48శాతం తక్కువగా ఉంది. దాని తరువాత చిత్తూరు, అనంతపూర్, కడప జిల్లాలలో కూడా వర్షపాతం తక్కువగా ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో తక్కువగా ఉంటే, కొన్ని జిల్లాలో కొంత వర్షం పడింది. నెల్లూరు జిల్లాలకు వచ్చేసరికి ఇంకా సీజన్ ఉంది కాబట్టి అక్కడ వర్షాలు వచ్చే అవకాశముంది.

ఈరోజు కృష్ణాజలాల విషయంలో మనకు ఇబ్బందులొస్తున్నాయి. కానీ ఇప్పటికే 1000 టియంసిల గోదావరి నీళ్ళు సముద్రంలోకి వెళ్ళిపోయాయి. ఆ 1000 టియంసిల నుండి ఒక 100 టియంసిల నీళ్ళు మనం తెచ్చుకోగలిగితే ఈరోజు ఇన్ని ఇబ్బందులుండేవి కావు. కృష్ణా డెల్టాలో నారుమళ్ళు వేశారు. వాటికి నీళ్ళులేవు. అవి ఎండిపోయే పరిస్థితి వస్తోంది. దానిని కాపాడడానికి

అన్నివిధాల ప్రయత్నం చేస్తున్నాం. ఆరోజు కొంతమంది నన్ను విమర్శించారు. కొంతమంది ఇంకా విమర్శిస్తున్నారు. అందుకే నేను ఆరోజు పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి చేయాలనే గట్టి నిర్ణయం తీసుకున్నాను.

దానిపైన సమీక్షలు చేశాను. అప్పటికప్పుడు ముందుకు పోయాను. మార్చి 29వ తేదీన పట్టిసీమకు పునాది వేసి, ఆగస్టు 15వ తేదీన జాతికి అంకితమిచ్చాం. ఈ నెల రెండవ వారంలో పట్టిసీమ మొదటి పంపులు పనిచేస్తాయని మొన్ననే చెప్పాను. దానిమీద నాకు ఎన్నో ఇబ్బందులు వచ్చాయి. రాజకీయంగా కొన్ని విమర్శలొచ్చాయి. అయినా కూడా నేను ఎదుర్కొని ముందుకు పోయాను. ఈరోజు మీరు చూస్తే Pattiseema is becoming a reality. అది పూర్తయితే వచ్చే సంవత్సరానికి నూటికి నూరుపాళ్ళు 80టియంసిల నీళ్ళు వస్తాయి. ఈ సంవత్సరం కూడా అక్కడ్నుంచి 15, 20 టియంసిల నీళ్ళు వస్తాయి.

Right Main Canal అనేది పోలవరం కోసం కట్టే కాలువ. దానిని ఎటూ పూర్తిచేస్తాం. అది కేంద్ర ప్రభుత్వ పథకమైన పోలవరం నేషనల్ ప్రాజెక్టులో ఉంది. భూసేకరణ చేయకుండా కొంతమంది కోర్టుకుపోతే తొమ్మిది సంవత్సరాలను 1800 ఎకరాలను అలాగే వదిలేశారు. నేను కోర్టుకెళ్ళి, మళ్ళా అఫిడవిట్ ఫైల్ చేసి, పర్స్యూ చేసి కేసు తెప్పించి మొత్తం క్లియర్ చేయడానికి అక్కడున్న శాసనసభ్యుల్ని ఇన్‌వాల్వ్ చేసి ఆ రైతుల్ని రమ్మన్నాను. వాళ్ళకి గట్టిగా చెప్తే వాళ్ళు ఒప్పుకున్నారు. అదికూడా పామాయిల్ ఉండే తోటల్ని ఇవ్వడానికి ఒప్పుకున్నారు. దానికి కూడా కొంతమంది నన్ను ఇబ్బందులకు గురిచేశారు. ప్రతీ చోటా రాజకీయముంది. ఎందుకంటే రాజకీయం లేనిదే ఏమీ ఉండదు. రాజకీయాలు చేసి ఇష్టానుసారంగా ఆటంకాలు కలిగించాలనుకుంటే నేను చాలా determined గా పోతే ఈరోజు 170 కి.మీ అక్కడున్న భూమి తీసుకున్న తరువాత, అక్కడ తవ్వడానికి మొత్తం 500 ప్రొక్లెయిన్లను, 1200 టిప్పర్లను పెట్టాము. జిల్లా కలెక్టర్లకు, నీటిపారుదలశాఖకు బాధ్యత ఇచ్చాం. కాలువలన్నీ తీశాం. తాత్కాలికంగా నీళ్ళు రావడానికి కొన్ని కొన్ని బైపాసులు కూడా తీసుకున్నాము.

మ. 01.10

తాడిపూడి లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్‌కు ఇప్పటికే దాదాపు 700 క్యూసెక్కుల నీటిని విడుదల చేశాము. ఇప్పటికే అక్కడి కాలువలన్నీ నిండాయి. రెండవది పోలవరం నుండి కృష్ణాడెల్టా వరకు చాలా కాలువలు ఉన్నాయి. అక్కడ ఎర్రకాలువ, బుడమేరు, తమ్మిలేరు,రామిలేరు,కొవ్వాడ కాలువలు ఉన్నాయి. ఆ నీళ్లు ఈ కాలువలకు మళ్లించే పరిస్థితి ఉంది. అన్నీ కలిపి మొత్తం 30 టిఎంసీల నీళ్లు తెచ్చుకోగలిగితే వచ్చే సంవత్సరానికి మినిమం 100 నుండి 120 టిఎంసీల నీళ్లు తెచ్చుకోగలం. అదృష్టం కలిసివచ్చి, భగవంతుడు దీవిస్తే ఆ నీళ్లన్నీ రాయలసీమకు మళ్లించగలిగితే రాయలసీమలో కరవు అనే మాట లేకుండా చేసే అవకాశం మనకు ఉంది.

(అధికార పక్ష సభ్యులు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.)

ఈ నీళ్లు కృష్ణాడెల్టాకు వస్తే కృష్ణానది నీటిని విడుదల చేయకుండా శ్రీశైలంలో నిల్వ చేసుకుంటే అక్కడి నుండి వాటిని హంద్రీనీవా ద్వారా అనంతపూర్, గాలేరు–నగరీ ద్వారా కర్నూల్, అక్కడి నుండి నేరుగా గండికోట, గండికోట నుండి నేరుగా తిరుపతికి వచ్చే అవకాశం ఉంది. అక్కడి ప్రాజెక్టులను

కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయిస్తున్నాను. నేను అక్కడే పడుకుంటున్నాను. నేను అధికారులకు ఒకటే చెప్పాను. నేను ఇక్కడే ఉంటున్నాను అంటే మీరు అర్థం చేసుకోండి, మీరు అప్రమత్తంగా ఉండకపోతే ఊరుకోను, అనుకున్న సమయానికి పనులు పూర్తికావాలి, మీకు ఏదైనా సమస్య ఉంటే నేనే వెంటనే పరిష్కరిస్తాను అని అధికారులకు తెలియజేశాను. టైమ్‌బౌండ్ ప్రోగ్రాం పెట్టాము. మదనపల్లికి పదిరోజులలో త్రాగేందుకు నీటిని ఇచ్చాము. ఈరోజు ఇవన్నీ సవ్యంగా జరిగితే డిశంబరు నాటికి పుంగనూరు వరకు నీటిని తీసుకుపోయే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటున్నది అని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.)

ఈ సంవత్సరం గండికోటకు నీళ్లు తీసుకువస్తాము, ఒక టన్నెల్ పూర్తయ్యింది, వచ్చే సంవత్సరానికి మరో టన్నెల్ పూర్తవుతుంది. వచ్చే సంవత్సరం బాలాజీ రిజర్వాయరు కూడా పూర్తిచేసి హిల్ దగ్గర ఉన్న టన్నెల్స్ అన్నీ పూర్తి చేసి, దాదాపు ఒక ఏడాదిన్నర కాలంలో తిరుపతికి నీళ్లు తీసుకువెళతాము. రాయలసీమలోని నాలుగు జిల్లాలలో ఉన్న చెరువులు నింపగలిగితే రాయలసీమలో కరవు అనే మాట వినపడదు. ఒక ఫోకస్డ్ అప్రోచ్‌తో అదే ప్రయత్నం చేస్తున్నాము. మనం ఎక్కడైతే దృష్టిపెడతామో అక్కడ ఫలితాలు వస్తాయి. ఈ 15 మాసాల కాలంలో కేవలం ఒక్క ఇరిగేషన్‌కు రూ.8,600 కోట్లను కేటాయించాము.

(అధికార పక్ష సభ్యులు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.)

ఒక ఛాలెంజ్‌గా తీసుకున్నాము. ఈ సంవత్సరం కేటాయించిన బడ్జెట్ అయిపోయింది. అయినప్పటికీ వెనుకాడవద్దు, ఏదోవిధంగా అప్పుచేసి పూర్తి చేద్దాం అని అధికారులకు తెలియజేశాను. నేను ప్రాధాన్యతా క్రమంలో పనిచేస్తున్నాను. కృష్ణాడెల్టా రైట్‌మెయిన్ కెనాల్ నుండి వంశధార, శ్రీకాకుళం, తోటపల్లి, విజయనగరం, లెఫ్ట్‌మెయిన్ కెనాల్ నుండి పోలవరానికి అనుసంధానం చేస్తే తూర్పుగోదావరి, విశాఖపట్నం వరకు నీళ్లు వెడతాయి. మరోప్రక్క వెలిగొండ ప్రాజెక్టు పూర్తిచేస్తే ప్రకాశం జిల్లాలోని కరవు ప్రాంతాలకు నీళ్లు వస్తాయి. హంద్రీనీవా పూర్తి చేస్తే కర్నూల్, అనంతపూర్, చిత్తూరుకు నీళ్లు వస్తాయి. మరోప్రక్క గాలేరు-నగరి పూర్తిచేస్తే కర్నూల్, కడప, చిత్తూరుకు నీళ్లు వస్తాయి. అవసరమైతే మరో లిఫ్ట్‌పెట్టి ఇంకా ఎక్కువ నీళ్లు తీసుకువచ్చి, సోమశిల, కండలేరుకు కూడా నీళ్లు తీసుకురాగలిగితే చాలావరకు మనకు వెసులుబాటు వస్తుంది. నిధులు ముఖ్యం కాదు, నీళ్లు లేనప్పుడు అభివృద్ధి ఉండదు, నీళ్లు లేకపోతే అనేక సమస్యలు వస్తాయి. కాబట్టి ప్రాధాన్యతా క్రమంలో చేయాల్సిన పనులు చాలా ఉన్నాయి. వీటన్నింటినీ పూర్తి చేసి మనం ముందుకు పోవాలంటే అందరం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. కొంతమంది నన్ను విమర్శిస్తున్నారు కాని, నేను ఎక్కడా రాజీపడే పరిస్థితి ఉండదు. నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను, ప్రజలకు ఒక సేవకుడిగా ఉంటాను, రాష్ట్రానికి ఒక రక్షణ కవచంగా ఉంటానని ప్రతీ ఒక్కరికి హామీ ఇస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.)

నేను ఇచ్చిన హామీలను కూడా ఎప్పటికప్పుడు అమలు చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నాను. కొన్ని అమలు జరిగాయి, ఇంకా కొన్ని అమలు కావాల్సి ఉంది. నేను భయపడతానని కొంతమంది కావాలని విమర్శిస్తున్నారు. నేనెందుకు భయపడతాను? ప్రధానమంత్రిగారు ఉన్నారు.

మనం ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ప్రధానమంత్రి మరియు కేంద్రప్రభుత్వం యొక్క సహకారం తీసుకోకపోతే మనం ముందుకు పోలేము. అదే విధంగా ఎన్నో పనులు ఉన్నాయి. ఇన్‌స్టిట్యూషన్స్ రావాలి, పోలవరం పూర్తికావాలి. మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలి. ఇవన్నీ సాధించుకోవాలంటే ఎప్పటికప్పుడు కేంద్రప్రభుత్వంతో సహకరించి మనం చేసుకోవాల్సిన అవసరం ఉంది. మనకు కేంద్రం నుండి రావాల్సినవి ఉన్నాయి, అవి మన హక్కులలో భాగం. రాష్ట్రవిభజన మనం కోరుకుంటే వచ్చింది కాదు. మరోప్రక్క అసెంబ్లీలో మా మంత్రులు ఎప్పుడు రాజీనామా చేస్తారని డిమాండ్ చేస్తున్నారు. మంత్రులు రాజీనామా చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది అంటే రాజీనామా చేయడం ఒక్క నిమిషం పని. కానీ అది పరిష్కారం కాదు. మనం ఏ విధంగా సమస్యలు పరిష్కారం చేసుకోవాలో చూడాలి. గతంలో కూడా అటల్‌బీహారీ వాజ్‌పేయ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు కేంద్రంతో పూర్తిగా సహకరించి రాష్ట్రప్రయోజనాల కోసం అనునిత్యం పనిచేశాము. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఎన్నికల ముందు బిజెపితో పొత్తు పెట్టుకున్నాము. భవిష్యత్తులో మన రాష్ట్రానికి కేంద్రప్రభుత్వ సహకారం ఉండాలి, రెండు పార్టీలు కలిసి ఇబ్బందుల్లో ఉండే రాష్ట్రాన్ని మనం అన్ని విధాలా బయట పడేయాలని కలిసి పనిచేశాము. కలిసి పోటీ చేశాము. ప్రధానమంత్రిగారు చెప్పారు, మేము కూడా చెప్పాము, ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా చెప్పాము. బిజెపి మంత్రులు ఇక్కడున్నారు, మా మంత్రులు అక్కడ ఉన్నారు, కానీ మా పార్టీ పరంగా కానీ, వారు కానీ అన్ని విధాలా ఇది సాధించుకునేవరకు ప్రయత్నం చేస్తాము. గౌరవ సభ్యులు వెంకయ్యనాయుడు, నిర్మలా సీతారామన్ గార్లు కూడా తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ప్రయత్నాలు చాలకపోయి ఉండవచ్చు. ఇంకా పూర్తిగా మనకు పనులు పూర్తి కాకపోవచ్చు కానీ, ప్రయత్నాలు మాత్రం చేశారు. అందుకని అధ్యక్షా, నేను కొత్త రాష్ట్ర భవిష్యత్తు కోసం ఏం చేస్తే బాగుంటుందో సూచనలు ఇవ్వమని మీ అందరినీ కోరుతున్నాను. అదే మాదిరిగా నామీద ప్రజలు బాధ్యత పెట్టారు. ఆరోజు ఎన్నికల ముందు చాలా ఒత్తిడులు వచ్చాయి. కానీ ప్రజలు కేంద్రంలో నరేంద్రమోడీ గారి నాయకత్వంలో దేశం ఏవిధంగా బాగుపడుతుందని భావించారో, అదేవిధంగా నూతన రాష్ట్రం బాగుపడాలంటే అనుభవం ఉన్న నారా చంద్రబాబు నాయుడు తప్ప వేరే వాళ్లు చేయలేరు అనే ఉద్దేశంతో, ప్రగాఢమైన నమ్మకంతో నన్ను గెలిపించారు.

(అధికార పక్ష సభ్యులు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.)

అయితే ప్రధానమంత్రిగారికి, రాజ్‌నాథ్‌సింగ్ గారికి నేను ఒకటే మాట చెప్పాను. పోలవరం ప్రాజెక్టులో ముంపుకు గురయ్యే మండలాలను ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వకపోతే మాకు చాలా ఇబ్బందులు వస్తాయి, చరిత్రలో ఇది జరుగదు, మీరు ఏం చేస్తారో నాకు తెలియదు, మీరు మాత్రం ఆ మండలాలను ఆంధ్రాకు కేటాయించాలి, లేదంటే నేను ప్రమాణస్వీకారం చేయను, చేస్తే నేను అపహాస్యం అవుతాను అని చెప్పాను. వాళ్లు ఎంతో కష్టపడి, నేరుగా కేబినెట్‌లో పాస్ చేసి, కేబినెట్ మంత్రులలో వెంకయ్యనాయుడు, రాజ్‌నాథ్‌సింగ్ గారిని రాష్ట్రపతి వద్దకు పంపించి ఆయన ఒప్పుకున్న తరువాత ఆర్డినెన్స్ పంపించి, అనుమతి వచ్చిన తరువాత మరలా సమావేశం పెట్టుకుని పార్లమెంటు సమావేశాలలో పెట్టారు. ఇవన్నీ జరిగిన తరువాత ఆ మండలాలను మనకు కేటాయించారు. ఈరోజున కరవు రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేస్తామని ధైర్యంగా చెప్పగలుగుతున్నాను. కేంద్రంలో జాతీయ హోదాతో మనకు ఒక ప్రాజెక్టును ఇచ్చారు. దానివలన మనం చేయగలుగుతామని చెప్పగలుగుతున్నాను. కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేద్దామని, కలిసి పనిచేద్దామని మరోమారు అందర్నీ కోరుతున్నాను. రాష్ట్రాన్ని మరలా పునర్నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఉంది. అన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇందులో ఏ మాత్రం రాజీపడే పని లేదు. మనకు అనేక ఇబ్బందులు ఉన్నాయి. మనం ఇక్కడ హైదరాబాదులో ఉన్నాము, ఇక్కడ ఆఫీసులు ఉన్నాయి, కానీ మళ్లీ

అమరావతి, విజయవాడకు పోవాలి. రెండు చోట్ల పనిచేయాలి. మొన్న విజయవాడలో క్యాబినెట్ సమావేశం నిర్వహిస్తే కార్యదర్శులందరూ అక్కడికి వచ్చారు. ఇక్కడ ఇల్లు, ఆఫీసు ఉండాలి. అక్కడ ఇల్లు, పని చేయడానికి ఆఫీసు ఉండాలి. మరలా ట్రాన్స్‌పోర్టేషన్. ఒకవేళ అక్కడికే వెళ్లిపోదామంటే స్థలం లేదు. పోనీ ఇక్కడే ఉందామా అంటే ఎప్పటికీ ప్రజలలోకి పోయే అవకాశం రాదు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా సరే అదనంగా effort పెట్టి, సమయం వెచ్చించినా, నిధులు ఖర్చుపెట్టైనా సరే మనం కూడా కసిగా, పట్టుదలతో అక్కడినుండే పనిచేయాలనే ఉద్దేశంతో వారానికి ఐదు నుండి ఆరు రోజులు అక్కడి నుండే పనిచేస్తున్నాను. దానివలన కొంత పాజిటివ్‌గా పనులు జరుగుతున్నాయి. అదే విధంగా ఇన్ని ఇబ్బందులు ఉన్నా కష్టపడి పనిచేయడం వలన ఫస్ట్ క్వార్టర్ జిఎస్‌డిపి ఎస్టిమేట్ చేశాము.

మ.1.20

కేంద్రం మామూలుగా ప్రతి మూడునెలలకు ఒక సారి ప్రకటిస్తుంది. రాష్ట్రప్రభుత్వాలు ఎప్పుడూ చేయవు. సంవత్సరం గడిచిన తరువాత ఒకసారి మాత్రమే రాష్ట్రం ప్రకటిస్తుంది. నేను అలా కాకుండా ఒక సమావేశాన్ని నిర్వహించి కలెక్టర్లు మరియు అధికారులందరినీ ట్రైన్ చేసి మేము అంచనా వేశాం. భారత ప్రభుత్వం కూడా దానికి రఫ్‌గా ఒప్పుకోవడం జరిగింది. 9.72 శాతం జి.ఎస్.డి.పి పెరుగుదల మన రాష్ట్రానికి వచ్చింది. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది డబుల్ డిజిట్ అనుకున్నాము. ఇంక కొద్దిగా పెరిగితే చాలు, అది కూడా ఫస్ట్ క్వార్టర్ కాబట్టి కొంత తక్కువ వస్తుంది. తరువాతి క్వార్టర్ నుంచి ఇంకా పెరుగుతుంది, వ్యవసాయ రంగం పెరుగుదల ఇంకా రాలేదు కాబట్టి దానిని ఇంకా లెక్కించలేదు. ఖరీఫ్ పంట రావాలంటే ఈ క్వార్టర్ అయితే గానీ రాదు. డబుల్ డిజిట్ అనే ఒక ఫోకస్ పెట్టుకుని అధికార యంత్రాగాన్ని అప్రమత్తం చేసి, ఎక్కడికక్కడ స్పెసిఫిక్ ఇండికేటర్స్ పెట్టుకుని ముందుకు వెళుతున్నాము. ఆదాయ వనరులను కూడా మొబిలైజ్ చేసుకుంటున్నాము. ఒకపక్క బెరైటీలు, ఎర్రచందనం, ఇంకోపక్క ఇసుక విషయంలో స్ట్రీమ్‌లైన్ చేశాము. కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. దాని గురించి మళ్లీ ఆలోచిస్తున్నాము. వినియోగదారుడికి న్యాయం జరిగేవరకు ఎక్కడా కూడా చిన్న అవకతవకలు లేకుండా పకడ్బందీగా ఏమి చేయాలనే విషయాన్ని గురించి ఆలోచిస్తున్నాము. ఇవన్నీ చేసి వనరులను పెంచుకుంటున్నాము. ఖర్చుపెట్టిన ప్రతిఒక్క పైసా సద్వినియోగం చేస్తున్నాము. పెన్షన్లు ఇచ్చేముందు మా గ్రామాధికారి, అక్కడ ఉండే సర్పంచి అందరూ కలిసి ఇంటికి వెళ్లి ఆయన వేలిముద్రను బయోమెట్రిక్ ద్వారా తీసుకుని, అంటే ఐరిస్ టెక్నాలజీతో అది ట్యాలీ అయిన తరువాత మాత్రమే వారికి డబ్బులు చెల్లిస్తున్నాం. ఇంకొకపక్క ఈ-పాస్ పెట్టి ఇంట్లో ఒక సభ్యుడు వెళితే, వారి కుటుంబ సభ్యులు ఒకొక్కరికి 5 కేజీల బియ్యం చొప్పున అందరికీ ఇచ్చే పరిస్థితి వస్తుంది. దీని వలన మోసం చాలా వరకు తగ్గుతుంది. రెండు ప్రక్కల కంట్రోల్ అయ్యే పరిస్థితి వస్తుంది. మనకు ఎన్ని వచ్చినా కేంద్ర సహకారం అవసరం. మనం మన కాళ్లపైన నిలబడే వరకు కేంద్రం సహకరించవలసిన అవసరం ఉంది. మనం మనకాళ్లమీద నిలబడితే కేంద్రానికి కూడా చాలా ఉపయోగపడుతుంది. రాష్ట్రానికైనా, కేంద్రానికైనా ప్రజలే పన్నులు చెల్లిస్తున్నారు. కేంద్రం, రాష్ట్రం అన్నీకూడా ప్రజల యొక్క పన్నులతో పైకి వస్తున్నాయి, ఆ డబ్బును ప్రజలకోసమే ఖర్చుపెడుతున్నాము కాబట్టి, దేశ అభివృద్ధికి కూడా మనం సహకరించే పరిస్థితి వస్తుంది. అది జరగాలంటే మనకు ఇనీషియల్‌గా చేయూత నివ్వాలి. అది జరిగితే ఈ దేశాభివృద్ధిలో మనందరం భాగస్వాములవుతాము. కాబట్టి, దయచేసి అందరూ సహకరించండి. ఈ సమస్యలు పరిష్కారమయ్యేవరకు అందరం కూడా ప్రయత్నం చేసి సాధించుకుందామని చెప్పి తెలియజేసుకుంటూ, మరొకసారి రాష్ట్రంలో ఉండే ప్రతిఒక్కరికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఏదైనా సరే నాకు ఒకొక్క సారి బాధ కలుగుతుంది, విభజన జరిగినప్పుడు కూడా ఎవరూ ఆత్మహత్య చేసుకోలేదు.

అప్పుడు ధైర్యంగా ఎదుర్కొన్నారు. ఇప్పుడు అధైర్యపడుతున్నారు. మాకు ఇది రాకుండా పోతే అన్యాయమైపోతాం, లేకుంటే ఉద్యోగాలు రావని అధైర్య పడే పరిస్థితి వస్తుంది, అధైర్యపడకండి, ధైర్యంగా ఉందాం, అన్ని విధాల ప్రయత్నం చేసి, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేవరకు నిద్రపోకుండా పనిచేస్తామని తెలియచేస్తూ, అందుకందరూ సహకరించవలసిందిగా మరొకసారి కోరుకుంటూ ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా మీరందరూ కూడా ఆమోదించవలసిందిగా మరొకసారి అందరినీ కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికార పార్టీ సభ్యులు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.)

MR. CHAIRMAN: The Chief Minister has given detailed statement.

డా. బచల పుల్లయ్య: అధ్యక్షా, పట్టిసీమ ప్రాజెక్టు మీద అనేక రకాలుగా దుష్ప్రచారం జరుగుతుంది. ఒక అవగాహన సదస్సును ఏర్పాటు చేసి ప్రజలలో అవగాహన కల్పించవలసిందిగా మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ దేశంలో ప్రతిఒక్క సమస్యను గానీ, మంచిపనిని గానీ అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తూనే ఉంటారు. ఉదాహరణకు రాజధాని విషయానికి వస్తే, మన దగ్గర నిధులు లేవు. కేంద్రప్రభుత్వం ఆరోజు బిల్లులో ప్రవేశపెట్టినట్లుగా భవనాల నిర్మాణానికి నిధులు ఇస్తామన్నారు. నేను ఎన్నోసార్లు ఈ సభలోను, అలాగే బయట కూడా చెప్పాను. రాజధాని అంటే నాలుగైదు పరిపాలనా విభాగాలు నిర్మించుకోవడం కాదు, అలా చేస్తే ఒక చిన్న పట్టణంగా ఉండిపోతుంది. హైదరాబాదులో హైదరాబాదు-సికింద్రాబాదు జంట నగరాలు ఉన్నాయి. దానిపక్కనే సైబరాబాద్‌ను అభివృద్ధి చేశాం. అన్ని ఐటి కంపెనీలు వచ్చాయి. దానితరువాత శంషాబాదు విమానాశ్రయం వచ్చింది. రహదారులను వెడల్పు చేశాము. బ్రహ్మాండంగా అభివృద్ధి చెందడంతో ఎకనామిక్ డెవలప్‌మెంట్ వచ్చింది. దీనికి ప్రక్కనే ఆసుపత్రులు, హోటల్స్, షాపింగ్‌మాల్స్ మరియు విద్యాసంస్థలన్నీ వచ్చాయి. లక్షలమందికి ఉద్యోగాలు వచ్చాయి. ఈరోజు హైదరాబాదు ఎడ్యుకేషన్ హబ్‌గా, నాలెడ్జ్ సొసైటీగా తయారయింది. అదేవిధంగా అక్కడ కూడా రావాలంటే ఇవన్నీ జరగాలి. నేను విజ్ఞప్తి చేశాను, అమరావతి రాజధాని పెడతామంటే, ఈ సభలోనూ, ఆ సభలోను వ్యతిరేకించారు. దానిని అధిగమించాము. నామీద నమ్మకం పెట్టుకుని భూమిని ఇవ్వండి, మీరు నష్టపోరు, మీకు లాభమే జరుగుతుందని ప్రజలకు నేనొక విజ్ఞప్తి చేశాను. ల్యాండ్ పూలింగ్‌ను మొట్టమొదటి సారిగా పెట్టాము. దేశంలో భూసేకరణలో చాలా సమస్యలు తీసుకువచ్చారు. ఎక్కడా ఆ చట్టాన్ని అమలుచేయలేని పరిస్థితి తీసుకువచ్చారు. కానీ, ఇక్కడ నేనిచ్చిన పిలుపును అందుకుని 33 వేల ఎకరాలలో, 4 శాతం మంది రైతులు తప్ప మిగిలిన 96శాతం మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పూర్తిగా భూమిని ఇచ్చారు. దీనిమీద నమ్మకం లేకపోతే ఇవ్వరు కదా? ఇచ్చారు. ఇప్పుడు కొన్ని కొన్ని రాజకీయ పార్టీలు ఆలోచిస్తున్నాయి. పోలవరం ప్రాజెక్టు అందరూ కావాలంటున్నారు. దానికోసం రెండువందల గిరిజన గ్రామాలను రిహాబిలిటేషన్ చేయవలసి ఉంది. మొన్న పట్టిసీమ పూర్తయింది. ప్రధాన కుడికాలువను కూడా తీసుకువచ్చాము. 1800 ఎకరాలలో చిన్న పిల్లలలాగా పెంచుకున్న పామాయిల్ చెట్లన్నీ కొట్టేసి మొత్తం తీసుకువచ్చాము. ఆ రకంగా రైతులు కూడా ఒప్పుకున్నారు. వాళ్లకు లిబరల్‌గానే రిహాబిలిటేషన్ ఇచ్చాము.

ఈరోజు పరిశ్రమలు రాలేదు. మా పిల్లలకు ఉద్యోగాలు రాలేదంటున్నారు. పరిశ్రమలు రావాలంటే మరల భూమి కావాలి, పరిశ్రమలు రావాలి, ఎస్.ఈ.జడ్‌లు రావాలి. ఆ విషయాలన్నీకూడా మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది. పట్టిసీమను వ్యతిరేకించడంలో ఉద్దేశం చెబుతున్నాను. ఈరోజు పట్టిసీమలో దాదాపు రూ. 1200 కోట్ల నుంచి రూ. 1300 కోట్లు వరకు మనం ఖర్చు పెడుతున్నాము, కానీ అదనంగా 8 లక్షల ఎకరాలకు నీళ్లిస్తున్నాము. ఒక ఎకరానికి రూ.1500 లు లెక్కవేసుకుంటే, 8 లక్షల ఎకరాలకు రూ.1200 కోట్లు అదనపు ఆదాయం రైతులకు వచ్చే పరిస్థితి వస్తుంది. త్రాగునీటి సమస్య పరిష్కారం అవుతుంది. 80 నుంచి 100 టి.ఎం.సి ల నీళ్లు రాయలసీమకు వస్తే, అన్ని చెరువులను నీటితో నింపగలిగితే భూగర్భ జలాలు పెరుగుతాయి. నదుల అనుసంధానంతో, నీరు–చెట్టు కార్యక్రమంతో, చెరువులను పూడిక తీసి ఎక్కడికక్కడ వర్షాన్ని భూగర్భజలాలుగా మార్చడం, నదుల అనుసంధానంతో వచ్చిన నీటిని చెరువులలోకి చేర్చడం, లేకపోతే "అందరికి నీళ్లు" అనే ఉద్దేశంతో డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకిల్ ఇరిగేషన్‌కు కూడా నేను ఒక ప్రాధాన్యత తీసుకున్నాను. ఈ సంవత్సరం 70 వేల హెక్టార్లలో చేస్తున్నాము. రాబోయే ఐదేళ్లలో 5 లక్షల హెక్టార్లు డ్రిప్ ఇరిగేషన్ గానీ, స్ప్రింకిల్ ఇరిగేషన్‌గానీ చేసి రాయలసీమ లాంటి జిల్లాలలో ముఖ్యంగా అనంతపురం జిల్లాల్లో 90శాతం సబ్సిడీ ఇచ్చి రైతులకు డ్రిప్ ఇరిగేషన్ ఇస్తున్నాము. నేను అనుకున్నవన్నీ జరిగితే మన రాష్ట్రాన్ని కరవు రహిత రాష్ట్రంగా తయారుచేస్తాము. అంతేగాక, ఎక్కడచూసినా నీరు 3 మీటర్ల నుంచి 8 మీటర్ల కంటే లోపల ఉండడానికి వీలు లేదు. 8 మీటర్లపైన ఉన్న నీరు వాడడానికి వీలు లేకుండా మనం ప్రొహిబిషన్ పెట్టుకునే రోజు వస్తుంది. ఇది చేయగలిగితే ఒక చరిత్ర అవుతుంది.

మీరు చెప్పినట్లు పట్టిసీమను వ్యతిరేకించినవారు చాలా మంది ఉన్నారు. వ్యతిరేకిస్తే మంచి ఉంటే నేను వింటానని హామీ ఇస్తున్నాను. రాష్ట్రప్రయోజనాల కోసం ఎవరు ఏమి చెప్పినా నేను ముందుకు వెళతాను తప్ప, వెనుకంజ వేసే ప్రసక్తే లేదని నేను మీద్వారా తెలియజేస్తున్నాను. మీరు కూడా విజ్ఞతతో ఆలోచించి చెప్పండి. నాకు కూడా కొన్ని ఆలోచనలు తెలియజేయండి. మీరిచ్చిన ఆలోచనలు లాభదాయకంగా ఉంటే వాటిని అమలు చేసి, ఫలితాలు తీసుకువస్తాను. గత పదిహేను నెలల్లో మీరు చూశారు. నేను పునాది వేసిన తోటపల్లి నేనే ప్రారంభించవలసి వచ్చింది. ఈనెల 10 వతారీఖున తోటపల్లి ప్రాజెక్టును ప్రారంభిస్తున్నాము. స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారు ప్రారంభించిన హంద్రీనీవా ప్రాజెక్టు ఎక్కడికక్కడ నిలిచిపోతే, నీళ్లు తీసుకొచ్చే పరిస్థితికి వచ్చాము. మనం చేసిన పనులన్నీ కూడా ఒక చరిత్ర. కాబట్టి కొంతమంది రాజకీయ ధోరణితో వస్తే వ్యతిరేకించవచ్చు. కొంతమంది నేను చేస్తే బాధపడి, అసూయ పడి వ్యతిరేకించవచ్చు. ఒక్కొక్కసారి కొంతమంది మనిషిని చూస్తేనే విమర్శ చేస్తూ ఉంటారు. బాధ పడుతూ ఉంటారు, ఇలాంటివన్నీ ఉంటాయి. దానికి ఎవరూ ఏ సమాధానం చెప్పలేము. మంచి అనుకున్న పని చేయడం, ఆ మంచిని చివరి వరకు తీసుకువెళ్లి , ఆ ఫలితాన్ని ప్రజలకు అందించవలసిన అవసరం ఉంది. మీరు చెప్పింది గుర్తుపెట్టుకుని, అవసరమైతే జిల్లాస్థాయిలో సదస్సులను నిర్వహించి ప్రజలకు కూడా వివరిద్దాం. పోలవరం ప్రాజెక్టుపైన గోదావరి పుష్కరాలకు అధిక ప్రాముఖ్యత ఇచ్చాను. మీకు ఒక ఐడియా ఉంటుంది. నేను ఆరోజు ఒక పిలుపును కూడా ఇచ్చాను. గోదావరి నది చాలా ముఖ్యమైన నది. ఎందుకంటే గోదావరి నదితో 5 కోట్ల మంది అనుసంధానం కావాలని పిలుపును ఇచ్చాను. బ్రహ్మాండంగా చేశాము. రాయలసీమకు ఎప్పుడూ పోని వాళ్లు, పట్టిసీమకు ప్రతిరోజు లక్షమంది వరకు వెళ్లి, అక్కడ ఏం పనిజరుగుతుందో చూశారు. దానితో అది పర్యాటక ప్రాంతంలా తయారైంది. గోదావరి నీరు రాయలసీమలో త్రాగునీటిగా ఉపయోగిస్తున్నారు. గోదావరి వల్ల మనకు లాభంవచ్చిందనేది ప్రతి ఒక్కరికి అర్థం కావలసిన అవసరం ఉంది.

మ. 1.30

గోదావరి వలన మనకు లాభం వచ్చిందనే విషయం ప్రతి ఒక్కరికి అర్థం కావలసినటువంటి విషయము. ఎక్కడో పవర్ ప్రాజెక్టు ఉంటుంది. కరెంట్ అక్కడ నుంచి వస్తుంది. కానీ, అక్కడున్న వారికి కరెంటే రాదు. అందుకని ఆ లైనులో కరెంటును తీసుకొని ముందు ఆ ప్రాంతంలో ఇచ్చి అక్కడ నుంచి దగ్గరలో ఉన్న పవర్ స్టేషన్‌కు పంపించి మొత్తం అడ్జస్ట్ చేస్తారు.

అదే మాదిరిగా నీటి వినియోగం గురించి కూడా నేను ఆలోచించాను. గోదావరి నీళ్లు తీసుకొని కృష్ణాకు ఇవ్వడం, అదే విధంగా కృష్ణాలోని నీళ్లు తీసుకొని రాయలసీమ ఇవ్వడం ఇవన్నీ కూడా అనుసంధానం చేసి ఎక్కడికక్కడ నిర్వహించగలిగితే మంచి ఫలితాలు వస్తాయి. తప్పకుండా వీటిని ప్రజలలోకి తీసుకువెళ్లవలసినటువంటి అవసరం ఉన్నది కాబట్టి వీటిని చేస్తామని డా. బచల పుల్లయ్య గారికి హామీ ఇస్తున్నాను.

శ్రీ వీటపు బాలసుబ్రహ్మణ్యం : మీరు ఈ అంశాలన్నింటి గురించి చాలా వివరంగా చెప్పారు. చాలా సంతోషం. కొన్ని కొత్త విషయాలు తెలిసినందుకు మాకు ఆనందంగా ఉంది. రెండు విషయాలు నాకు అర్థం కాలేదు. ఎందుకు తెలుగుజాతి ఇంత సెంటిమెంటల్‌గా ప్రతి సందర్భంలోనూ స్పందిస్తోంది? ఉదాహరణకు – తెలంగాణా కోసం పోరాడేటప్పుడు కావచ్చు, రాష్ట్రం విడిపోయిన సందర్భంలోకానీ లేకపోతే ఎవరైనా నాయకుడు మరణించిన సందర్భంలో కావచ్చు ఇలా అతి సామాన్యమైనటువంటి వాటిలో నిజంగా వాటి వలన ఫలితం ఏమి వస్తుందో, ఫలితం వచ్చినా కూడా అర్థం కానటువంటి వాళ్లు ఆత్మహత్యలు చేసుకునేటువంటి ఒక సంస్కృతి, సంప్రదాయమో, ఒక ఆవేశమో ఏదో ఒక ఆలోచన ఆంధ్రులలో ఎందుకు వస్తుంది? ఈ విధంగా జరగడం వలన ఆంధ్రజాతికే ఒక మానసిక వ్యాధి వచ్చిందని, వైద్యున్ని సంప్రదించవలసినటువంటి పరిస్థితి వస్తున్నది. ఏ రాజకీయ పార్టీలు కూడా వీటిని ప్రోత్సహించకూడదని మీరు చెప్పారు. ఈ విషయం నూటికి నూరుశాతం వాస్తవం. వీరిని ముఖ్యంగా మీడియా గ్లోరిఫై చేస్తున్నది. ప్రజలు ఏదో చిన్న కారణంతో మరణించినా కూడా దాన్ని గ్లోరిఫై చేసి ఇంకొకరు కూడా అలా చేసుకోవాలనే అభిప్రాయం వచ్చేలా చేయడం, మరణించిన వాళ్ల బంధువుల దగ్గరకు కూడా వెళ్లి వాళ్లను మరింత బాధపెట్టడం, ఇదంతా చూస్తే చాలా బాధాకరంగా ఉన్నది.

రెండవది విషయం ఏమిటంటే, రాష్ట్రం విడిపోతున్న సందర్భంలో ఢిల్లీలో మా మిత్రులు అయినటువంటి కొంత మంది ప్రముఖులతో మాట్లాడితే, తెలుగు జాతి ప్రజలకు bargaining capacity తగ్గిపోతున్నదని వారు అన్నారు. నీళ్లు అడగరు. ఏమన్నా అడగాలన్నా ఒంటరిగా అడుగుతారు తప్ప, కలసి అడగరు. రాజకీయంగా రాష్ట్ర ప్రయోజనాల దగ్గరకు వచ్చేటప్పటికి ఏకాభిప్రాయంతో కలసి డిమాండ్ చేయవలసినటువంటి లక్షణం ఆంధ్రులకు లేదు. తమిళనాడు, కేరళ మొదలగు వంటి రాష్ట్రాలను చూసి మనం నేర్చుకోవాలి. ఇప్పుడు కూడా ప్రత్యేక ప్యాకేజ్ కావాలంటే ఎవరికి వారు పోరాడుతున్నారే తప్ప, ఆరోజు రాష్ట్రం విడిపోకుండా ఐక్యంగా ఉండాలన్నప్పుడు ఎవరి ధర్నాలు,పోరాటాలు వారికి వారు చేసుకోవడమే తప్ప కలసి ఎందుకు చేయలేకపోయాము. ప్రధానమంత్రిగారి మీడియా సలహాదారు సంజయ్ బారువా గారు మాతో ఒక విషయం చెప్పారు. రాష్ట్రం విడిపోవడం వలన మీకు వచ్చే నష్టాలన్నింటిలోకెల్లా పెద్ద నష్టం ఏమంటే – మీరు డిమాండ్ చేసుకోలేనటువంటి capacity అని అన్నారు. మీరు రాష్ట్రాన్ని పోగొట్టుకుంటారు. కాబట్టి రాష్ట్రప్రభుత్వం ప్రజలను చైతన్యపరిచి మీతో కలసి వచ్చే వాళ్లను, డిమాండ్ చేసే వాళ్లను అందరిని ఏకతాటిపై

నడిపించాలి, ఈ ఆంధ్రజాతి డిమాండ్ చేయాలి అంతే! అని అన్నారు. మాకు కావాలి మేము సాధించుకుంటాము! విశాఖ ఉక్కు కోసం ఏ విధంగా పోరాడామో అలా పోరాడేటువంటి స్వభావాన్ని పెంచితే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా విపులంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ప్రత్యేక నిధులు.. వీటి మీద వివరణ ఇచ్చారు. దీనిలో ఇప్పుడు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారు చెప్పినట్లు ప్రధానంగా అధికారంలో ఉన్నటువంటి పార్టీ మిగతా పార్టీలను కానీ, ప్రజలను కానీ కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని అఖిలపక్ష సమావేశాలు జరిపి ఈ రాష్ట్రం నుంచి ఏకాభిప్రాయం ఇవ్వవలసిన అవసరం ఉన్నది. అంతకుముందు ఈ రాష్ట్రం అంతా కలసి వీటి మీద పోరాడాలనే అభిప్రాయం ఇవ్వలేకపోయింది. ఇది ఒక అంశం.

రెండవది – స్పెషల్ కేటగిరి స్టేటస్, జనరల్ కేటగిరి స్టేటస్ ... వీటి మీద మొదటి నుంచీ రాష్ట్ర విభజన అయ్యేటప్పుడు ఆనాటి ప్రధానమంత్రి గారు మన్మోహన్‌సింగ్ గారు స్పెషల్ కేటగిరి ఏదైతే ఇస్తానని చెప్పారో దానికి బిజెపి ప్రధాన నాయకులు ఐదు సంవత్సరాలు కాకుండా పది సంవత్సరాల వరకు పొడగించమని అడిగారు. ఇంకొకడుగు ముందుకు వెళ్లి మా ప్రభుత్వం వచ్చినట్లయితే తప్పకుండా స్పెషల్ కేటగిరి స్టేటస్‌ను ఆంధ్రప్రదేశ్‌కు ఇస్తామని ఎన్నికల ప్రచారంలో వారు చెప్పారు. అది ఎందుకు నెరవేరలేకపోయింది? అది ఎందుకు నెరవేరలేదని ప్రజలలో ఈ రోజు వరకు అనుమానం అలాగే ఉన్నది.

ఈ స్పెషల్ కేటగిరి స్టేటస్‌లో వివిధ రకాల స్టేట్‌మెంట్స్ వచ్చాయి. ముఖ్యమంత్రిగారు చాలా సార్లు ఢిల్లీ వెళ్లారు. ప్రధానమంత్రి ఇంకా కొంత మంది పెద్దలందరితో చర్చించారు. కానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు వారు ఏమి అడిగారనే విషయం మీడియాలో ఎక్కడ ప్రచారం కాలేదు. ముఖ్యమంత్రిగారు ఎక్కువగా దీని గురించి కృషి చేస్తున్నారని ప్రజలకు తెలియక పోబట్టే కొంత కొంత భిన్నాభిప్రాయాలు వచ్చాయి. ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదానే కావాలి తప్ప ప్రత్యేక ప్యాకేజ్ కాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రత్యేక హోదా అంటే ఏమిటి అని వారు తెలుసుకుంటే 2002 – 2003 లో వచ్చినటువంటి రాష్ట్రాలు ఆనాడు 10 సంవత్సరాలు కాలం వరకు ఇస్తే ఇంకా 5 సంవత్సరాలకు పొడగించారు. దాని వలన వారికి ఇప్పటికి కూడా ప్రత్యేక హోదాలో ఉన్న benefits కొనసాగుతున్నాయి. కాబట్టి భవిష్యత్తులో మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చినట్లయితే ప్రత్యేక హోదాతోపాటు, ప్రత్యేక ప్యాకేజిని కూడా తెచ్చుకుంటే బాగుంటుంది. ప్రత్యేక హోదాను ప్రకటించిన తర్వాత అది సక్రమంగా రాదేమోనని ప్రజలు భయపడుతున్నారు. హుద్ హుద్ తుఫాను వచ్చినప్పుడు ప్రధానమంత్రిగారు న్యాచురల్ కెలామిటీ చూసి దానికి రూ.1000కోట్లు కేటాయించారు. కానీ, అవి సరిగా అందలేదు. క్రిందటిసారి, కర్నూలులో ఒక పెద్ద వరద వచ్చింది. ఆనాటి ప్రధామంత్రిగారు వచ్చి చూశారు. అప్పుడు జాతీయ స్థాయి కెలామిటి అని రూ.1000కోట్లు కేటాయించారు. కానీ, ఆ మొత్తం నిధి ఇంతవరకు చేరలేదు. ఎందుకంటే ఒకసారి స్పెషల్ ప్యాకేజి అని ప్రకటించిన చేసిన తర్వాత ప్రత్యేకంగా చేరవనే ఉదంతాలు గతంలో ఉన్నాయి కాబట్టి ప్రత్యేక హోదా అనేది ఉంటే నిధులు కూడా వస్తాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు రానురాను ఈ నిధులు తగ్గిపోతున్నాయి. ప్లానింగ్ కమీషన్ స్థానంలో నీతి ఆయోగ్ వచ్చిన తర్వాత ప్రధానమంత్రిగారు ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వడానికి ఒక రూట్ మ్యాప్‌ను తయారు చేయమని అడిగారు.

మ. 1.40

ప్రత్యేక హోదా గురించి వారికి terms of reference లో లేవు. అలాగే, 14వ ఫైనాన్స్ కమీషన్‌లో ఎక్కడా కూడా ప్రత్యేక హోదా ఇవ్వకూడదని లేదు. దానికి ఫండ్స్ అలొకేషన్, మ్యూచువల్ ఫండ్స్‌ను ఏ విధంగా చేయాలి? అలాగే, వాటిని 32 శాతం నుండి 42 శాతానికి కూడా పెంచారు. అది చాలా సంతోషం. ఇవి అన్ని రాష్ట్రాలకు కూడా బెనిఫిట్లు వస్తాయి. ఇందులో అన్ని రకాలుగా బెనిఫిట్లు వస్తున్నాయంటే, స్పెషల్ క్యాటగిరీ స్టేటస్‌గా బెనిఫిట్ మరియు ప్రత్యేక ప్యాకేజీ ఉన్న దానిలో కూడా ఆ బెనిఫిట్ వస్తుంది. అందులో ఏమీ సందేహం లేదు. దాని గురించి అందరం కృషి చేయాలి.

ఇక కృష్ణా జలాలకు సంబంధించిన నీటి కేటాయింపుల విషయానికి వస్తే, గతంలో రాయలసీమలో ఉండే జిల్లాలను కరవు జిల్లాలుగా ఉండేవని, వాటికి నీరు అందడం లేదని అనేవారు. సర్‌ప్లస్ వాటర్‌కు సంబంధించి కొన్ని ప్రాజెక్టులు కట్టారు. ఆ ప్రాజెక్టులు 2004వ సంవత్సరానికంటే ముందు దాదాపు 75 శాతం వరకూ పూర్తి అయి ఉంటే కొంత ఉపయోగంగా ఉండేది. అలాగే, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు సంబంధించి మనకు assured water దానిలో అలొకేట్ అయి ఉండేది. ఆ ప్రాజెక్టులు పూర్తికాలేదు కాబట్టి, మనకు ఆ అస్యూర్డ్ వాటర్ రాకుండా పోయింది. ఈరోజు ఉన్న పరిస్థితులలో బచావత్ అవార్డు, బ్రిజేష్ కుమార్ అవార్డు తరువాత మరొక థర్డ్ అవార్డు ద్వారా ఒక ట్రిబ్యునల్‌ను వేసి, అందులో రీ-అలొకేషన్స్‌ను మళ్ళా తీసుకురావలసిన ఆవశ్యకత ఉందని మేము అభిప్రాయపడుతున్నాము. ఆ అవార్డుల ద్వారానే మనకు ఆల్‌మట్టి నుంచి క్రిందకు నీరు రావాలి. ఈ విషయమై గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా అక్కడ నుంచి నీటిని తెచ్చుకోవాలని ప్రస్తావించారు. ఇవన్నీ ఎప్పుడు వస్తాయి? ఇంకా వారికి 60 టిఎంసిలు నీరు వస్తే గాని ఆల్‌మట్టి పూర్తిగా నిండదు. అది నిండిన తరువాత గాని నీరు ఇవ్వరు. మా అభిప్రాయం ఏమిటంటే, ఈ విధంగా కాకుండా, రాబోయే అవార్డులోనైనా, ప్రపోర్షనల్ అలొకేషన్స్‌ను కనుక ఎప్పటికప్పుడు 15 రోజులకు ఒకసారి అక్కడ నీరు ఎంత వరకూ వస్తే, అంత వరకూ అయినా విడుదల చేయాలి. ఆల్‌మట్టి ద్వారా వచ్చిన నీటిని వచ్చినట్లుగా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కూడా వాళ్ళు నీటిని వాడుకుంటున్నారు. ఆల్‌మట్టి నుంచి నారాయణపూర్ మధ్యలో అనేక లిఫ్ట్ ఇరిగేషన్స్‌ను పెట్టారు. ఏ లిఫ్ట్ ఇరిగేషన్‌కు కూడా సెంట్రల్ వాటర్ కమీషన్ అనుమతి లేదు. అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు మేము ఇచ్చే సలహాలకు తగిన ఆలోచన చేస్తామని చెప్పారు కావున తమ ద్వారా మా సూచనలను వారికి తెలియజేస్తున్నాను. నా సలహా ప్రకారం వాటిని 15 రోజులకు ఒకసారి ఎంత నీరు వస్తే అంతవరకూ అయినా మన వాటా ఎంత మేరకు ఉంటే, అంత మేర బెనిఫిట్ ఉంటుంది తప్ప, ఆల్‌మట్టి రిజర్వాయర్ ఎత్తును 19 నుంచి 24 అంటే, సుమారు 524 అడుగులకు పెంచితే మనకు ఉపయోగం ఉండదు. గతంలో దీనికోసం శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు కూడా పోరాడారు. గతంలోనే ఆల్‌మట్టి డ్యాం ఎత్తు 524 అడుగుల ఎత్తు పెంచరాదని చెప్పారు. అయితే, అంత ఎత్తు పెంచిన తరువాత, అది నిండితే గానీ, నీటని విడుదల చేయమనే కండీషన్ కనుక ఉండేటట్లయితే, మనకు నీరు ఎప్పటికీ రాదు.

కృష్ణా నదిలో ఆయకట్టు చివరి వరకూ కృష్ణా బ్యారేజ్, నాగార్జున సాగర్ బ్యారేజీకి ఈరోజు ఉన్న పరిస్థితి ఏమిటి సార్? శ్రీశైలం జలాశయంలో 8 టిఎంసిల నీరు ఉంటే, దాని ద్వారా ఈ రెండు రాష్ట్రాలకూ నీటిని విడుదల చేసినా, మంచి నీటికి ఇబ్బంది అంతా ఇంతా కాదు. మరొక 15 రోజులలో వర్షాలు పడకపోతే మంచినీటి కటకట అంతా, ఇంతా కాదు. గతంలో ఎన్నడూ లేని విధంగా పరిస్థితి ఉంటుంది. కృష్ణా డెల్టాలో 22 శాతం నాట్లు వేస్తే, ఆ నాట్లు కూడా ఎండిపోతున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో నాట్లు ఎండిపోయే పరిస్థితి ఎప్పుడూ లేదు. మెట్ట ప్రాంతాలలో వేసిన పైర్లు అన్నీ దాదాపు ఎండిపోయాయి. పెట్టిన పెట్టుబడి అంతా పోతోంది. ఒక ప్రక్కన ఋణమాఫీ అలా ఉంది. కొంతలో

కొంత మాఫీ అయింది. అవి అలా ఉండగానే ఈరోజున తెచ్చుకున్న ఋణాలు కూడా మళ్ళా బకాయిలుగా ఉండే పరిస్థితి వస్తోంది. క్రిందటి సంవత్సరం ఈ ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఇటీవలే విడుదల అవుతోంది తప్ప, సరైన సమయంలో అది విడుదల అవడం లేదు. కాబట్టి, ఇందులో కృష్ణా నీటిని తీసుకురావడానికి పోరాటం చేయవలసి ఉంటుంది. అవసరమైతే ఇందుకోసం కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావలసి ఉంటుంది. అవి తీసుకురాకపోతే మనకు శాశ్వత పరిష్కారం దొరకదు.

పట్టిసీమకు సంబంధించి ముఖ్యమంత్రిగారు ఒక అభిప్రాయంతో ముందుకు వెడుతున్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడానికి ఆలస్యం అవుతుందనే ఉద్దేశంతో పట్టిసీమ ద్వారా తక్షణమే నీరు అందించే ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజున ఇక్కడ ఉండే ప్రాజెక్టులు, రాయలసీమలో ఉండే ప్రాజెక్టులు అయిన గాలేరు-నగరి, హంద్రీనీవాకు అదనంగా సుమారు రూ.450కోట్లు పెంచేటట్లయితే...

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : ఒక ప్రక్క అవన్నీ యుద్ధ ప్రాతిపదికపైన జరుగుతూనే ఉన్నాయి కదా. అవి జరగడం లేదని, నిర్లక్ష్యం చేసినట్లుగా పట్టిసీమ కడుతున్నారనడం కరెక్టు కాదు సార్ ...

SRI UMMA REDDY VENKATESWARLU: Sir, I am not yielding.... let me complete... నేను అవి చేయడం లేదనే మాట అనలేదు. వాటికి ఇంకా రూ.450కోట్లు ఇచ్చి, యుద్ధ ప్రాతిపదికన చేస్తే, ఆ ప్రాజెక్టు కూడా త్వరగా పూర్తి అయి అభివృద్ధిలోకి వస్తుందనేది నా ఉద్దేశం.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : గౌరవ సభ్యులు పుల్లయ్య గారు చెప్పినది వాస్తవం. సమస్యంతా ఎక్కడ వస్తుందంటే, మనం ఖర్చు పెట్టిన నిధుల విషయంలో వివిధ పార్టీలుగా మాట్లాడినప్పుడు విమర్శించాలి కాబట్టి విమర్శిస్తారు. ఆ రోజున పట్టిసీమను ప్రారంభించినప్పుడే పట్టిసీమ పూర్తయి, కృష్ణా డెల్టాకు నీరు వచ్చిన తరువాత శ్రీశైలం నుండి నీరు వస్తే, వాటిని మనం అనుకున్నటువంటి ప్రాజెక్టులన్నింటికి ఆ నీటిని తీసుకు వెళ్ళాలి. యుద్ధప్రాతిపదికన హంద్రీనీవా ప్రాజెక్టును చేస్తున్నాము. ఈరోజున హంద్రీనీవాకు బడ్జెట్‌లో కేటాయించిన దానికంటే రెట్టింపు అనగా దాదాపు రూ.500 కోట్లు ఖర్చు చేశాము. రూ.350 కోట్లు గాలేరు-నగరికి ఖర్చు చేశాము. గతంలో పులిచింతల ప్రాజెక్టుకు పునాది రాయి వేసేటప్పుడు మీరంతా ఇక్కడే ఉన్నారు. శ్రీ నందమూరి తారక రామారావు గారు ప్రారంభించిన తరువాత పది సంవత్సరాల్లో రూ.260 కోట్లు ఖర్చుపెడితే, దాదాపు 15 నెలల్లో భూసేకరణకు సంబంధించి అంతా కలపి రూ.245 కోట్లు ఇప్పటికే విడుదల చేయడం జరిగింది. అన్ని నిధులు విడుదల చేసి 40 టిఎంసీల నీటిని నింపుకోడానికి సిద్ధంగా ఉంచాము. అదేవిధంగా తోటపల్లి రిజర్వాయరు పెండింగ్‌లో ఉంటే దానిని పూర్తి చేసి నీరు ఇస్తున్నాము. నేను ఏవిధంగానైనా నిధులు వెచ్చిస్తాను. కానీ, అనుకున్న సమయంలో పని పూర్తి కావాలని ప్రతి ఒక్క కాంట్రాక్టరుకి చెప్పాను.

అదేమాదిరిగా, సోమశిల-స్వర్ణముఖికి సుమారు రూ.250కోట్లు ఖర్చు పెట్టాము. అలాగే, నెల్లూరులో కూడా రూ.240కోట్లతో కాలువలు పూర్తి చేస్తున్నాము. సంగంబండ రిజర్వాయరు కూడా కొంచెం పనులు పెండింగ్‌లో ఉన్నందున ఒక సంవత్సరం సమయంలో పూర్తి చేయాలని చెప్పాను. ప్రతి ఒక్క ప్రాజెక్టుకి నిర్ణీత సమయాన్ని కేటాయిస్తున్నాము. వంద కోట్లు గానీ, వెయ్యి కోట్ల రూపాయలను గానీ ఎక్కడ నుంచి అయినా తీసుకు వచ్చి, ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని చెబుతున్నాను. అక్కడినుండి నీరు వచ్చినప్పుడు ఇక్కడ ప్రాజెక్టు ఆగడానికి వీలు లేదని చెబుతున్నాను. అన్ని పనులు

చేస్తున్నాము. మీరొక్కసారి ఈ అంకెలన్నీ సరిచూసుకుంటే, మీకు ఒక అవగాహన వస్తుంది. స్టేట్‌మెంట్ల ఆధారంగా ఒకసారి పరిశీలిస్తే, వంశధార పైన ఇప్పటికీ రూ.33కోట్లు ఖర్చుపెట్టాము. దీనిని ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాము. అలాగే, రూ.42 కోట్లతో తోటపల్లి ప్రాజెక్టును కట్టి, పూర్తి చేస్తున్నాము. పోలవరం ప్రాజెక్టుకి నిధులు కేటాయించలేదని కొంతమంది ప్రచారం చేస్తున్నారు. Right Bank Canal, Polavaram రెండింటికి కలిపి రూ.1,882కోట్లు దాదాపు 15నెలల్లో ఖర్చు పెట్టాము. దానికే కాకుండా పట్టిసీమకి రూ.705కోట్లు, చింతలపూడికి రూ.120కోట్లు, పులిచింతలకు రూ.246.79కోట్లు, నాగార్జునసాగర్‌కి రూ.407కోట్లు, పోల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకి రూ.367కోట్లు, తెలుగుగంగ, సోమశిల స్వర్ణముఖికి రూ.222కోట్లు, గాలేరు–నగరికి రూ.267.07కోట్లు ఖర్చుపెట్టాము. ఈ మధ్యనే మూడు నెలల్లో నీటికి సంబంధించిన నిధులను కూడా విడదల చేశాము. హంద్రీనీవాకు రూ.565.66 లక్షలు ఖర్చు పెట్టాము. ఇంకా ఎంతైనా ఖర్చు పెడతాము. ఈ సంవత్సరం డిసెంబరుకు పుంగనూరు, వచ్చే సంవత్సరం మార్చి కల్లా కుప్పంకి నీరు తీసుకుపోవాలని అనుకుంటున్నాము. దీనిపైనే దాదాపుగా రూ.1500కోట్ల నుండి రూ.2000కోట్లు ఖర్చు చేసే పరిస్థితి వస్తుంది.

ఇవేకాకుండా, ఎస్‌ఆర్‌బిసికి రూ.74కోట్లు ఖర్చు పెట్టాము. పిఏబిఆర్‌కి రూ.50కోట్లు, విశాఖ, విజయనగరంలోని తారకరామ ప్రాజెక్టుకు సంబంధించి రూ.55కోట్లు, గోదావరి ఆధునికీకరణకు రూ.302కోట్లు ఖర్చు పెట్టాము. మొత్తంగా అన్నింటిని మీరు ఒకసారి చూసుకుంటే గత సంవత్సరంలో రూ.3, 910 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఈ సంవత్సరం ఇప్పటికే రూ.4,656కోట్లు ఖర్చు పెట్టాము. మొత్తం కలిపి రూ.8,567 కోట్లను 15 రోజులలో ఖర్చు పెట్టిన ప్రభుత్వం ఒక్క తెలుగుదేశం ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. ఇవే కాకుండా, ఇరిగేషన్‌కు సంబంధించి అప్పు చేసి అయినా టాప్ ప్రయారిటీలో ఖర్చు చేస్తాము. ఈ ప్రాజెక్టులన్నింటికీ త్వరగా నీళ్ళు ఇవ్వాలనేదే నా దృఢ సంకల్పం.

ఈ సంవత్సరం సభ్యులు గమనించినట్లయితే, 12.5 శాతం వ్యవసాయంలో వృద్ధి రేటు వచ్చింది. ఇది ఇంకా పెరిగే అవకాశం ఉంది. నీళ్ళు ఇవ్వగలిగి, రైతాంగాన్ని ప్రోత్సహిస్తే బంగారం పంటలు పండించే రైతులు ఉన్నారు. కాబట్టి, మీకు ఒక ఉదాహరణగా ఇరిగేషన్‌లో మాత్రం పనిచేయడంలో ఎక్కడన్నా ఆలస్యం అయినా వాటిని వదిలిపెట్టే సమస్యే లేదు. ప్రాజెక్టులకు అప్పుల కొరత ఉండదు. అప్పు చేసి అయినా ఖర్చు పెడతాము. బడ్జెట్‌లో ఏదైతే అంకెలు ఉన్నాయో, వాటిని మరచిపోండి. దానికన్నా, రెట్టింపు అయినా, అంతకంటే ఎక్కువ అయినా ఖర్చు పెడతామని చెప్పడంలో ఈ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని మరొకసారి తెలియజేస్తున్నాను.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : సార్, ధన్యవాదాలు. ఇరిగేషన్‌కు సంబంధించి ....

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మమ్మల్ని కూడా సలహాలు చెప్పమన్నారు, మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి...

మిస్టర్ ఛైర్మన్ : మొదట ఫ్లోర్ లీడర్స్‌ను మాట్లాడనివ్వండి. ఒక ప్రొసీజర్ ప్రకారం జరగనివ్వండి.

మ. 01.50

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుః అధ్యక్షా, లాస్ట్ పాయింట్. ముఖ్యమంత్రి గారు ఇరిగేషన్‌కు అధిక ప్రాధాన్యతనివ్వడం లేదని మేము అనలేదు. ఒకటేమంటే, ఇరిగేషన్ మీద ఇంకొక నాలుగైదు వందల కోట్లు గనుక ఖర్చుపెట్టినట్లయితే ఆ ప్రాజెక్టులు కూడా పూర్తయితే, మీరు ఇక్కడ నుండి తీసుకువెళ్లే నీళ్లకు అదనం అవుతాయే తప్ప, మీకు అక్కడ ఇబ్బంది లేదు. పట్టిసీమకు ఎక్కడా బ్యాలెన్సింగ్ రిజర్వాయరు లేదు. పులిచింతల కూడా ఇన్‌కంప్లీట్‌గా ఉంది. కాబట్టి, పట్టిసీమ నుండి నీళ్లు తీసుకువెళ్లి అక్కడ 45 టిఎంసిలు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు క్రింద స్టోర్ చేసుకోవచ్చు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః వెంకటేశ్వర్లు గారూ.. ఒక్క నిమిషం.. మీరింకా స్టడీ చేసినట్లు లేరు. నేను కాంప్రెహెన్సివ్‌గా మీ అందరితో మాట్లాడినప్పుడు కూడా చెప్పాను. చాలా మంది అడిగేదేమంటే – పట్టిసీమ నీళ్లు తీసుకుపోయి రాయలసీమలో పెడతారా? అని అడుగుతున్నారు. అంటే టోటల్ ఇంటిగ్రేటెడ్‌గా మీరు ఆలోచిస్తేనే తప్ప, వీటిపైన మీకు అవగాహన రాదు. నేను 9 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా, పదేళ్ల పాటు అపోజిషన్ లీడర్‌గా ఉండి, మళ్లీ ఇప్పుడు ఎక్సర్‌సైజ్ చేసిన తరువాత చెబుతున్నాను. వంద గంటలు దీనిపైన brain storming sessions పెట్టుకున్న తరువాతనే నేను మా వాళ్లందరికీ briefing ఇచ్చాను. పట్టిసీమ నుండి ప్రతి రోజూ 8000 క్యూసెక్కుల నీళ్లు రైట్ మెయిన్ కెనాల్ ద్వారా కృష్ణా డెల్టాకు వస్తాయి. కృష్ణా డెల్టా నీటి వాడకం ఈ రోజు 19000 క్యూసెక్కులు. అంటే పట్టిసీమ కంటే డబుల్. ఇక్కడ 60 టిఎంసీల నీళ్లొస్తే, 160 టిఎంసీల నీళ్లు కృష్ణా డెల్టాలో వెస్టన్ డెల్టా, ఈస్టన్ డెల్టా మొత్తం కలిపి, బాపట్ల, చీరాల ఇవన్నీ కలిపితే మొత్తం 20000 క్యూసెక్కుల నీళ్లు వాడతారు. 20000 క్యూసెక్కులు అంటే దాదాపు 160, 170 టిఎంసీలు వచ్చిన నీళ్లు వచ్చినట్లే వాడుకుంటారు. కాబట్టి, ఇక్కడ వాడుకున్న నీళ్లు శ్రీశైలంలో పెట్టుకుంటాము, అక్కడ ఫుల్ అయితే నాగార్జున సాగర్‌కు తీసుకు వస్తాము. నాగార్జున సాగర్‌లో ఫుల్ అయితే పులిచింతలకు తీసుకువస్తాము, పులి చింతల పూర్తయి పోయింది. రీహాబిలిటేషన్ తప్ప ఏమీ లేదు. దానికి గాను ఎంత డబ్బులు కావాలో అంత డబ్బులిచ్చాము. 42 టిఎంసీల నీళ్లు అక్కడ పెట్టుకోవడానికి మనకు అవకాశం ఉంది. దానికేం ప్రాబ్లం లేదు.

అలాగే, మీకెక్కడ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు ఉన్నాయంటున్నారు. శ్రీశైలం నుండి నీళ్లు తీసుకుంటే, అనంతపురంలో పిఏబిఆర్ గానీ, క్రిందనున్న మిడ్ పెన్నార్ గానీ, చిత్రావతి గానీ.. ఈ ప్రాజెక్టుల్లో 30, 35 టిఎంసీల నీటిని నిల్వ ఉంచుకోవచ్చు. ఆ పక్క కర్నూలులో 20, 25 టిఎంసీల నీళ్లు వెలుగోడులో గానీ, అక్కడకు వచ్చే రెండు, మూడు ప్రాజెక్టుల్లో పెట్టుకోవచ్చు. గండికోట రిజర్వాయరులో 26, 27 టిఎంసీలు, అదేమాదిరిగా మైలవరం రిజర్వాయరులో నిల్వ పెట్టుకుంటాము, అక్కడకు కూడా వాటర్ వస్తుంది. ఈ సంవత్సరం 35 వేల క్యూసెక్కుల నీళ్లు పోతిరెడ్డిపాడు ద్వారా తీసుకుపోవడానికి అవకాశముంది. ఎప్పట్నుంచో పూర్తి చేయకుండా వదిలిపెట్టేశారు. గతేడాది 10 వేల క్యూసెక్కులు కూడా పోలేదు. ఈసారి 34 వేల క్యూసెక్కుల వాటర్ తీసుకువెళతాము. తెలుగుగంగ, గాలేరు–నగరి ప్రాజెక్టులకు నిప్పు వాగు ద్వారా నీటిని తీసుకు వెళతాము. ఈ నీళ్లు అక్కడకి పోతే, నేరుగా సోమశిల, కండలేరు రిజర్వాయర్లకు నీటిని మళ్లించి 150 టిఎంసీల నీళ్లు ఆ రెండు రిజర్వాయర్లలో నిల్వ పెట్టుకోవచ్చు. ఇవన్నీ మనం చూసిన తరువాత 600 టిఎంసీల నీళ్లు నిల్వ చేసుకునే కెపాసిటీ మనకుందనేది అర్థమౌతుంది. గోదావరిలో వరదలు ఎప్పుడు వస్తాయి? జూలై నుండి నవంబరు వరకు వస్తాయి. ఆ సమయంలో అక్కడ నుండి నీళ్లు లిఫ్ట్ చేస్తే కృష్ణా డెల్టాకు వస్తాయి. కృష్ణా డెల్టాకు ఎర్లీ సీజన్‌లో ఈ నీళ్లు వస్తాయి. మామూలుగా కృష్ణా డెల్టాలో ఆగస్టు, సెప్టెంబరు కల్లా ఖచ్చితంగా సైక్లోన్ వల్ల వర్షాలు పడటంతో పంట పోతోంది. గోదావరిలో నీళ్లు ఎప్పుడు వస్తున్నాయి? మ్యాగ్జిమం జూలై నుండి నవంబరు వరకు, ఆ తరువాత డిసెంబర్లో కొద్దిగా వస్తున్నాయి.

ఒక్కోసారి ఒక్క రోజులోనే 200, 300, 300, 400 టిఎంసీల నీళ్లు సముద్రంలోకి పోతున్నాయి. మీరు ఎంత వాటర్ అక్కడ లిఫ్ట్ చేసుకోగలిగితే అంత ఉపయోగపడుతుంది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలున్నాయి. ఇక్కడ కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు మాట్లాడుతున్నారు. వాళ్లకు జిల్లాకు ఒక పాలసీ ఉంటుంది.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : కేవలం 40 రోజులకు మించి వరద ఎక్కువగా రావడం లేదు సార్. ఇవి నా సొంత అభిప్రాయాలు కాదు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః మీరు చెప్పింది నాకు ఐడియా ఉంది సుభాష్ చంద్రబోస్ గారూ.. కావాలంటే నేను మీకు ఫిగర్స్ ఇస్తాను. 40 డేస్ కాదు. 100 రోజులు వస్తాయి. 100 రోజుల పాటు వరద వస్తేనే తీసుకుంటాము.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ః మా అనుమానాలు మాకున్నాయండీ.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః మీ అనుమానాలు మీకుండొచ్చు గానీ, మీకు అలాంటి అనుమానాలేం అవసరం లేదు. I am very clear. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలంటే మీకంటే నాకు అభిమానం ఎక్కువ. నన్ను గెలిపించింది ఆ జిల్లాల ప్రజలే. ఈ రోజు ప్రభుత్వానికి ఆ రెండు జిల్లాలతోనే ఎక్కువ పని. పశ్చిమ గోదావరి జిల్లాలో 15 సీట్లకు 15 సీట్లు గెలిపించారు. తూర్పు గోదావరి జిల్లాలో 3,4 సీట్లు తప్ప అన్నీ గెలిపించారు. కాబట్టి, ఏదేమైనా ఉంటే వాళ్లకు అన్యాయం చేసే సమస్య ఉండదు. అక్కడ పట్టిసీమ పనులు ప్రారంభమయ్యాక ప్రజలు అర్థం చేసుకున్నారు గానీ, మీరు అర్థం చేసుకోలేకపోయారు. నిండు మనస్సుతో నన్ను ఆశీర్వదిస్తున్నారు. ఈ రోజుకి 1000 టిఎంసీల నీళ్లు సముద్రంలోకి పొయ్యాయి. ఆ సముద్రంలోకి పోయిన నీళ్లు మాత్రమే కాదు, ఒక్కోసారి ఫ్లడ్ వస్తే.. ఇంకొక స్టెప్ ముందుకు పోయి ఆలోచిస్తున్నాను. 50 రోజుల్లోనే 1000 నుండి 3000 టిఎంసీల నీళ్లు సముద్రంలోకి పోతున్నాయి. ఆ 50 రోజుల్లో ఫ్లడ్ వచ్చినప్పుడు ఆ నీళ్ల నుండి 10, 20, 30 శాతం నీళ్లు ఇటు తెచ్చుకుంటే 200, 300 టిఎంసీల నీళ్లు వస్తే, పోలవరం నీళ్లు వస్తాయి, అంత వరకు పట్టిసీమ ఉపకరిస్తుంది. అంటే ఈ ఐదేళ్లు త్రాగేందుకు నీళ్లు లేకుండా రాయలసీమవాసుల్ని చనిపోమంటారా?

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : పట్టిసీమను కాదనడం లేదే!

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః మరి పట్టిసీమని ఎందుకు ఉపయోగిస్తున్నారు? అట్లా గాకుండా పట్టిసీమ కావాలని చెప్పండి, పోలవరం పూర్తి చేయాలని చెప్పండి. I am prepared to do that. అది గాకుండా పట్టిసీమని వ్యతిరేకిస్తున్నామంటే ఎలా కుదురుతుంది?

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ః మాకున్న అనుమానాల్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను సార్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః మీకు అనుమానాలే అవసరం లేదు. పట్టిసీమ పెట్టినటువంటి లెవల్ కూడా మీరు చూస్తే సముద్రంలోకి పోయే నీళ్లు మాత్రం పట్టిసీమ ద్వారా తీసుకువస్తాము. ఒక్క డ్రాప్ వాటర్ కూడా మిస్‌యూజ్ కాదు. డెఫినెట్‌గా ఒక్క డ్రాప్ కూడా ఎక్కువగా కృష్ణా డెల్టాకు తీసుకురాను, సముద్రంలోకి పోయే నీళ్లు తప్ప. పొలాలకు కావాల్సిన నీళ్లిస్తాము. సీలేరు సాధించాము.

సీలేరు విషయంలో మీరు గుర్తు పెట్టుకోవాల్సిందేమంటే రెండవ పంటకు వాటర్ షార్ట్‌ఫాల్ వస్తే, సీలేరు ద్వారా నీళ్లు తీసుకునే అవకాశముంది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో రెండు పంటలకు సమస్య లేదు. అవసరమైతే సీలేరుని బ్యాలెన్స్ చేసుకుంటాము. భవిష్యత్తులో పోలవరం ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే, మూడవ పంటకు కూడా నీళ్లిస్తాము. రెండవ పంటకు నీళ్లిచ్చాము, చేసుకోగలిగితే మూడవ పంటకు కూడా మేమే నీళ్లిస్తాము.

డా.ఎం. గేయానంద్ ః అధ్యక్షా..

మిస్టర్ ఛైర్మన్ః ప్లీజ్ సిట్ డౌన్.. Please resume your seat. ఇప్పటికే రెండు గంటలు దాటింది.

డా.ఎం. గేయానంద్ః ముఖ్యమంత్రి గారు ఎప్పుడో ఒకసారి ఈ సభకు వస్తుంటారు. ముఖ్యమంత్రి గారు ఉన్నప్పుడు కూడా మమ్మల్ని మాట్లాడనివ్వకపోతే ఎలా? రెండు విషయాలు అడుగుతాను సార్. ముఖ్యమంత్రి గారు కూడా చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.

MR.CHAIRMAN: I will ask him to come every time to this House. Don't worry. You have no time to meet him, whereas, he is meeting everybody. ముఖ్యమంత్రి గారూ.. మీరు సభకు వచ్చినప్పుడే అందరూ మాట్లాడాలనుకుంటారు. ఇదే నాకు కష్టమౌతోంది.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః ముఖ్యమంత్రి గారు రాకరాక ఈ సభకు వస్తే, వారు వచ్చినప్పుడు కూడా మమ్మల్ని మాట్లాడనివ్వకపోతే ఎట్లా సార్?

మిస్టర్ ఛైర్మన్ః మీరు మాట్లాడండి.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. ఈ తీర్మానం ఇంకా బలంగా తయారు చేయవలసిన అవసరముంది. ఈ తీర్మానం ఇదేవిధంగా పోతే అది ఫైల్లోకి పోకుండా వేరే దగ్గరకు పోయే ప్రమాదముంది. కాబట్టి, ఇటువంటి తీర్మానాలు గతంలో ఇదే అంశం మీద 11 రాష్ట్రాల్లో చేసినప్పుడు, తీర్మానం ఏదైనా సరే ఇదొక అభ్యర్థన మాదిరిగా, అప్పీలు మాదిరిగా, ఒక అప్లికేషను మాదిరిగా ఉంది తప్పితే రిజల్యూషన్ మాదిరిగా లేదు. కారణమేమంటే, ఈ విషయాల్లో మన ఆవేదన, ఆతృత, ప్రజల యొక్క ఆకాంక్ష బలంగా ప్రతిస్పందించడం లేదు. కేంద్రానికి మనం ఒక అప్లికేషన్ పెట్టుకున్నట్లుగా ఉందనేది నా మొదటి సబ్మిషన్.

రెండవదేమంటే, గౌరవ ముఖ్యమంత్రి గారు రాయలసీమ మీద ప్రత్యేక దృష్టితో ఎన్ని నీళ్లని పట్టుకుంటాము, అక్కడ నుండి నీళ్లని ఎట్లా తీసుకు పోతామనే దాని గురించి వివరంగా చెప్పారు. నేను నేరుగా, సూటిగా అడుగుతున్నదేమంటే మీరు చెప్పినటువంటి ప్రతి అంశాన్ని ప్రజలు విశ్వాసంలోకి తీసుకునే విధంగా రాయలసీమకు వాటర్ కమీషన్ వేసి, మీ నాయకత్వంలోనే మీరే దానికి ఛైర్మన్‌గా ఉండి ఒక టైం టేబుల్ ప్రకారం మీరు ప్రకటించినటువంటి నీటి కేటాయింపుల్ని చేసే దానికి ఈ సభకు మీరేమన్నా హామీ ఇవ్వగలిగితే, రాయలసీమ ప్రజల యొక్క విశ్వాసానికి మీరు పాత్రులయ్యే అవకాశముంటుంది. ఈ దిశగా మీరేమైనా ఆలోచిస్తారా?

మూడవదేమంటే– పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టులో టన్నెల్‌కు సంబంధించి చాలా అన్యాయం జరుగుతోంది. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతం, నెల్లూరు జిల్లాలోని మెట్ట ప్రాంతాలైన ఉదయగిరి ప్రాంతమంతా ఆ ప్రాజెక్టుపైన ఆధారపడి ఉన్నది. రామతీర్థం ప్రాజెక్టు కూడా అట్లా ఆగిపోయి ఉంది. దీనికి సంబంధించి తగినంత శ్రద్ధ తీసుకోవడం లేదు. దీని మీద ముఖ్యమంత్రి గారు కూడా సరైన సమాధానం చెప్పలేదు.

మ. 2.00

పట్టిసీమ విషయంలో కాని, రాజధానికి సంబంధించిన విషయంలో కాని, కరువుకు సంబంధించిన విషయంలో కాని, ఇతర ఏ విషయాలలో కూడా విస్తృత ప్రజాభిప్రాయాన్ని కాని, ప్రతిపక్షాలను విశ్వాసంలోకి తీసుకోవడంలో కాని అఖిల పక్ష సమావేశాలను నిర్వహించకపోవడం వల్ల దీని మీద అనేక అవకాశాలను అధికార పక్షమే కల్పించినట్లవుతుంది కాబట్టి ఆ బలహీనతను తొలగించుకునే దానికి ఇక ముందు ఏదైనా ప్రయత్నం చేస్తారా అని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ఇంతకు ముందు నేను మాట్లాడడం ముగించకముందే కూర్చోమన్నారు. ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మా పార్టీ బలపరుస్తోంది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

శ్రీ సోము వీర్రాజు (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు వెంకటేశ్వర్లు గారు ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమర్థిస్తున్నామని చెప్పడం చాలా సంతోషం. ఇదే సంప్రదాయాన్ని అసెంబ్లీలో కూడా ఇంత చక్కటి చర్చ జరిగే విధంగా పెద్దలు వారి నాయకులకు మార్గదర్శకత్వం చేయాలని కోరుతున్నాను. చాలా చక్కగా మాట్లాడారు.

మిస్టర్ ఛైర్మన్ : వీర్రాజు గారూ.. మీరు క్లారిఫికేషన్ ఏమైనా ఉంటే అడగండి.

శ్రీ సోము వీర్రాజు : అధ్యక్షా, మీరు దేనికీ మాకు అవకాశం ఇవ్వడం లేదు. దేని గురించి అయితే ఈరోజు చర్చ జరుగుతుంతో, ఈ రాష్ట్రంలో సమైక్యాన్ని కోరుకున్నటువంటి సందర్భంలో భారతీయ జనతా పార్టీ ఒక పెంకితనంగా రాష్ట్రం విడిపోతే అభివృద్ధి సాధిస్తుందనే అంశంలో అన్ని రాజకీయ పార్టీలకంటే కొంత ఎక్కువగా అధ్యయనం చేసిన మాట వాస్తవం. 'బి' ప్లాన్ అనేది ఈ రాష్ట్రం కోసం భారతీయ జనతా పార్టీ తయారు చేసింది. ఈరోజు జరుగుతున్న చర్చ ఏమిటంటే.. పెంకిగా 'బి' ప్లాన్ తయారు చేసి ఏదైతే వెంకయ్యనాయుడు గారు ఆ మనస్తత్వంతో, ఆవేదనతో రాజ్యసభలో మాట్లాడారో, దానికి సంబంధించి అనేక అంశాలను సాధించినప్పటికీ కూడా ప్రత్యేక హోదా గురించి ఏ రోజు ఏమి జరుగుతోందనే దాని మీద, ఏ విధంగా న్యూట్రలైజ్ చేస్తూ వస్తుందనే దాని మీద ముఖ్యమంత్రి గారు సవివరంగా వివరించారు. కానీ, భారతీయ జనతా పార్టీయే ఈ రాష్ట్రాన్ని విడగొట్టిందనే ఆలోచన, ప్రత్యేక హోదాను బిజెపి సాధించకపోతే...

మిస్టర్ ఛైర్మన్ : వీర్రాజు గారు క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ సోము వీర్రాజు : అధ్యక్షా, ఇలా చాలా ముఖ్యమైన అంశం. కూర్చోమంటే కూర్చుంటాను. దయచేసి రెండు విషయాలు చెప్పనివ్వండి.

ఈరోజు ఈ చర్చకు ప్రాతిపదిక ఎందుకు వచ్చిందనే విషయాన్ని నేను తప్పకుండా సభకు వివరించాలి. అది బిజెపి యొక్క బాధ్యత. నా బాధ్యత. ఏదైతే ప్రత్యేక హోదా గురించి బిజెపి ఏమి చేయలేదని పెద్దలు ముఖ్యమంత్రి గారు ఎక్కువ చెప్పి, ఎక్కువ వాతావరణాన్ని నిర్మాణం చేయడం వల్ల ఈరోజు అనేకమంది ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. ప్రత్యేక హోదా ఇవ్వలేదనే విషయంలో వెంకయ్య నాయుడు గారిని ఈ రాష్ట్రానికి రావద్దని వారి ఇంటి ముందు ధర్నాలు, ఆందోళనలు చేయడం వంటివన్నీ ఎందుకు జరుగుతున్నాయి? ఈ రాష్ట్రానికి కేంద్రం ఏమి ఇచ్చిందనే విషయాన్ని నేను తప్పకుండా చెప్పాలి. అది నా బాధ్యత. 14 నెలల కాలంలో దాదాపు రూ.63,000కోట్లు ఈ రాష్ట్రానికి మంజూరు చేశారు. దానిలో ఇప్పటికే రూ.23,000 కోట్లను విడుదల చేయడం జరిగింది. ఈ రాష్ట్రానికి 24 X 7 కరెంట్ ఇచ్చారు. రాష్ట్రంలో గత 14, 15 సంవత్సరాలుగా కరెంట్ లేని పరిస్థితులలో చీకట్లలో మగ్గుతుంటే, ముఖ్యమంత్రి గారు ప్రమాణ స్వీకారం చేసిన రోజున కేంద్ర విద్యుత్తు శాఖ మంత్రి పీయూష్ గోయల్ గారు వచ్చి 24 X7 కరెంట్ ఇస్తామని చెప్పిన విధంగా విద్యుత్తు సరఫరా అయ్యేటట్లు చేశారు. విద్యుత్తు కనెక్షన్లు లేని గ్రామాలకు కరెంట్‌ను ఇవ్వడానికి అవసరమైన అంచనాలను తయారుచేయమని చెప్పి, తూర్పు గోదావరి జిల్లాకు రూ.350కోట్లు, మిగిలిన జిల్లాలకు కూడా బడ్జెట్‌ను ఇచ్చి గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి కరెంట్‌ను ఇచ్చే బాధ్యతను కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం స్వీకరించిందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈవేళ ఇరిగేషన్ కోసం రూ.15,000కోట్లను ముఖ్యమంత్రి గారు ఖర్చు పెట్టారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలైన స్వచ్ఛభారత్‌లో కాని, గ్రామంలో రోడ్లు వేసే వ్యవస్థ నుంచి గ్రామంలో టాయ్‌లెట్స్ కట్టే వ్యవస్థ నుంచి ప్రతి చిన్న అంశాన్ని కూడా తీసుకొని కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం అభివృద్ధి అనే ఆలోచనతో ముందుకు వెళుతోంది. దేశంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. కానీ, ఆ అభివృద్ధి కార్యక్రమాలను చూచి ఓర్వలేనటువంటి కొంతమంది రెచ్చగొట్టే విధంగా మాట్లాడి ప్రజల యొక్క ప్రాణాలను తీసే నైతిక హక్కు ఏ రాజకీయ పార్టీకి లేదనే విషయాన్ని చాలా స్పష్టంగా మనవి చేస్తున్నాను. ప్రత్యేక హోదాపై కేంద్ర ప్రభుత్వం అంత శ్రద్ధ పెట్టడం లేదనే విషయాన్ని ఈరోజు ముఖ్యమంత్రి గారు చెప్పారు. నేను ఇటీవల కాలంలో ఢిల్లీ వెళ్లినప్పుడు మన డెప్యూటీ ముఖ్యమంత్రి గారు వెంకయ్యనాయుడు గారి పేషీలో ఉన్నారు. ఆ సందర్భంలో నలుగురు సీనియర్ కేంద్ర మంత్రులు డెప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నిమ్మకాయల చినరాజప్ప గారి కోసం వెంకయ్యనాయుడు గారి ఛాంబర్‌లో వేచి చూస్తున్నారు. అంటే తపన లేదని అనుకోవద్దని అంటున్నాను. ఈ స్పీడ్ చాలదని చంద్రబాబునాయుడు గారు అనుకోవచ్చు. ఎందుకంటే.. ఆయన నిరంతరం పారిశ్రామికుడు కాబట్టి. స్పీడ్ గానే ఉన్నామని చెప్పే విషయంలో ఏ మాత్రం సంకోచం అక్కరలేదు. పెద్దలు ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం ఏవైతే అంశాలను ప్రస్తావించారో ఆ యొక్క అంశాలను నిరంతరం సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఎల్లవేళలా మోదీ గారి ప్రభుత్వ మద్దతు ఉంటుందని తెలియజేస్తున్నాను. లైట్లు ఆర్పివేసి చీకట్లో ఐదు నిమిషాలలో పార్లమెంట్‌లో ఈ బిల్లును పాస్ చేసినటువంటి వ్యక్తులకు దీనిపై మాట్లాడే నైతిక హక్కు లేదని తెలియజేస్తున్నాను.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

ఆ రోజు ఆ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించడం మూలంగానే, రాజ్యసభలో మేము ఈ బిల్లును పాస్ చేయనివ్వకుండా అడ్డుకుంటామనే భయానక వాతావరణంలో వెంకయ్యనాయుడు గారి ఇంటికి

ఎంతో మంది కేంద్ర మంత్రులు తిరిగారు. మేము చెప్పినవన్నీ ఈ బిల్లులో పెట్టారు. ఇది భారతీయ జనతా పార్టీ యొక్క ఘనత. కాంగ్రెస్ పార్టీ యొక్క క్రియా శూన్యత అని మీ అందరికీ నేను మనవి చేస్తున్నాను. ఒక్కసారైనా ప్రత్యేక హోదా గురించి ఆంధ్ర రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ అయినా మాట్లాడిందా అని అడుగుతున్నాను. భారతీయ జనతా పార్టీయే మాట్లాడిందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు (శాసనసభ నియోజకవర్గం) ః అధ్యక్షా, మా కన్సెంట్ కూడా వినండి.

మిస్టర్ ఛైర్మన్ ః చంగల్ రాయుడు గారూ.. కాంగ్రెస్ పార్టీ నుండి ముగ్గురు అడుగుతున్నారు. ఎవరో ఒకరు మాట్లాడండి.

శ్రీ బి. చంగల్ రాయుడు ః అధ్యక్షా, మీరు ఎవరికి అవకాశం ఇచ్చినా మాకు అభ్యంతరం లేదు.

మిస్టర్ ఛైర్మన్ ః సుధాకర బాబు గారు ముందు అడిగారు. సుధాకర బాబూ, మట్లాడండి.

శ్రీ ఎం.సుధాకర బాబు ః అధ్యక్షా, ప్రత్యేక హోదా గురించి ముఖ్యమంత్రి గారు చాలా విపులంగా చెప్పారు. కాని, ఆయన చెప్పేటప్పుడు ఎంత సేపూ తలుపులు మూసి చేసారని చెబుతున్నారు.

(అంతరాయం)

పోలవరం ప్రాజెక్టు కోసం ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను కలపడమన్నది బిజెపి ప్రభుత్వం వచ్చిన తరువాత మేము సాధించిందని ముఖ్యమంత్రి గారు అన్నారు. పార్లమెంట్‌లో ప్రధానమంత్రి మోదీ గారు చట్టాన్ని చేసేటప్పుడు ఇది నేను చేసింది కాదు, పోయిన కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన బిల్లును మేము చట్టం చేసామని పార్లమెంట్ సాక్షిగా చెప్పారు. అంతకుముందే కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది. విమర్శలు వద్దు. ఏదైనా ఉంటే నేరుగా చెప్పండి కాని, నిందలు మాత్రం మా మీద వేయవద్దు. రాష్ట్రాన్ని విడగొట్టిన తరువాత తమ పార్టీ సమైక్యమనే తీర్మానాన్ని ఎప్పుడైనా చేసిందా అని ముఖ్యమంత్రి గారిని చెప్పమనండి. సమైక్యంగా ఉండాలనే తీర్మానాన్ని కాంగ్రెస్ పార్టీ మాత్రమే చేసింది. సమైక్యమని ఏరోజు వారు అనలేదు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పుడు వాస్తవాలను చెప్పాలి. అబద్ధాలు చెప్పకూడదు. ఇవన్నీ ఒక ఎత్తు. మనం అవునన్నా, కాదన్నా ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారే.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

ఒక చిన్న సలహా...

మిస్టర్ ఛైర్మన్ ః సుధాకర బాబు గారు దయచేసి కూర్చొండి. Please obey the Chair. Please obey my direction. సమయాన్ని వృథా చేయవద్దు.

మ. 2.10

శ్రీ ఎమ్. సుధాకర బాబు : సార్, నాదొక చిన్న సలహా. రాజధాని నిర్మాణంలో ముఖ్యమంత్రి తీర్మానం చేసిన తరువాత అక్కడ కట్టాలి, కట్టి తీరాలి. అందులో ఏమీ సందేహం లేదు. ప్రజలతో సహా ప్రతి ఒక్కరి దగ్గర నుండి కాంట్రిబ్యూషన్ వసూలు చేయండి. ఉచితంగా అంటే ఎవరూ ఇవ్వరు. పదేళ్ల

తరువాత వాళ్ల డబ్బులు వాళ్లకు తిరిగి ఇస్తామని చెప్పండి. వేల లక్షల కోట్లు వస్తాయి. రాజధాని నిర్మాణం జరుగుతుంది. తెలుగుజాతి గర్వపడే విధంగా రాజధాని నిర్మాణం చేయాల్సిందిగా నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

MR. CHAIRMAN: Mr. Sudhakar, please sit down, don't waste the valuable time of the House. It is not correct. You have to obey the Chair.

(ఈ దశలో సభ్యులు శ్రీ సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ఛైర్‌ను కోరారు.)

MR. CHAIRMAN: Mr. Deputy Chairman, please obey the Chair. Rules book is also with me. This is lifeless thing but it speaks through me only. It depends on how I control the House and how efficient I work here sitting in the Chair. I must give life to this book. I must make it alive. దయచేసి సభ్యులందరూ నాతో సహకరించండి. Before going to pass the resolution అందరి తరఫున ఒక మాట చెబుతున్నాను. Teachers are always learners. Today, other Members have also got knowledge on this subject by discussing sixty minutes.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం : సార్, ఈ సభలో ప్రారంభమయినప్పటినుండి చిట్టచివరి దాకా ఉండేవాళ్లము మేమే.

మిస్టర్ ఛైర్మన్ : అందుకనే నేను చెబుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : రాజకీయాలకు అతీతంగా ఇష్యూ బేస్‌డ్‌గా మాట్లాడేది కూడా మేమే సార్. మా ట్రాక్ రికార్డ్ కూడా చూడండి.

SRI B. CHANGAL RAIDU: One who learns more will teach more.

MR. CHIARMAN : Here there are all Members. Different views and different visions are there. మీకొక విజన్ ఉంటుంది, నాకొక విజన్ ఉంటుంది. మీ విజన్‌కు డెవలప్‌మెంట్ ఉంటుంది. నాకు విజన్ ఉన్నప్పుడు రైట్ వస్తుంది. Narrow vision is loss broad vision expensive, practical vision inclusive growth that is progress and development that you should hear.

The Resolution is before the House. Now, the question is that :

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక రాష్ట్ర హోదా కల్పించాలని, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 సంవత్సరంలో పొందుపరిచిన అన్ని అంశాలను అమలుచేయాలని, ఫిబ్రవరి 20, 2014న అప్పటి ప్రధానమంత్రి రాజ్యసభలో ఇచ్చిన వాగ్దానాలు, రాష్ట్ర పారిశ్రామిక మరియు ఆర్థికాభివృద్ధి కొరకు పన్ను రాయితీలు, నూతన రాజధాని నిర్మాణానికి ప్రత్యేక నిధులు, ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజి, ఆర్థికలోటు భర్తీకి నిధులు విడుదల, 13వ షెడ్యూల్‌లోని విద్యాసంస్థల స్థాపన, ఇతర మౌలిక వసతుల కల్పన, చట్టంలోని సెక్షన్-8 అమలు, పోలవరం ప్రాజెక్టు సత్వర నిర్మాణంతో సహా అన్ని హామీలు అమలుచేయడం ద్వారా పొరుగు రాష్ట్రాలతో సమానంగా అభివృద్ధిచెందే విధంగా రాష్ట్రానికి సహాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ శాసన మండలి ఏకగ్రీవంగా తీర్మానిస్తోంది."

(Pause)

MR. CHAIRMAN: The resolution is adopted unanimously by the House.

Now the House is adjourned to meet again tomorrow at 10-00 a.m Friday, the 4th September, 2015.

(Then, the House adjourned at 2-14 p.m.)

* * *